ప్రజాశక్తి
ఆదివారం 31 ఆగస్టు, 2025

ఎస్‌సి మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఎస్‌సి మహిళలకు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌సి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌సి మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 20 ఏళ్ల దాటిన వారు అర్హులుగా చెప్పారు. కనీసం సంవత్సరం కాలపరిమితి గల లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. జిల్లా షెడ్యూల్డ్‌కు సేవా సహకార సంఘం కార్యాలయంలో దరఖాస్తును వచ్చే నెల 5లోపు అందజేయాలన్నారు. వివరాలకు ఫోన్ 9704895271, 7981766308 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

దోమల నియంత్రణే లక్ష్యం

- ఐదు లక్షల గాంబూసియా చేపలు సిద్ధం
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లావ్యాప్తంగా దోమల నిర్మూలనకు ఐదు లక్షల గాంబూసియా చేప పిల్లలను చెరువుల్లో, కాలువల్లో విడిచిపెట్టే కార్యక్రమం ప్రారంభించామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. అరసవల్లి ఆలయం ఇంద్రపుష్కరినిలో 750 చేప పిల్లలను శనివారం వదిలిన పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో పెరిగే దోమల బెడదను అరికట్టడంలో గాంబూసియా చేపలు అసలు అస్త్రమని స్పష్టం చేశారు. దోమల లార్వా ఆక్సిజన్ కోసం నీటి మీదకు వచ్చిన క్షణంలో గాంబూసియా చేపలు వాటిని పూర్తిగా తినేస్తాయని చెప్పారు. కుంటలు, చెరువులు, చిన్నపాటి నీటి నిల్వల్లో ఎక్కడైనా ఇవి జీవించగలవు అన్నారు.. చిన్న సైజులో ఉన్నా దోయలు నియంత్రణ ముప్పు నుంచి ఈ చేపలను యంత్రిస్తాయని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 5 లక్షల చేప పిల్లలు విడిచిపెట్టే ప్రణాళికను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. మలేరియా, డెంగీ, ఫైలేరియా వంటి వ్యాధుల నివారణకు గాంబూసియా జీవ వైద్యమవుతుందని అన్నారు. ఇది పర్యావరణానికి హానిలేకుండా, సులభంగా దోమల పెరుగుదలను అడ్డుకుంటుందని చెప్పారు.

పుష్కరిణిలో గాంబూసియా చేపపిల్లలను విడిచి పెడుతున్న కలెక్టర్

కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.అనిత, జిల్లా మలేరియా అధికారి పి.వి.సత్యనారాయణ, అరసవల్లి ఆలయం ఇఒ ప్రసాదరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి దివ్య, ఎఎంఒ శ్రీనివాసరావు, విబిడి కన్సల్టెంట్ ఎల్.శ్రీకాంత్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహం తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ముమ్మరం

జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 6,51,717 పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా క్యూ ఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఈ నెల 25 నుంచి ప్రారంభమైందని, ఈ పంపిణీ వచ్చే 15 వరకు కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. సంబంధిత కార్డుదారులు తమ రేషన్ షాప్ పరిధిలోని సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్ ద్వారా బయోమెట్రిక్ విధానంలో కార్డులు తీసుకోవాలని సూచించారు. ఇంకా కొంతమంది కుటుంబ సభ్యులు ఇకెవైసి చేయించుకోవాల్సి ఉందన్నారు. లేకపోతే వారికి ఇతర ప్రభుత్వ పథకాలు వర్తించవని స్పష్టం చేశారు. జిల్లాలో కొంతమంది హోటల్ యజమానులు గృహావసర గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. వాణిజ్య అవసరాలకు తప్పనిసరిగా వాణిజ్య గ్యాస్ సిలిండర్లను మాత్రమే వాడాలని సూచించారు. లేనిపక్షంలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దీపం-2 పథకం వినియోగదారుల నుంచి ఎటువంటి రవాణా ఛార్జీలు వసూలు చేయరాదని అన్నారు. గ్యాస్ ఏజెన్సీలు 15 కిలోమీటర్ల లోపల గల వినియోగదారుల ఇళ్లకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. కొంతమంది గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుంచి గ్యాస్ ధర కంటే ఎక్కువ మొత్తాన్ని రవాణా ఛార్జీల పేరుతో వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందని వివరించారు. ఈ

చర్యలు వల్ల వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. రశీదులో పేర్కొన్న మొత్తానికి మించి డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అంశంపై గ్యాస్ ఏజెన్సీ యజమానులు తమ డెలివరీ బాయ్స్‌కు తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

ప్రజా నాయకులు ఢిల్లీరావు

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్

ప్రజాశక్తి- పలాస

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే ఢిల్లీరావుకు ఇచ్చిన ఘనమైన నివాళని, ఆయన బాటలో ముందుకు సాగాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి.ఆర్.కె.కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. మండలంలోని బొడ్డపాడులో బత్తిన ఢిల్లీరావు సంస్మరణ సభ జీడి రైతు సంఘం జిల్లా కార్యదర్శి తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీరావు తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన నాయకుడని కొనియాడారు. స్టీల్ ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా విశాఖ జిల్లా సిఐటియు నాయకులుగా, స్టీల్ ప్లాంట్ జోన్ సిపిఎం నాయకులుగా, ప్రజా సమస్యల పైన అనేక పోరాటాలు చేసిన ఒక గొప్ప నాయకుడు ఢిల్లీరావు అని అన్నారు. నిర్బంధాల సైతం ఎదుర్కొని కార్మిక వర్గాల పక్షాన నికరంగా పోరాడిన వ్యక్తిని పేర్కొన్నారు. గంగవరం పోర్టు పోరాటంలో 40 రోజులు పాటు జైల్లో ఉన్నారని గుర్తు చేశారు. ఢిల్లీరావు మృతి కమ్యూనిస్టు

మాట్లాడుతున్న కుమార్

ఉద్యమానికి తీవ్ర లోటని అన్నారు. ముందుగా ఢిల్లీరావు చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు నమ్మి రమణ, లిబరేషన్ జిల్లా కార్యదర్శి టి.సన్యాసిరావు, ఎపిసిఎల్‌సి నాయకులు పి.దానేసు, అమరవీరుల బంధు మిత్రుల సంఘం నాయకులు జోగి కోదండరావు, జైభీమ్ యువజన సంఘం కార్యదర్శి కిక్కర ఢిల్లీరావు, ఎఐసిసిటియు నాయకులు బి.వాసుదేవరావు, పికెఎస్ కార్యదర్శి పి.దుర్యోధన, ప్రజానాట్య మండలి విశాఖపట్నం నాయకులు బి.పాపారావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు పి.కుసుమ ప్రజాతంత్ర యువజన సంఘం నాయకులు తెప్పల రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

శ్రీకాకుళం సిటీ: రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో వచ్చే నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. ఈ మేరకు జిల్లా కోర్టులో అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసుల రాజీతో ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు తగ్గుతాయని చెప్పారు. బ్యాంకులకు, చిట్ ఫండ్ కంపెనీలకు, ఇన్స్యూరెన్స్ కంపెనీలకు సంబంధించిన కేసులను రాజీ చేసుకోవడానికి ఇది సులువైన మా ర్గమని అన్నారు. ఎక్కువ సంఖ్యలో కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకింగ్ అధికారులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీలు, స్టాండింగ్ కౌన్సిల్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరిబాబు

డ్రామాలు కట్టి పెట్టాలి

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి- నరసన్నపేట

రుషికొండపై కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలు అసత్యం, మాయ మాటలు తప్ప మరేమీ కావని, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, లోకేష్‌లకు ప్రజా సమస్యలపై చింత లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో విమర్శించారు. కెమెరా ఫోకస్ దొరకే చోట డ్రామా చేస్తే చాలని అన్నారు. కూటమి ప్రభుత్వం శనివారం విడుదల చేసిన జిఒలో స్పష్టంగా రుషికొండను పర్యాటక రిసార్ట్‌గా పేర్కొన్నారని అన్నారు. అప్పుడు జగన్ ప్యాలెస్ అని ఎందుకు రాయలేదని, కూటమి నేతలు ఎక్కడైనా ఖాళీ గోడలు కనపడితే అక్కడే నాటకాలు ఆడుతున్నారని అన్నారు. రుషికొండ దగ్గర ఫొటో షూట్లతోనే రాజకీయాలు నడిపిస్తే ప్రజలు నమ్ముతారని అనుకోవడం వేషాల రాజకీయాలు తప్ప ఇంకేమీ కాదని ఎద్దేవా చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అంశంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. వేలాది కార్మికులు వీధులపైకి రోడ్డెక్కినా చంద్రబాబు, పవన్ నోరు విప్పలేదన్నారు.

ఒకవైపు 'విశాఖ ఉక్కు నా ఆత్మ' అని చెబుతారరని, మరోవైపు కేంద్రం అమ్మకానికి పెట్టినా ఒక్క అడుగు ముందుకు వేయలేని చేతగాని నేతలే వారని వ్యాఖ్యానించారు. మొదటి రోజు నుంచి వైసిపిది ఒకే వైఖరి అన్నారు. ప్రైవేటీకరణకు గట్టి వ్యతిరేకమని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అదే స్థానమన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి నిరూపించరాని అన్నారు. జగన్ వల్లే ప్రైవేటీకరణ ఆగిందని కేంద్ర మంత్రే బహిరంగంగా చెప్పారని గుర్తు చేశారు. ఇవన్నీ చూసిన తర్వాత కూడా చంద్రబాబు, పవన్‌కి నోరు తెరవడానికి సిగ్గు లేదా? అని మండిపడ్డారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం తలమునకలై ఉందన్నారు, కానీ, కూటమి నేతలకు మాత్రం ఫొటోలు, పబ్లిసిటీ తప్ప ఇంకేదీ కనించడం లేదని విమర్శించారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఆనందరావు

ప్రజా దర్బార్‌కు వినతుల వెల్లువ

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని శ్రీజగన్నాథపురం గ్రామ కొండపై జగనన్న కాలనీ పేరుతో గత ప్రభుత్వం అనర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని, వాటిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సాసుమహంతి ఆనందరావు కోరారు. ఈ మేరకు మండలంలోని నిమ్మాడలో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై మంత్రి స్పందించి ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తితో ఫోన్‌లో మాట్లాడి విచారణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి పలు సమస్యలపై వినతులు వచ్చాయి. అంతకుముందు నిమ్మాడలో వినాయక మండలం వద్ద నిర్వహించిన అన్నదానలో పాల్గొని కొద్ది సమయం వడ్డించి పంతి భోజనం చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టిడిపి నాయకులు బోయిన రమేష్, వెలమల కామేశ్వరావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లా వయోజన విద్యాశాఖలో ఖాళీగా ఉన్న నాలుగు సూపర్‌వైజర్ పోస్టులను డిప్యుటేషన్ ప్రాతిపదికన ఏడాది పాటు భర్తీ చేయనున్నట్టు జిల్లా ఎంపిక కమిటీ ప్రకటించింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 45 ఏళ్లలోపు వయసు కలిగి ఉండి, కనీసం పదేళ్ల పనిచేసి ఉండాలన్నారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రేడ్-2 భాషా పండితులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా, సంబంధిత అధికారి నుంచి అనుమతి పత్రం, సేవ ధ్రువపత్రం, విద్యార్హతలు, ప్రత్యేక అనుభవ పత్రాలను జతచేసి ఈ నెల 30 నుంచి వచ్చే నెల 5 సాయంత్రం ఐదు గంటలలోపు జిల్లా వయోజన విద్యా శాఖ సంచాలకుల కార్యాలయానికి అందజేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం జిల్లా ఉప సంచాలకులు, వయోజన విద్యాశాఖ కార్యాలయాన్ని, 9100979875, 9491813525, 9703059777 సెల్ నంబర్లను సంప్రదించవచ్చునని అన్నారు.

రైతుల అభివృద్ధికి పిఎసిఎస్‌లు దోహదం

ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- సారవకోట

రైతుల అభివృద్ధికి పిఎసిఎస్ దోహదం చేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని బుడితి పిఎసిఎస్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతులకు అన్ని రకాలైన సేవలను, ఆర్థిక అవసరాలను తీరుస్తూ వారి అభివృద్ధికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు దోహదపడతాయని అన్నారు. బుడితి పిఎసిఎస్ చైర్మన్‌గా పొన్నాన బాలకృష్ణ నాయుడు, డైరెక్టర్లుగా మెండ సూరన్నాయుడు, బోర ధనుంజయ్‌లతో ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించారు. పిఎసిఎస్‌లను మరింత అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత చైర్మన్‌దేనని స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంత రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని, ఎరువులు, పురుగుల మందులు అందిస్తూ, పండించే పంటను కొనుగోలు చేయడం ద్వారా వారి అభివృద్ధిలో పిఎసిఎస్‌లు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రైతుల హక్కులను కాపాడటం, వారి సంక్షేమాన్ని పెంపొందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి చిన్నాల కూర్మినాయుడు, టిడిపి బిసిసెల్ అధికార అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, సారవకోట పిఎసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు,

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

టిడిపి మండల అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పొన్నాన సీతారాంనాయుడు, సర్పంచ్ పొన్నాన శంకరరావు, ఎంపిటిసి మురళీకృష్ణ పాల్గొన్నారు.

మండలంలోని బుడి కూడలిలోని గురు శిష్య హస్తశిల్ప ప్రాశిక్షణ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక నైపుణ్యాలతో కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. ఇప్పటికే బుడితి ఇత్తడి, కంచు వస్తువుల తయారీలో పేరుగాంచిందని వివరించారు.

అలాగే బుడితిలో రూ.94 లక్షలతో నిర్మించిన వసతిగృహాల భవనాలను ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

'ఉపాధి' బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పెండింగ్‌లో ఉన్న రూ.110 కోట్లు ఉపాధి హామీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిర్ల ప్రసాద్, గంగరావు సింహాచలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శ్రీకాకుళంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్, జూలై, ఆగస్టు నెలల ఉపాధి హామీ కూలీలకు సుమారు రూ.110 కోట్ల ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా ఉండడం అన్యాయమని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఎన్నో చేస్తున్నారని

మాట్లాడుతున్నసింహాచలం, ప్రసాద్

అన్నారు. జిల్లాకు మూడు నెలలుగా ఉపాధి కూలీలకు రూ.110 కోట్లు బకాయి ఉందన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి అది వేతన ద్వారా పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులకు ఎమ్మెల్యేలకు రూ.లక్షల జీతాలు నెలనెలా అందిపోతున్నాయని అన్నారు. ఉపాధి కూలీల ఆకలి బాధలు ప్రభుత్వానికి తెలియకపోవడం బాధాకరమన్నారు. మోడీ ప్రభుత్వానికి కార్పొరేట్ శక్తులపై ఉన్న ప్రేమ ఉపాధి కూలీలపై లేకపోవడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తారా? అంటూ ప్రశ్నించారు.

6న మారథాన్ 5కె రెడ్ రన్

డిఎంహెచ్‌ఒ అనిత

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

వచ్చే నెల 6న మారథాన్ 5కె రెడ్ రన్ పోటీ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. యువతలో హెచ్‌ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం నిమిత్తం ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 6న ఉదయం 5.30 గంటల నుంచి పరుగు పందెం 80 ఫీట్ రోడ్డు కలెక్టర్ ఆఫీస్ వద్ద నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 17 నుంచి 25 ఏళ్లలోపు చదువుతున్న యువతి యువకులు, ట్రాన్స్ జెండర్లు పాల్గొవాలని కోరారు. పాల్గొనిదాలచిన వారు కాలేజ్ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డులను తప్పకుండా

తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గోవాలనుకున్న యువతీ యువకులు, ట్రాన్స్ జెండర్స్ ఈ నెల 5న సాయంత్రం 5 గంటల్లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్‌కు ఈ ఫోన్ నంబరుకు 9494474206 ఉదయం 10 నుంచి సాయింత్రం 5 గంటలలోపు కాల్ చేసి మీ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. చివరి తేదీ తరువాత ఎటువంటి రిజిస్ట్రేషన్లు అంగీకరించామన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు మూడు విభాగాల్లో మొదటి బహుమతి రూ.పది వేలు, రెండో బహుమతి రూ.7 వేలు అందజేస్తామన్నారు. యువతీ యువకులు మొదటి నాలుగురు, ట్రాన్స్ జెండర్స్ మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి 5కె రెడ్ రన్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.

సుందర శ్రీకాకుళం... చినుకు పడితే జలాశయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

నేతల నోట తరుచూ వచ్చే సుందర శ్రీకాకుళం మాట వింటే నగర వాసులకు ప్రస్తుతం చిర్రెత్తుకువస్తోంది. సుమారు 15 ఏళ్లుగా జిల్లా కేంద్రాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామంటూ పాలకులు చెప్తునే ఉన్నారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు తొలిసారి రెవెన్యూ మంత్రి పదవి దక్కిన నాటి (2009) నుంచి మొన్న వైసిపి హయాంలో రెవెన్యూ మంత్రిగా పదవి వెలగబెట్టిన వరకు నగరంలో ఎక్కడ సమావేశం నిర్వంచినా ఇదే మాట చెప్తూ వచ్చారు. తర్వాత 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందిన గుండ లక్ష్మీదేవి కూడా శ్రీకాకుళం నగరాన్ని అభివృద్ధి చేస్తామంటూ జపం చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న గొండు శంకర్ కూడా తగ్గేదేలే అంటూ మరోసారి సుందర శ్రీకాకుళం నినాదం అందుకున్నారు. నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామంటూ సమావేశాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో చెప్తూనే ఉన్నారు. ఆ సుందర శ్రీకాకుళం అసలు రూపం ఇటీవల అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షంతో బట్టబయలు అయింది. నగరంలోని ప్రధాన రహదారులు, వీధుల్లోని రోడ్లు సెలయేర్లను తలపించాయి. కాలనీలు, కొన్ని ప్రధాన కూడళ్లు, చిన్నపాటి తటాకాల్లా మారాయి. వాహనదారులు, పాదచారులు వర్షపు నీటిలోనే ప్రయాణిస్తూ ఎవరు అధికారంలోకి వస్తే ఏముంది ఈ నగరాన్ని ఎవరూ మార్చలేరంటూ గొణుక్కుంటూనే ఇళ్లకు చేరారు. హడ్కో కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో నీటి తోడుతూ మున్సిపాలిటీ అయితే ఏమిటి, కార్పొరేషన్ అయితే ఏమిటి వర్షం ఎప్పుడు వచ్చినా నీళ్ల తోడుకోవడమే తమ పనంటూ మహిళలు నిట్టూర్చారు. ఇల్లీసిపురం పురం, చౌక బజార్, పొట్టిశ్రీరాములు మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో రోడ్లపై భారీగా వరద నీరు ప్రవహించింది. శ్రీకాకుళం నగరానికి సమీపంలో ఉన్న కొన్ని పంచాయతీలను విలీనం చేసిన తర్వాత తమ ప్రాంతాలు బ్రహ్మాండంగా అభివృద్ధి అయిపోతాయని భావించిన పంచాయతీ ప్రజలకూ ముంపు కష్టాలు తప్పలేదు. తోటపాలెం పరిధిలో అంధవరపు తవితయ్య నగర్‌లో సైతం నీరు నిలిచిపోయింది. శ్రీకాకుళం మండలం చాపురంలోనూ ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. పెద్దపాడు గాంధీనగర్ కాలనీలోని వీధులన్నీ నీట మునిగి ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో గృహోపకరణాలు తడిసి పాడైపోయాయి.

శ్రీకాకుళం నగరంలో చిన్నపాటి వర్షం పడితే ఏ ప్రాంతం ముందు నీట మునుగుతుందంటే టక్కున ఆర్‌టిసి కాంప్లెక్సు గుర్తుకు వస్తుంది. సాధారణంగా రెండు, మూడు సెంమీ వర్షానికే ఆర్‌టిసి కాంప్లెక్సులో మోకాలు లోతు మేర నీరు చేరడం తరచూ కనపడే దృశ్యాలే. ఈ నెల 19న శ్రీకాకుళం నగరంలో 6 సెంమీలకు పైగా వర్షం కురవడంతో ఇంకేముంది? ఆర్‌టిసి కాంప్లెక్సు మినీ రిజర్వాయరులా మారింది. నాన్‌స్టాఫ్ కౌంటర్‌ను వర్షపు నీరు ముంచెత్తింది. కాంపెక్సు లోపలకి వర్షపు నీరు చొచ్చుకుపోయింది. ప్రయాణికులు కూర్చొనే ప్రాంతాల్లో సైతం వర్షపు నీరు ప్రవహించింది. పెద్దపాడు సమీపంలోని జాతీయ రహదారిపై రెండున్నర అడుగుల మేర వరద నీరు నిలిచిపోవడంతో సుందర శ్రీకాకుళం పేరు ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న వాహనచోదకులు, ప్రయాణికులకు సైతం తెలిసిపోయింది.

శ్రీకాకుళం నగరంలో వర్షపు ముంచెత్తడం, ఇళ్లలోకి నీరు ప్రవేశించడం, రోడ్లు, కాలువలు ఏకమైన పరిస్థితిని కనులార చూసే అవకాశం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ఈ నెల 19న దక్కింది. వారిరువురూ అదేరోజు శ్రీకాకుళం నగరంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నగర వీధుల్లో ప్రయాణించాల్సి రావడంతో వర్షపు ముంపు దృశ్యాలు వారికి సాక్షాత్కరించాయి. దీంతో అప్పటికప్పుడు మున్సిపల్ అధికారులను ప్రజాసదన్ భవన్‌కు పిలిపించి వారిపై అసహనం వ్యక్తం చేశారు. కాలువల్లో పూడిక తీయకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడటం, తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించడం అప్పటికప్పుడు జరిగిపోయాయి. పెద్దపాటు జాతీయ రహదారిపై భారీ వరద నీరు చేరడంపై హైవే అధికారులతో మంత్రి రామ్మోహన్ నాయుడు ఫోన్‌లో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించినా ఏళ్ల తరబడి ఉన్న ఈ సమస్య ఎప్పటికి పరిష్కారమవుతుందో వేచి చూడాల్సి ఉంది. శ్రీకాకుళం నగరంలో గట్టిగా వర్షం పడితే జనం పడే ఇబ్బందులేమిటో ఏడాది తర్వాత గాని ఇద్దరు మంత్రులకూ తెలిసిరాలేదు. జిల్లా కేంద్రానికి చుట్టం చూపుగా రావడం, హడావుడిగా ఏవో ప్రారంభోత్సవాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని ఢిల్లీకో లేక అమరావతికో వెళ్లిపోతుండటంతో ప్రజలు పడుతున్న పాట్లేమిటో వారికి తెలిసి రావడం లేదు. శ్రీకాకుళం కార్పొరేషన్‌కు వస్తున్న నిధులు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల సమీక్షకు కనీసం సమయం కేటాయించి ఉంటే నగర ప్రజలు ఇబ్బందులు కాస్తాయినా తీరేవి. ఏళ్ల తరబడి నగర ప్రజలు ఎదుర్కొంటున్న ముంపు సమస్యలను పరిష్కరించని మంత్రి అచ్చెన్నాయుడు నగరంలోని పొట్టిశ్రీరాములు పెద్ద మార్కెట్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామంటూ చెప్పడం విచిత్రంగా ఉందంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రసాదం పథకంతో అరసవల్లిని, అమృత్ పథకంతో నగరాన్ని అభివృద్ధి చేస్తామంటూ మంత్రి అచ్చెన్నాయుడు పదే పదే చెప్తున్నా, చేసిందేమీ లేదని నగర ప్రజలు పెదవి విరుస్తున్నారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో అభివృద్ధి అంతగాలేకపోవడం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వ ఉదాసీనత కూడా ప్రధాన కారణంగా ఉంది. శ్రీకాకుళం నగరాన్ని కార్పొరేషన్‌గా మార్చినా ఆ మేరకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమయ్యింది. ప్రజల నుంచి కోట్లాది రూపాయలను పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ప్రభుత్వం నగరంలో సరియైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడం ప్రస్తుతం ప్రజల ఇక్కడకు కారణంగా నిలిచింది. ఇప్పటికయినా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అభివృద్ధి గొప్పలు మాని నగర ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంపై దృష్టి సారిస్తే పౌరులకు కొంత వరకైనా మేలు ఒనగూరుతుంది.

IN THE HONOURABLE COURT OF THE IVth ADDITIONAL DISTRICT JUDGE CUM SC/ST COURT JUDGE, SRIKAKULAM
A.S. No. 41 / 2020

Between:
Shankarana Seshadri
....Petitioner/Appellant
And:
Muddada Raghupathi Naidu and others
.....Respondents/Defendants

NOTICE

R-8: Simma Khannatalli, W/o Simma Venugopala Rao and D/o Genji Mallesu, aged about 51 years, House hold duties, Kothapeta, Near Collector office, Srikakulam Town and District - 532 001.

It is to inform that the above matter i.e., A.S. No. 41/2020 on the file of the Honourable Court of the IV th Additional District Judge Cum SC/ST Court Judge, Srikakulam is posted on **19-09-2025** for your Appearance and you have to Appear on afore said date before the Honourable Court of the IV th Additional District Judge Cum SC/ST Court Judge, Srikakulam **at about 10.30 A.M.** in person or through your Advocate, otherwise the above matter will decided against you. Hence this Notice.

PALLI RAMA RAO
GANGU BHASKARA RAO
ADVOCATES, SRIKAKULAM.
MOBILE NOS. 9553222221, 8309730782.

మాట్లాడుతున్న జడ్జి జ్యోత్స్న

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- పొందూరు

కేసులు సత్వర పరిష్కారానికి ఈనెల 13న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. స్థానిక జుడిషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్‌పై పోలీసులు, న్యాయవాదులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా ప్రయోజనాలను కక్షిదారులకు తెలిపేలా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించ నున్నట్లు ఆమె తెలిపారు. రాజీ చేసుకునేందుకు అవకాశం ఉన్న కేసులను అధిక సంఖ్యలో పరిష్కారమయ్యేలా చూడాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో పొందూరు, జి.సిగడాం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్డాన్‌సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

నేర నియంత్రణకు కార్డాన్‌సెర్చ్

శ్రీకాకుళం సిటీ: నేర నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యకలాపాలు అరికట్టే చర్యల్లో భాగంగా ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శనివారం శ్రీకాకుళం రూరల్, టెక్కలి, వజ్రపు కొత్తూరు, మెళియాపుట్టి తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసులు పలు గ్రామాల్లో, వార్డుల్లో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల నియంత్రణ, చట్టవ్యతిరేక కార్య కలాపాల నివారణకు కార్డాన్ సెర్చ్ నిర్వహించి, అనుమానస్పద వ్యక్తుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తుల వివరాలపై ఆరా తీసి గంజాయి, మద్యం, నాటుసారా, నాటు తుపాకీలు, ఇతర ఆయుధాలు అక్రమంగా కలిగి ఉండటం చట్ట ప్రకారం నేరమని తెలిపారు. కొత్తవ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పిఎస్ఎస్ సిఐగా చిరంజీవి

కవిటి: కవిటి పిఎస్ఎస్ సిఐగా బెందాళం చిరంజీవి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం తనకు ఉత్తర్వు పత్రాలు అందినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ పిఎస్ఎస్ సిఐగా ఉన్న జానకిరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఆయన స్థానం భర్తీ చేస్తూ చిరంజీవికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పిఎస్ఎస్ అధ్యక్షుడు ఎర్ర భాస్కర్ ప్రధాన్, సభ్యులు సింధు గున్నయ్య, బొగిడియా భూదేవి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు.

చిరంజీవి

జగన్మోహనరావు దంపతులను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

జగన్మోహనరావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, యూనిట్ 4, శ్రీకాకుళం కార్యాలయంలో సుదీర్ఘకాలం ప్రత్యేక రెవెన్యూ పరిశీలకులుగా పనిచేసిన బొంపాడ జగన్మోహనరావు ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ డాక్టర్ జయదేవి మాట్లాడుతూ జగన్మోహనరావు అంకితభావంతో పనిచేసిన వ్యక్తి అని ప్రశంసించారు. దుశ్శాలువతో సత్కరించారు. పూర్వపు ఉప కలెక్టర్ లావణ్య, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వే వేగవంతం

నరసన్నపేట: మండలంలో భూ రీసర్వే వేగవంతం చేయాలని తహశీల్దార్ సత్యనారాయణ ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నీటి తరువా వసూళ్లు, ధ్రువపత్రాల జారీ రీ సర్వేపై నిశితంగా పరిశీలించారు. పెండింగ్ ఉన్న పంచాయతీల్లో శత శాతం పూర్తి చేయాలని సూచించారు. డిటి పి.శ్రీనివాసరావు, సర్వేయర్లు పాల్గొన్నారు.

న్యాయ సలహాలపై అవగాహన

పర్లాకిమిడి : విద్యార్థుల దైనందిన జీవితంలో వివిధ న్యాయ అధికారాలను, భౌతిక అవసరాలను, వారి సున్నితత్వాన్ని మెరుగు పరిచడానికి ఈ వేదిక ఉపకరిస్తుందని జిల్లా న్యాయ సలహా మండల కార్యదర్శి బిమల్‌రౌలో అన్నారు. గజపతి జిల్లా కాశీనగర్ వారణాసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సలహా అధికార మండలి ఆధ్వర్యాన శనివారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టంపై అవగాహన ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకొని సంఘంలో బాధ్యతయుతమైన పౌరులుగా తయారు కావాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్మదదాస్, న్యాయవాదులు చిట్టి బాబు ఆర్.దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

స్థానిక మెడికవర్ ఆస్పత్రిలో కన్సల్టెంట్ పిడియాట్రిక్ డాక్టర్ ఎం.శ్రీరంగ బృందం డిఫ్యూస్ ఎన్సెఫలైటిస్‌తో బాధపడుతున్న 12 ఏళ్ల విద్యార్థి కార్తీక్ పౌలాకు శనివారం విజయ వంతంగా శస్త్రచికిత్స చేసి ప్రాణాలను కాపాడారు. ఈ వ్యాధి మెదడులోని ఫ్రాంటల్, ప్యారియటల్, ఆక్సిపిటల్ లోబ్స్‌లో తీవ్రమైన వాపు కలిగిస్తుందని, సమయానికి చికిత్స అందకపోతే రోగికి శాశ్వత న్యూరోలాజికల్ సమస్యలు, ప్రాణాపాయం తప్పదని వైద్యులు తెలిపారు. అయితే మెడికవర్ వైద్యులు వేగంగా నిర్ధారణ చేసి, అధునాతన న్యూరో ఇమేజింగ్, ఖచ్చితమైన చికిత్సా ప్రణాళికతో రోగిని పూర్తిగా కోలుకునేలా చేశామని, తక్షణ నిర్ధారణ, ఆధునిక సాంకేతికత, సమగ్రమైన చికిత్సా విధానం ద్వారా పూర్తిస్థాయి రికవరీ సాధ్యమైందని, ఇది సమయానుకూల జోక్యం ఎంత ముఖ్యమో, వైద్య బృందం అంకితభావాన్ని స్పష్టంగా చూపిస్తుందని డాక్టర్. శ్రీరంగ అన్నారు. ప్రస్తుతం ఏడవ తరగతి చదువుతున్న కార్తీక్ ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యాడని, ఎటువంటి దీర్ఘకాలిక ప్రభావాలు లేకుండా తిరిగి పాఠశాలకు హాజరై సాధారణ జీవితాన్ని కొనసాగించగలడని వైద్యులు తెలిపారు.

కార్తీక్‌తో వైద్యుల బృందం

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- టెక్కలి

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల తెలిపారు. మండలంలోని ముఖలింగాపురంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన వయసులోనే వివాహాలు చేయాలన్నారు. బాల్యవివాహాలు, ముందస్తు గర్భం ధరించడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. శిశుమరణాల రేటు పెరుగుతుందని అన్నారు. ఈసమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పినకాన అజయ్‌కుమార్, న్యాయవాది పొట్నూరు ఆనందరావు, టెక్కలి ఎస్ఐ పి.రఘునాథరావు, ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి.సంధ్యారాణి, ఆస్పత్రి గైనకాలజిస్టు ఎం.ధనలక్ష్మి, సర్పంచ్ బి.రాకేష్, కె.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

కొత్తూరు : ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సివిల్ జడ్జి కందికట్ల రాణి శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, అంటరానితనం అమానుషం, మానవత్వం కలిగి ఉండం వంటి వాటిపై వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పారావు, ప్రిన్సిపాల్ ధనుంజయరావు, సిఐ చింతాడ ప్రసాద్, ఎస్ఐ మహమ్మద్ అమీర్ ఆలీ, న్యాయవాది వి.సుధాకర్ పాల్గొన్నారు.

టెక్కలి : మాట్లాడుతున్న జడ్జి నిర్మల

పలాస : గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ న్యాయవాది బి.కామేశ్వరరావు పట్నాయక్ అన్నారు. పలాసలో పోస్టుమెట్రిక్ ట్రైబల్ బాయ్స్ హాస్టల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో బి.బి.కామేశ్వరరావు పట్నాయక్, కె.దేవరాజు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని జూనియర్ సివిల్ జడ్జ్ పరేష్ కుమార్ అన్నారు. స్థానిక మున్సిపల్ బాలికొన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ మీసాల చిన్నమ నాయుడు, పట్టణ, రూరల్, కవిటి ఎస్ఐలు ముకుందరావు, శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సోమవేఖర్‌రెడ్డి, జి.కామేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వివాదంపై చర్చ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలోని అమీన్ సాహెబ్‌పేటలో దశాబ్దాలుగా ఉంటున్న ఈస్ట్ ఇండియా ట్రాన్స్‌పోర్టు కంపెనీ ఆస్తి పన్ను చెల్లింపు విషయంలో కౌన్సెల్‌లో చర్చించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం కౌన్సెల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ట్రాన్స్‌పోర్టు కంపెనీ మున్సిపాలిటీ పరిధిలో లేదని, గ్రామ పంచాయతీ మునిభద్ర పరిధిలో ఉందని అన్నారు. దీంతో మున్సిపాలిటీకి బకాయిపడిన రూ.7,99,121 రద్దు చేయాలని ఎజెండాలో అంశం వచ్చింది. అధికార ప్రతిపక్ష సభ్యులు బచ్చు జగన్, ఆసీ లీలారాణి తీవ్ర అభ్యంతర చెప్పారు. కంపెనీ ఏర్పాటు నుంచి దశాబ్దాలుగా మున్సిపాలిటీకి సదరు కంపెనీ ఆస్తి పన్నులు చెల్లిస్తూ, అకస్మాత్తుగా కంపెనీ స్థలం ప్రైవేట్ వ్యక్తి కొనుగోలు చేయడంతో ఆస్తి పన్నులు చెల్లించకుండా పంచాయతీలో ఉందని చెప్పడం సభ్యులు అధికారుల తీరుపై మండిపడ్డారు. ఈ అంశంపై రెవెన్యూ అధికారి మోహన్ నచ్చచెప్పే ప్రయతం చేసినా సభ్యులు ఈ అంశాన్ని తిరస్కరించారు. చివరికి ఈ అంశం తిరస్కరించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని కౌన్సిలర్ జగన్ కోరారు. నాలుగో వార్డులో పైపులైన్ వేయడానికి జిఒ 225 ప్రకారం నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టరుకు ఇవ్వాలని అంశంపై మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి అభ్యంతరం వ్యక్తం చేస్తూ డీసెంట్ ఇచ్చారు. ఈ జిఒ ప్రకారం నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టర్ ఇవ్వకూడదని, ఒకవేళ ఇచ్చే అవకాశం ఉంటే ఇంకా మున్సిపాలిటీ ముఖ్యమైన పనులకూ ఇదే జిఒ ఉపయోగించాలని స్వర్ణమణి సూచించారు. ఆరో వార్డులో కొయ్య వీధిలో పైపులైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ పరపటి మంజులత మున్సిపల్ కమిషనర్ రమేష్‌కి వినతి పత్రం అందజేశారు. విచ్చల విడిగా చెలరేగిపోతున్న పశువులు, కుక్కలు నియంత్రణకు మున్సిపల్ అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్లు సిగ్గ ప్రేమ్‌కుమార్, వైస్ చైర్‌పర్సన్ భారతీ దివ్య కోరారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర మాట్లాడుతూ బారువ పశువులు శాలలో పశువుల తీసుకోలేమని చెప్పడం, పట్టుకున్న ఎక్కడ పెట్టాలి, దాని బాగోగులపై కనీస జాగ్రత్తలు తీసు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పురుషోత్తంపురం వార్డులో ట్యాంకర్ నీటి సరఫరా పెంచాలని కౌన్సిలర్ చాట్ల పుష్ప కోరారు. సమావేశంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ప్రతి విజయకుమార్, సయ్యద్ సుల్తాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఉపాధికల్పన అధికారి సుధ

జాబ్‌మేళాలకు స్పందన

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లా ఉపాధికల్పన శాఖ ఆధ్వర్యంలో శనివారం నెహ్రూ యువ కేంద్రంలో నిర్వహించిన సుస్వదీప్ కంపెనీ జాబ్‌మేళా నియామక ఇంటర్వ్యూల్లో 93 మంది అభ్యర్థులు హాజర య్యారు. వీరిలో అన్ని అర్హతలు కలిగిన 42 మందిని ఎంపిక చేశారు. జాబ్ మేళాను జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.సుధ పర్యవేక్షించారు. యువతకు ఉద్యోగ ఉపాధికల్పన లక్ష్యంగా జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

టెక్కలి : టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు 42 మంది నిరుద్యోగులు వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ తెలిపారు. కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాలో టాటా, ఎంఆర్‌ఎఫ్, భారత్ బయోటెక్, స్పైడర్ వంటి కంపెనీలకు చెందిన వివిధ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మేళాలో 65 మంది నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో 42 మంది వివిధ కంపెనీలకు ఎంపికైనారని తెలిపారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ బి.ఝాన్సీ రాణి, జయంత్, పావని, కామర్స్ ఆధ్యాపకులు పి.వెంకటరమణ, జి.కసవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐదు బార్‌లు కేటాయింపు

శ్రీకాకుళం సిటీ: జిల్లాలో ఎక్సైజ్‌శాఖ 19 బార్లుకు దరఖాస్తులు ఆహ్వానించింది. ఐదు బార్‌లకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయి. ఐదు బార్‌లకు 22 దరఖాస్తులురాగా శ్రీకాకుళం పట్టణంలో లాటరీ తీశారు. లాటరీ ద్వారా నగరంలో నాలుగు, పలాసలో ఒకటి కేటాయించారు. 14 బార్‌లకు ఒక్క దరఖాస్తు రాకపోవడం చర్చినీయాంశంగా మారింది. భవిష్యత్‌లో ఎక్సైజ్‌శాఖ మళ్లీ దరఖాస్తులు ఆహ్వానించనుంది. నిబంధనల మేరకు స్థానిక నాయకులు సిండికేట్‌కి ప్రయత్నించినట్లు సమాచారం. అనుకున్న రాజీ కుదరకపోవడంతో దరఖాస్తులు దాఖలు చేయలేదు. లాటరీని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. లాటరీలో ఎంపికైన లబ్ధిదారులకు లైసెన్స్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

పాలపోలమ్మ ఆలయం సందర్శన

ఆమదాలవలస: పట్టణంలోని శ్రీపాల పోలమ్మ అమ్మవారి ఆలయాన్ని శనివారం జిల్లా అదనపు జడ్జి ఎస్.ఎం. ఫణి కుమార్ దర్శించుకున్నారు. ఆయనతో పాటు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి బి. రమ్య అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. న్యాయమూర్తులను ఆలయ పాలకవర్గ ప్రతినిధులు మొదలవలస రమేష్, పాతిన రమణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ కూన అప్పలనాయుడు తదితరులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం న్యాయమూర్తులకు శాలువాలతో సత్కారం చేసి ఆలయ గుర్తు చిహ్నాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా క్లస్టర్ సముదాయాలు

టెక్కలి : రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన క్లస్టర్ సముదాయాలు సజావుగా సాగాయి. మండలంలోని ఆరు క్లస్టర్ల పరిధిలో ఆయా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సంఖ్య తక్కువ కావ డంతో సముదాయాల్లో చర్చించుకునేందుకు ఆవకాశం లేకపోలేదు.

ఇచ్ఛాపురం : మండలంలో కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్ సమావేశం నిర్వహించారు..ఈ సమావేశాన్ని వమ్మరవల్లి నుంచి డైట్ విద్యార్థిని పాతిర్ల ప్రవల్లిక మొదటి సంవత్సరం విద్యార్థిని మాట్లాడారు. కొలిగాం, కీర్తిపురం, పాయితారి, బిర్లంగి, మశాఖాపురం, సైదలపుట్టుగ నుంచి 50 మంది ఉపాధ్యా యులు పాల్గొన్నారు. క్లస్టర్ చైర్మన్ ప్రమీలాకుమారి, ఉపాధ్యాయులు నరేంద్రనాథ్, పట్నాయక్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

నరసన్నపేట: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా బోధించాలని ఎంఇఒ యు.శాంతారావు ఆదేశించారు. మండలంలోని దూకలపాడు ప్రాథమిక పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, బోధనా పద్ధతులు, భోజన పథకం తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకర్

డంపింగ్ యార్డు పనులు ప్రారంభం

నరసన్నపేట: నరసన్నపేట కేంద్రంలోని డంపింగ్ యార్డు నిర్మాణ పనులను సర్పంచ్ బి.శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, ఇఒ ద్రాక్షాయిని శనివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డు నిర్మాణ పనులకు ఫ్లోరింగ్, అంతర్గత రోడ్లు నిర్మాణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. తడి, పొడి చెత్త వేరు చేసిన పనులు వేగవంతం చేయాలని సూచించారు.

రైతులకు న్యాయం చేయాలి

పంట పొలాలను పరిశీలిస్తున్న రమణ

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు వరి పంట నీటిమునిగి పూర్తిగా పాడైపోయిందని, తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.20 వేలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కౌలు రైతు సంఘం, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం, ఎపి కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో మండలం ధర్మవరం పరిధిలో నీటమునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం గ్రామ పరిధిలో 150 ఎకరాలు భూమి నీట మునిగి వరిపంట కుళ్లిపోయి దెబ్బతిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, నష్టం జరిగిన పొలాలను పరిశీలించి, పంట నష్టం వివరాలను సేకరించాలని కోరారు. నీట మునిగిన పంటల దిగుబడులు బాగా తగ్గిపోయే పరిస్థితి వున్నందున పంట నష్టానికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపరిహారాన్ని వాస్తవ సాగుదారులకే ఇవ్వాలన్నారు. తక్షణమే కాలువల్లో పూడికలు తీసి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వడ్డీ లేని వ్యవసాయ రుణాలు అందించడం, అప్పులను రీషెడ్యూల్ చేయడం లేదా మాఫీ చేయడం వంటివి చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా బీమా పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. యూరియా కొరత లేకుండా అవసరమైన రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అల్లు కృష్ణ, రుప్ప పెంటయ్య, కొయ్యాన లక్ష్మణ, రుప్ప పున్నయ్య, రుప్ప రాజులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని జూనియర్ కళాశాల వద్ద 2, 12, 13, 14, 15, 16, 17వ వార్డుల్లో రూ.71.74 లక్షలు బిపిఎస్, ఎల్ఆర్ఎస్ నిధులతో సిసి రహదారులు, కాలువల నిర్మాణాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి 25 ఏళ్లు వెనక్కు వెళ్లిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యధిక నిధులను పురపాలక సంఘానికి తీసుకువచ్చి అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ మొదలవలస రమేష్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, రాష్ట్ర మెడికల్ బోర్డు మెంబర్ చాపర సుధాకర్, టిడిపి నాయకులు నాగళ్ల మురళీధర్ యాదవ్, కూన ఆంజనేయులు, పాతిన రమణమూర్తి పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

క్విజ్ పోటీలకు స్పందన

విజేతలతో నిర్వాహకులు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో ఈదుపురంలో బేతాళ యువజన సంఘం ఆశీవీధి ఆధ్వర్యాన వినాయక ఉత్సవాలు ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలకు స్పందన లభించింది. ఈ పోటీలో 27 స్కూళ్ల నుంచి విద్యార్థులు పాల్గొనగా, స్క్రీనింగ్ టెస్టు ద్వారా 10 టీమ్‌లను ఎంపిక చేసి క్విజ్ పోటీలను నిర్వహించారు. దీనిలో ప్రథమ బహుమతి బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి హరిపురం గీతం పబ్లిక్ స్కూల్, తృతీయ స్థానంలో బోయితిపుట్టగా కైవసం చేసుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాజపురం జెడ్‌పి స్కూల్ సాయి, బొరివంక జెడ్ స్కూల్ రవిదలాయిలు కైవసం చేసుకున్నారు. వ్యాసరచన పోటీలో 'మానవత్వమే మన మతం బి దేశ సేవే మన ప్రథమ కర్తవ్యం' ప్రథమ స్థానం ఇచ్ఛాపురం మున్సిపల్ బాలికల స్కూల్ డి.అనురాధ, ద్వితీయ స్థానంలో డొంకూరు జెడ్‌పి స్కూల్ నుంచి గాయత్రి, తృతీయ స్థానంలో ఇచ్ఛాపురం సత్యసాయి స్కూల్ నుంచి బి.అశ్విని బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో ఎంఇఒ విశ్వనాథం, సర్పంచ్ నర్తు ప్రసాదరావు, దువ్వు వివేకానందరెడ్డి, నర్తు గంగయ్య, ఉప్పాడ ఈశ్వరరావు, దుక్క నీలాద్రిరెడ్డి, ఆసి లోహిదాస్, ఆసి కృష్ణారావు, ఉప్పాడ సోమేశ్వరరావు, ఉప్పాడ మోహనరావు, ఆసి రామారావు, ఆసి జగన్నాథం, దువ్వు సాంబమూర్తి, దుక్క నారాయణ, క్విజ్ మాస్టర్లు యాదవరావు, ఆసి మోహనరావు, ఆసి రామకృష్ణ, ఆసి విశ్వనాథం పాల్గొన్నారు.

మృతదేహానికి పూలమాలలు వేస్తున్న టిడిపి నాయకులు (ఇన్‌సెట్‌లో శంకరరావు ఫైల్)

ఎమ్మెల్యే శిరీష గన్‌మెన్ మృతి

ప్రజాశక్తి- పలాస

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గన్‌మెన్‌గా పనిచేస్తున్న తలగావు శంకరరావు (40) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. శంకరరావుకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో శ్రీకాకుళంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. శంకరరావు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. శంకరరావు స్వగ్రామం మండలంలోని వీరభద్రాపురంలో డిఎస్‌పి వి.వెంకట అపారావు ఆధ్వర్యాన శనివారం పోలీసు అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే శిరీష ఫోన్‌లో శంకరరావు కుటుంబ సభ్యులకు ఫోన్‌లో పరామర్శించి ఓదార్చారు. కార్యకమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, బూరెల కృష్ణంరాజు, బూరెల విజయ్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అసోషియేషన్ ఆర్థికసాయం

జిల్లా ఆర్మీ రిజర్వు విభాగంలో ఉంటూ ఎమ్మెల్యే గన్‌మెన్‌గా పనిచేస్తూ... మృతి చెందిన శంకరరావు భార్య శిరీషకు కాశీబుగ్గ డిఎస్‌పి వి.వెంకట అప్పారావు ఆధ్వర్యాన పోలీస్ ఆఫీసర్స్ అసోషియేషన్ అధ్యక్షులు ఆర్.కృష్ణారావు, ట్రెజరర్ కె.భుజంగరావులు రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

శ్రీనివాసరావు (ఫైల్)

టెక్కలి అక్కపువీధిలోని బావిలో పడి శ్రీనివాసరావు (40) మృతి చెందారు. శుక్రవారం శ్రీనివాసరావు అదృశ్యమయ్యారు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం అన్నిచోట్లా వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం ఇంటికి సమీపంలోని బావిలో మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అంజదేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. సిఐ అంబటి విజయకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య స్వాతి, కుమారులు లిఖిల్‌సాయి, లోహిత్‌సాయిలు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

సుస్థిర అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సుస్థిర అభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధిలో సుస్థిరతకు అవసరమైన అంశాలు, ప్రణాళికలు, అమలు, పంచా యతీలకు పలు సూచనలు చేశారు. ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

పోలాకి : మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ బి.ప్రకాష్ అధ్యక్షతన పంచాయతీ పురోగతి సూచికపై సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. స్థానిక పిహెచ్‌సి డాక్టర్ శ్రీనాథ్, అధికారులు పాల్గొన్నారు.

కొత్తూరు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సవర సావిత్రి అధ్యక్షతన మండలంలోని 43 పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు.

రణస్థలం : శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు

కార్యక్రమంలో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎంపిడిఒ వి.నీరజ పాల్గొన్నారు.

రణస్థలం: మండలంలోని పంచాయతీల అభివృద్ధి, పురోగతి సూచికపై కార్యదర్శులకు, ఇంజనీరింగ్ సహాయకులకు, డిజిటల్ సహాయకులకు, మండలస్థాయి అధికారులకు, సర్పంచ్‌లకు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి వైసిపి నాయకులు, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ హాజర య్యారు. ఎంపిడిఒ ఎస్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామారావు పరామర్శ

ప్రజాశక్తి- కవిటి

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్‌ను ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్ శనివారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజేష్ తల్లి కృష్ణవేణమ్మ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రాజేష్‌ను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం బొరివంకలో విశ్రాంత జెఇ భగీరథి దళాయి కుటుంబాన్ని పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. రాజేష్‌ను పరామర్శించిన వారిలో బెందాళం కిషన్, యలమంచి నీలయ్య, తమరాల జయరాం, గొనప రాము, దుద్ది ధర్మారావు, బెందాలం అబ్బాయి తదితరులు ఉన్నారు.

పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

ఉద్యోగం అంటే సేవ

వసతిగృహ సంక్షేమ అధికారి ఆనందరావు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

ఆనందరావు

35 ఏళ్లుగా వసతిగృహ సంక్షేమాధికారిగా సేవలందించిన సత్తారు ఆనందరావు ఆదివారం ఉద్యోగ విరమణ పొందుతున్నారు. ఉద్యోగ ప్రస్థానంలో అనేక మైలురాళ్లు సృష్టించి జిల్లా వసతిగృహాలకు ఆదర్శంగా నిలిచారు. టెక్కలి మండలం జయకృష్ణాపురంలో 1963 సెప్టెంబరు 1న జన్మించాను. తండ్రి నారాయణ అప్పన్న, తల్లి అప్పమ్మ ఏడో సంతానం. ప్రాథమిక విద్య స్వగ్రా మంలోనే. హైస్కూల్ చదువు టెక్కలి ప్రభుత్వ హైస్కూల్లో పూర్తయ్యింది. ఇంటర్మీడియట్ నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివారు. టీచర్ ట్రైనింగ్‌ను విశాఖపట్నంలో 1983-84లో పూర్తి చేశారు. తరువాత టెక్కలి డిగ్రీ కళాశాలలో 1985-88 మధ్య డిగ్రీ పూర్తి చేశారు. 1990లో వసతిగృహ సంక్షేమాధికారిగా ఉద్యోగంలో చేరారు.

మొదట వంగర మండలం కొప్పరలో 1990 నుంచి 1997 వరకు పని చేశారు. తరువాత సీతంపేట పెద్దలక్ష్మీపురం, నౌపడ, నందిగాం, మరలా నౌపడ వరకు మొత్తం 35 ఏళ్లు విధులు నిర్వహించారు. ఇప్పుడు వసతిగృహ సంక్షేమ అధికారి గ్రేడ్-1గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్నారు. ప్రతిచోటా విద్యార్థుల కోసం కృషి చేస్తూ మంచి వాతావరణం కల్పించేందుకు ప్రయత్నించారు.

విధి నిర్వహణలో ఆరుసార్లు ప్రభుత్వ అధికారులు, మంత్రుల చేత ప్రశంసలు అందుకున్నాను. జిల్లా ఉత్తమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఆరుసార్లు గౌరవం దక్కింది. విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించగా, బిసి వెల్ఫేర్ కమిషనర్ చేతులమీదుగా మూడు సార్లు క్యాష్ అవార్డులు అందుకోవడం మరచిపోలేని సందర్భం.

జిల్లా వసతిగృహ అధికారుల సంఘానికి అధ్యక్షునిగా, ఉమ్మడి ఆంధ్రాలో రాష్ట్రస్థాయి ట్రెజరర్, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీగా పనిచేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండటం సంతృప్తి నిచ్చిందన్నారు. మూడు దశాబ్దాలపైగా క్రమశిక్షణ, కర్తవ్య నిబద్ధతతో సేవలందించారు.

1992లో విశాఖకు చెందిన లక్కినేని అరుణ కుమారిని వివాహం చేసుకున్నారు. కుమార్తె హారిక (ఎండి) గుంటూరులో ఎనస్తీసియా విభాగంలో పనిచేస్తోంది. అల్లుడు మెట్ట సత్యనారాయణ యాక్సిస్ బ్యాంకులో వైస్ చైర్మన్ హోదాలో ఉన్నారు. కుమారుడు దీపక్ భరద్వాజ్ హైదరాబాద్‌లోని టిసిఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నారు.

ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలనుకుంటున్నాని అన్నారు. సమాజ సేవలోనూ, ముఖ్యంగా విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇచ్చే కార్యక్రమాల్లోనూ పాలుపంచుకోవాలనేది నా ఆశయమని అన్నారు.

పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

కాలనీల సమస్యలు పరిష్కరిస్తా

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

నగర శివారు ప్రాంతాలైన తిలక్ నగర్, గోవిందనగర్, ఎస్‌బిఐ కాలనీ, చాపురం పంచాయతీ తదితర ప్రాంతాల్లో ముంపు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన తిలక్‌నగర్, గోవిందనగర్, ఎస్‌బిఐ కాలనీ తదితర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని నీటిని పూరిస్థాయిలో తొలగించే చర్యలు చేపడతామన్నారు. అలాగే దశాబ్దల కాలంగా ఈ ప్రాంతాలు చిన్నపాటి వర్షానికి కూడా ముంపునకు గురవుతుండడం బాధాకరమన్నారు. ఇప్పటికే సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి చర్చించడం జరిగిందని, భవిష్యత్‌లో ఈ పరిస్థితి పునరావృతం కాకుండా పరిష్కార చర్యలపై దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో వర్షపు నీరు నిల్వ ఉండడం వలన రోగాలు ప్రబలే అవకాశం ఉందని, అధికారులు నిలువ నీటిని సకాలంలో తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు జ్వరాల బారిన పడకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సూచించారు.

శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

మహిళలకు రక్షణగా శక్తి మొబైల్ యాప్ ఉపయోగపడుతుందని, ప్రతిఒక్కరు మొబైల్ ఫోన్‌లో శక్తి యాప్‌ని నిక్షిప్తం చేసుకుని ఆపద, అత్యవసర సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరని శక్తి టీం పోలీసు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్‌పై జిల్లాలో విస్తృతస్థాయిలో శక్తి బృందాలు అవగాహన కల్పిస్తున్నారు. ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శనివారం శక్తి బృందాలు కళాశాలలు, పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ డయల్ 112, ఎస్‌ఒఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయుధంగా పని చేస్తుందన్నారు.

నృత్యం చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని తిప్పనపుట్టుగ సిద్ధి వినాయక ఉత్సవాలు సందర్భంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆర్టిస్టులతో శుక్రవారం రాత్రి నిర్వహించిన కూచిపూడి భరతనాట్యం, జానపదాలు, ఒరియా సంబల్పూరి నృత్యాలు ఆహుతులను అలరించాయి. సుమారు 25 మంది నాట్య గురువు శృతి పట్నాయక్ ఆధ్వర్యాన టీచర్లు కావ్య, శైలు, పూజ, జయ, శ్వేత, మధుశ్రీ, రమ్యశ్రీ, దీపిక, శ్రీదీక్షిత, నిహారిక, ప్రణవి, హారిక, స్రవంతి, జాహ్నవి, జ్వాలా, జైత్రి, పల్లవి, ఆమని, భవ్యశ్రీ, కె.చంద్రకళ, ధరణి వర్మ, సాయిఅక్షిత, చిన్నారులతో రసవత్తరంగా సాగింది. మహాగణపతి ఐగిరి నందిని భరత వేదమున అదివో అల్లదివో శ్రీహరివాసము కాంతార వరాహ రూపం ఎంతగానో అలరించాయి. జానపదాలలో హుషారైన చక్కటి పాటలకు చక్కని ప్రదర్శన చేసిన చిన్నారులకు గ్రామస్తులు సత్కరించి బహుమతులు అందజేశారు.

ఫిట్ ఇండియాపై అవగాహన

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

నగరంలోని వరం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు శనివారం ఫిట్ ఇండియాపై పోస్టల్‌శాఖ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మంచి ఆరోగ్యం, క్రీడలు, శారీరక వ్యాయామ కార్యకలాపాల ప్రాముఖ్యతను శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ వండాన హరిబాబు వివరించారు. విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. పాఠ్యాంశాల ద్వారా విద్యార్థుల్లో విజ్ఞాన నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. ఆదివారం సైకిల్ ర్యాలీని ప్రధాన తపాలా కార్యాలయం సమీపంలో ఉన్న ఎన్‌టిఆర్ మున్సిపల్ మైదానంలో నిర్వహించ నున్నట్లు చెప్పారు.

ఔరా... లంబోధర

కవిటి : లడ్డూతో తోట మధు

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని పలు గ్రామాల్లోని వినాయక మండపాల్లో జరుగుతున్న లడ్డూ వేలం పాటలో అధిక ధరలు పలుకుతూ ఔరా అనిపిస్తున్నాయి. దూగానపుట్టుగలో జరిగిన లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన తోట మధు రూ.65,500లకు, ప్రగడపుట్టుగ వరసిద్ధి వినాయక లడ్డు అదే గ్రామానికి చెందిన నర్తు లోకనాథం కుమారులు నర్తు జయదేవ్, నర్తు నారాయణలు రూ.43,600కు, డి.జి.పుట్టుగ కరగాన వీధిలో లడ్డు కరగాన రామయ్య, కమలమ్మ కుమారుడు కరగాన దుర్గాప్రసాద్ రూ.40,005లకు, కొమ్ముపుట్టుగలో లొట్ల కోటేష్ రూ.25 వేలకు దక్కించుకున్నారు.

అలాగే కొత్తపుట్టుగ గణేషన్ లడ్డును నర్తు డిల్లయ్య కుమారులు ప్రసాద్ శివాజీలు రూ.77 వేలకు దక్కించుకోగా, 2వ లడ్డును నర్తు కామాజీ తరినమ్మ దంపతుల కుమారుడు జోగారావు రూ.55 వేలకు దక్కించుకున్నారు.

నరసన్నపేట: నరసన్నపేట కేంద్రంలోని నారాయణ హైస్కూల్‌లో వినాయకుని లడ్డును ఉప్పాడ మల్లేష్ రూ.3,900కు పాట పాడి దక్కించుకున్నారు. ఎజిఎం ఐ.రమేష్, ప్రిన్సిపాల్ ఎ.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని పూండి ఉద్దానం ప్రాంతంలో గణేష్ ఉత్సవాలు సందర్భంగా లడ్డూను వేలం వేశారు. మెళియాపుట్టిలో నిర్వహించిన పాటలో బొమ్మాళి భానుప్రకాష్ గణేష్ లడ్డూను రూ.30,500కు వేలం పాటలో దక్కించుకున్నారు.

పారదర్శకంగా నియామకాలు

డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

సూర్యనారాయణ

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఉద్యోగుల నియామక ప్రక్రియ ఐబిపిఎస్ ద్వారా విజయవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ శివాల సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకులో 19 అసిస్టెంట్ మేనేజర్లు, 35 స్టాఫ్ అసిస్టెంట్ల భర్తీకి జనవరి ఎనిమిదిన ప్రకటన విడుదలైందన్నారు. ఐబిపిఎస్ ద్వారా రాత పరీక్షలు మే నెలలో నిర్వహించిన విషయం తెల్సిందే పేర్కొన్నారు. అందులో భాగంగా 18 మంది అసిస్టెంట్ మేనేజర్లు, 31 మంది స్టాఫ్ అసిస్టెంట్లు అర్హత సాధించగా నియామక ఉత్తర్వులు అందజేశామన్నారు. 2012 నుంచి ఐబిపిఎస్ ద్వారా పారదర్శకంగా నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- పొందూరు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.సి హెచ్ మదుసూధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బిఎస్‌సి (జువాలజీ), బిఎస్‌సి (కంప్యూటర్ సైన్స్), బిఎ, బికాం (కంప్యూటర్ అప్లికేషన్స్) వంటి పలు కోర్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతవరకూ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు అర్హత పత్రాలతో సెప్టెంబర్ 1వతేదీ సాయంత్రంలోగా కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ గోపీబాల

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి- పొందూరు

మేజర్ పంచాయితీ పొందూరులో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనులను శనివారం డిఎల్‌పిఒ గోపీబాల పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారులకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాలను జెసిబితో తొలగించారు. తొలగించిన చెత్తా చెదారాలను ట్రాక్టర్‌తో దూర ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ఈయన వెంట డిప్యూటీ ఎంపిడిఒ పి.సింహాచలం, ఇఒ కె.మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరోషను సన్మానిస్తున్న ఎంఇఒలు

నిరోషకు సన్మానం

టెక్కలి : మండలంలోని పరశురాంపురానికి చెందిన కె.నిరోష ప్రాథమిక పాఠశాలలో చదువుకుని డిఎస్‌సి ఫలితాల్లో ప్రతిభ కనబర్చింది. ఈ మేరకు ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావులు, సర్పంచ్ కామేశ్వరరావు, గ్రామస్తులు శనివారం అభినందించి సన్మానించారు. పూర్వ విద్యార్థి డిఎస్‌సిలో రాష్ట్రస్థాయిలో పిజిటిలో ప్రతిభకనబరిచింది. కాగా, ఐదు ఉద్యోగాలకూ ఎంపిక కావడంతో హర్షించదగ్గ విషయమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిరోష ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రోజా, ఉపాధ్యాయయులు మక్కా దనుంజయరెడ్డి పాల్గొన్నారు.

పలాస : అన్నదానం చేస్తున్న ఆర్‌డిఒ దంపతులు

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక మండపాల శనివారం వద్ద అన్నదానం కార్యక్రమం చేపట్టారు. కాశీబుగ్గ రోటరీ నగర్‌లో పలాస ఆర్‌డిఒ జి.వెంకటేష్ తన సొంత నిధులతో రెండు వేల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. స్వయంగా ఆర్‌డిఒ వెంకటేష్, బార్య సుస్మిత, తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి యాత్రికులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వసంత కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, ఆర్‌డిఒ కార్యాలయం ఎఒ ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ పైల వెంకటేశ్వరరావు, డిటి వాయిలపల్లి గిరి పాల్గొన్నారు. అలాగే పలాస జీడి పిక్క బొమ్మ, కాశీబుగ్గ

పలుచోట్ల అన్నదానం

నెహ్రూ నగర్, రాజగోపాపురంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్‌బాబా పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని పూండి బస్టాండ్, కంబాలరాయుడుపేట, రామకృష్ణాపురం, అమలపాడులో వినాయక ఉత్సవాల్లో భాగంగా అన్నదానం నిర్వహించారు.

ఆమదాలవలస: మండలంలోని కొర్లకోటలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కె.వి, ఎ.వి యూత్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిలేశ్వరరావు, పాల్గొన్నారు. ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, అన్నెపు రాజు, చిగురపల్లి వెంకట్రావు, అన్నెపు గోవిందరావు, కిషోర్, రామ్మోహన రావు, పేడాడ కలవరాజు, అన్నాజీ, తేజేశ్వరరావు, మురళీ, అనిల్ తదితరులు ప్రత్యేకంగా కృషి చేశారు.

స్మార్ట్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- కవిటి

రేషన్ పంపిణీలో పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం డిజిటల్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తోందని టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. మండలంలోని పెద్దకర్రివానిపాలెంలో శనివారం డిజిటల్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారుడు రేషన్ తీసుకున్న వెంటనే జిల్లా కేంద్రానికి సమాచారం చేరుతుందని అన్నారు. దీనిద్వారా రేషన్ పంపిణీలో అవకతవకలు నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్రి డిల్లేషు, ఎం.గణపతి, కర్రి వెంకటేశం, ఆర్.సత్యనారాయణ, కర్రి బాలయ్య, చంద్రయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : స్మార్ట్ రేషన్ కార్డును పంపిణీ చేస్తున్న మురళీధర్ యాదవ్

ఆమదాలవలస : పురపాలక సంఘం 10వ వార్డు హడ్కో కాలనీలో నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు, జిల్లా టిడిపి సాధికారిత కమిటీ సభ్యుడు నాగళ్ల మురళీధర్ యాదవ్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ స్మార్ట్‌కార్డులను స్వీకరించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించి రేషన్ పంపిణీ విధానంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక యాదవ సంఘం సభ్యులు, టిడిపి కార్యకర్తలు, హడ్కో కాలనీవాసులు పాల్గొన్నారు.

పశువులకు ముద్ద చర్మ వ్యాధి

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని పలు గ్రామాల్లో పశువులకు లంపి స్కిన్ వ్యాధి సోకడంతో పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం రణస్థలం పశువుల ఆస్పత్రికి పలువురు పాడి రైతులు లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులను తీసుకువచ్చి చికిత్స చేయించారు. ఈ సందర్భంగా పాడి రైతులు మాట్లాడుతూ లంపి చర్మ వ్యాధి పశువులకు సోకడంతో ఈ వ్యాధి సోకిన పశువుల చర్మంపై బొబ్బలు, గడ్డలు వస్తున్నాయని, ఈ వ్యాధి వలన పశువులు తీవ్రమైన జ్వరం, నీరసం, అలాగే తినడంలో ఇబ్బందులు పడతున్నాయన్నారు. దీంతో పాలు ఇచ్చే పశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు బంటుపల్లి దుర్గారావు మాట్లాడుతూ లంపి వ్యాధి అనేది ఒక రకమైన వైరస్ వల్ల పశువులకు సోకుతుందని, ఈ వ్యాధి సోకిన పశువుల చర్మంపై బొబ్బలు, గడ్డలు వస్తాయని, ఈ వ్యాధి నుంచి పశువులను కాపాడుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువుల పాకలను పరిశుభ్రంగా ఉంచి ఈగలు, దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యుని సంప్రదించి, చికిత్స చేయించాలని, వ్యాధి రాకుండా టీకాలు వేయించాలన్నారు. వ్యాధి సోకిన పశువులను ఆరోగ్యంగా ఉన్న పశువుల నుంచి వేరుగా ఉంచాలన్నారు.

ముద్ద చర్మవ్యాధి సోకిన ఆవు

సోంపేట : ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి- సోంపేట

పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పొట్నూరు సాయి రోహిత్ చికిత్స కోసం దాతలు ఆర్థికసాయం అందిస్తున్నారు. సోంపేట యశోద నగర్ వీధి సభ్యులు రూ.34 వేలు, మోడల్ స్కూల్ విద్యార్థులు తాము సేకరించిన రూ.76 వేలు శనివారం యువకుడు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో మోడల్ స్కూల్ యాజమాన్యం, యశోద నగర్ వీధి సభ్యులు పాల్గొన్నారు.

పలువురు ఆర్థికసాయం

కవిటి: చింతామణి ట్రస్టు మరోసారి తన ఔదార్యం చాటుకుంది. చింతామణి ఆలయ అర్చకుడు జన్ని గోపాల్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న చింతామణి ట్రస్టు వ్యవస్థాపకులు ఇందిరాదేవి గోపాల్ భార్యకు స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతులు మీదుగా శనివారం ఉదయం రూ.10వేలు అందించారు. అదే కోవలో ఉషోదయ యువజన సంఘం సభ్యుడు ఆరింగి త్రివిక్రమరావు తనవంతుగా రూ.వెయ్యి అందించారు. కార్యక్రమంలో ఉషోదయ యువజన సంఘం అధ్యక్షుడు ఆరింగి కృష్ణారావు, సభ్యులు బెందాళం రమేష్, ఆరింగి మధు, తమరాల జయరాం, పొల్లాయి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ అధ్యక్షునిగా కాంతారావు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

కాంతారావు

సంతబొమ్మాళికు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కూచెట్టి కాంతారావును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా ప్రభుత్వం నియమించింది. నియమించింది. ఈయన తిలక్ యువజన సంఘం స్థాపించి అధ్యక్షునిగా పనిచేశారు. సర్పంచ్‌గా, ఖాదీ బోర్డు డైరెక్టర్‌గా, చేనేత సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, టిడిపి బిసి సాధికార సమితి పద్మశాలి డైరెక్టర్‌గా వివిధ రంగాల్లో సేవలందించిన గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయన ఎంపికపై మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యశాఖ మంత్రి మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

బహుమతులతో క్రీడాకారులు

కబడ్డీ పోటీల విజేత పెద్దకర్రివానిపాలెం

ప్రజాశక్తి- కవిటి

సిద్ధి వినాయక మహోత్సవం సందర్భంగా కవిటికొత్తూరులో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. తుది పోరులో పెద్ద కరివానిపాలెం, కేశపురం జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో పెద్ద కరివానిపాలెం జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ.8 వేలు నగదు బహుమతి, ఒక షీల్డ్, రన్నరప్ జట్టుకు రూ.5వేలు నగదు బహుమతి, ఒక షీల్డ్‌ను కమిటీ తరపున అందజేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా మండల ఆనంద్, లోకనాథం మాస్టారు వ్యవహరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు శివాజీ, ఉపాధ్యక్షుడు వరప్రసాద్, ప్రశాంత్, వంశి, జగదీష్, నాగేష్, సుధాకర్, దేవరాజు, శంకర్, ప్రసాదు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బియ్యం రవాణా వాహనం బోల్తా

సంతబొమ్మాళి : మండలంలోని కొల్లిపాడు-శ్రీపురం రహదారిలో బియ్యం రవాణా వాహనం శనివారం బోల్తా పడింది. శ్రీపురంలో పౌర సరఫరాల దుకాణాలకు సరుకులు వేసేందుకు వెళ్తుంది. కొల్లిపాడు సమీపంలో వ్యాన్ అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. వాహనంలో ఉన్న సరుకులు చెల్లా చెదురయ్యాయి.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

శభాష్.. చిన్నారులు

కవిటి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఇటీవల కమలాయిపుట్టుగలో జరిగిన క్విజ్ పోటీల్లో మండలంలోని కుసుంపురం ఎంపిపి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శమల్ల రాజబాబు మాట్లాడుతూ 86 పాఠశాలల నుంచి పోటీ ఎదుర్కొన్న తమ విద్యార్థులు జిల్లాస్థాయిలో రెండో స్థానం, ప్రత్యేక బహుమతిగా ఆరో స్థానంలో నిలవడం తమకు గర్వకారణమని తెలిపారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి నైపుణ్యం వెలుగులోకి వస్తుందన్నారు. అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేషనల్ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే శిరీష

పలాస : ఢిల్లీలో నిర్వహిస్తున్న ఎన్ఎఆర్ఇడిసిఒ 17వ నేషనల్ కన్వెన్షన్‌లో 2025 కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌతు శిరీష, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి ప్రతినిధులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొని రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, పౌర విమానయానా శాఖల మధ్య సమన్వయం, దేశ అభివృద్ధి గురించి వివరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
PRAJASAKTI 45 Years 1981-2025 ANNIVERSARY
ప్రత్యేక అనుబంధం
పలాస డివిజన్
Advt. Feature
ఆదివారం 31-8-2025
16 పేజీలు

ప్రజలతో ప్రజాశక్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రజాశక్తి దినపత్రిక 45వ వసంతంలోకి ప్రవేశించింది. 1981 ఆగస్టు ఒకటో తేదీన దినపత్రికగా వెలువడింది. 1980వ దశకంలో తెలుగునాట సాగిన అఖిలపక్ష రైతు ఉద్యమం తదనంతరం ఎగసిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువకు ఆలంబనగా నిలిచింది. 90వ దశకంలో దేశవ్యాప్తంగా వచ్చిన నయా ఉదారవాద విధానాలు, వాటితోపాటే రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలతో ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని, రానున్న ప్రమాదాల గురించి వివరించింది. వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక, కర్షకులకు, విస్తార ప్రజా సమూహాలకు మద్దతుగా నిలిచింది. 2000 దశకంలో పాలకులు బషీర్ బాగ్ లో, ముదిగొండలో తూటాల వర్షం కురిపించి నిండు ప్రాణాలను బలిగొన్నా, ఆ ఉద్యమాలన్నింటిలోనూ ప్రచారాందోళన సాధనంగా ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషించింది.

దేశంలో నయా ఉదారవాద విధానాలకు తోడు మతతత్వ శక్తులూ పెరిగాయి. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేష సృష్టికి మతోన్మాదులు అయోధ్య మొదలు వారణాసి, మధుర వరకు అనేక వివాదాలను లేవనెత్తి రావణకాష్టాన్ని రగిలిస్తున్నారు. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం, స్వావలంబన, లౌకికతత్వం, సామాజిక న్యాయం హరించి వేయబడుతున్నాయి. రాజ్యాంగానికి ముప్పు ఏర్పడింది. నిరంకుశ ధోరణులు ప్రబలుతున్నాయి. ప్రజలకు, దేశానికి తీవ్ర హాని కలిగించే పరిణామాలన్నింటిపైనా ముందస్తు సమాచారాన్ని పాఠకులకు అందించడంలో ప్రజాశక్తి ముందుంది. దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు, ప్రజల ఐక్యతను కాపాడడం కోసం అన్ని సందర్భాల్లోనూ నికరంగా నిలిచింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయరాదన్న సూత్రబద్ధ వైఖరికి కట్టుబడిన ప్రజాశక్తి, ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి సమైక్యత కోసం నిలబడింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఉమ్మడి (మిగతా...2లో)

పలాస జీడికి 'జాతీయ' గుర్తింపు

రైతుల రేయింబవళ్ల కష్టం, అధికార యంత్రాంగం కృషి, పటిష్ట ప్రణాళికల ఫలితంగా వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఒడిఒపి) కార్యక్రమంలో భాగంగా సిక్కోలు జీడిపప్పుకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు లభించిన విషయం విదితమే. ఈనెల 14న ఢిల్లీలో జరుగనున్న జాతీయ స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఉద్యాన అధికారి రత్నాల వరప్రసాద్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోనున్నారు. మన జీడిపప్పుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినా... కష్టనష్టాలు, వ్యయప్రయాసలకోర్చి దాన్ని పండిస్తున్న రైతులకు మాత్రం గుర్తింపు లేకుండా పోయింది. దళారుల దగా, ప్రభుత్వ ఉదాసీన వైఖరి వెరసి వారికి గిట్టుబాటు ధర లేక వ్యథే మిగులుతోంది.

ప్రజాశక్తి - పలాస

జిల్లాలో జీడి పంట అనేకమందికి ప్రధాన జీవనాధారంగా ఉంది. జిల్లాలో మొత్తం 60 వేల ఎకరాల్లో జీడిమామిడి సాగవుతోంది. ఇందులో 55 వేల ఎకరాల్లో తోటలు దిగుబడినిస్తున్నాయి. పలాస, మందస, వజ్రపుకొత్తూరు, సోంపేట వంటి ఉద్దాన ప్రాంత మండలాల్లో జీడిమామిడి విస్తారంగా సాగవుతోంది. మేలైన సంకర జాతి రకాలైన బిపిపి-8, 6, వి-4 వంటి అధిక దిగుబడి నిచ్చే రకాలు, స్థానిక వంశపారంపర్య జాతులు ఇక్కడ సాగులో ఉన్నాయి. ఈ పంట ద్వారా జిల్లాలో 1.05 లక్షల కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనం పొందుతున్నాయి. వీరిలో 31 వేల మంది సన్నకారు రైతులు, 56 వేల మంది చిన్న రైతులు, 18 వేల మంది పెద్ద రైతులు ఉన్నారు.

తిత్లీ నుంచి తిరిగి పుంజుకుని...

2018 అక్టోబరులో వచ్చిన తిత్లీ తుపాను ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. ఈ విపత్తు తర్వాత ఉద్యాన శాఖ విస్తృత పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టింది. సుమారు 23 వేల ఎకరాల్లో పాత తోటలను పునరుద్ధరించడం, 7,500 ఎకరాల్లో అధిక దిగుబడినిచ్చే కొత్త జీడి తోటలను ఏర్పాటు చేయడం, ఉపాధి హామీ ద్వారా మరో 7,500 ఎకరాల్లో సాగు విస్తరణ చేయడం వంటి చర్యలు చేపట్టారు.

జాతీయస్థాయి పరిచయం

సాగుతో పాటు ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనపైనా ఉద్యాన శాఖ ప్రత్యేక దృష్టిసారించింది. ఎంఐడిహెచ్, ఆర్‌కెవివి ద్వారా ఇప్పటివరకు 25 జీడిమామిడి ప్రాసెసింగ్ యూనిట్లను ఆధునీకరించి, సబ్సిడీ మంజూరు చేసింది. ప్రస్తుతం మరో తొమ్మిది యూనిట్లకు నిధుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోంది. ఎంఎస్ఎంఇ డే, కాష్యూ ఎక్స్‌పో (పలాస) వంటి కార్యక్రమాల ద్వారా జిల్లాలోని రైతులు, వ్యాపారులు, ప్రాసెసర్లు తమ ఉత్పత్తులను దేశవాళీ, అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసుకున్నారు. ఇది వారి మార్కెట్ అవకాశాలను పెంచడంలో కీలకపాత్ర పోషించింది. ఆధునిక ప్యాకింగ్, శుభ్రతా ప్రమాణాలు, ఎగుమతి సౌలభ్యాలు కలిగిన ప్రాసెసింగ్ సెంటర్లు కూడా నిర్మించబడ్డాయి. సాధారణ జీడిపప్పుతో పాటు పుదీనా, చిల్లీ, పెప్పర్ వంటి సుగంధద్రవ్యాలు కలిపిన జీడిపప్పు, కాష్యూ బర్ఫీ, పలు స్వీట్లు, చిక్కీలు, ఇతర చిరుతిళ్ల తయారు చేసే పరిశ్రమలు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రాచుర్యం పొందాయి. ఉద్యాన శాఖ ద్వారా ఒడిఒపి ప్రాథమిక నివేదికను చేనేత, జౌళి శాఖ సహకారంతో గతేడాది అక్టోబరులో సమర్పించగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్రం నుంచి అధికార బృందం పలాస ప్రాంతంలో జీడితోటలు, ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించింది.



తిరుపతి లడ్డూలో పలాస జీడిపప్పు

తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదం తయారీలో పలాస జీడిపప్పును వినియోగించడం, ఇక్కడి జీడిపప్పుకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ఒక కారణమైంది. పలాస నుంచి ప్రతిరోజూ సుమారు మూడు వేల కేజీల జీడిపప్పును టిటిడిలో పలు ప్రసాదాల తయారీకి పంపిస్తున్నారు.

మద్దతు ధరల జాబితాలో జీడిని చేర్చాలి

జీడిపప్పుకు జాతీయ అవార్డు రావడం వెనుక జీడి రైతులు, కార్మికుల శ్రమ ఉంది. కేంద్ర ప్రభుత్వ మద్దతు ధరల జాబితాలో జీడిపంటను చేర్పించి రైతులకు బాసటగా నిలవాలి. జీడి మద్దతు ధర కోసం కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నాం. గత ఎన్నికల్లో జీడికి మద్దతు ధర, జీడి కార్పొరేషన్, పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను టిడిపి కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి. రైతులకు ప్రోత్సాహం అందిస్తే దిగుబడులు మరింత పెరుగుతాయి.

- తెప్పల అజయ్ కుమార్, జిల్లా కన్వీనర్, జీడిరైతు సంఘం

రైతులకు కానరాని గిట్టుబాటు ధర

జీడిపప్పుకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించినా, కష్టనష్టాలకోర్చి దాన్ని పండిస్తున్న రైతులకు మాత్రం గిట్టుబాటు ధర కానరావడం లేదు. ప్రభుత్వం జీడిపప్పు ఉత్పత్తిదారులకు అనేక రాయితీలు ఇస్తున్నా, దాన్ని పండిస్తున్న రైతులు, జీడి కార్మికులను మాత్రం విస్మరిస్తోంది. ఉద్దానం మండలాలైన వజ్రపుకొత్తూరు, మందస, పలాస, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో సుమారు 40 వేల ఎకరాల్లో రైతులు జీడి సాగు చేస్తున్నారు. 16 వేల మెట్రిక్ టన్నుల దిగుబడులు సాధిస్తున్నారు. వీటి ఆధారంగా 400కు పైగా పరిశ్రమలు నడుస్తుండగా, ఏటా సుమారు రూ.10 వేల కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ పంటను పండిస్తున్న రైతులకు కనీస మద్దతు ధర దక్కడం లేదు. ఫలితంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పాలకోవా కేరాఫ్ మందస

ప్రజాశక్తి - మందస

పేరు వింటేనే నోరూరించే రుచి, చప్పని నాలుకకు తియ్యదినం నింపే వంటకం పాలకోవా. మహేంద్రగిరుల ఔషధ మొక్కలు కారణంగానే ఈ కోవాకు ఇంతటి ప్రత్యేకత సంతరించుకుంది. కొన్ని శతాబ్దాలుగా, రాజుల కాలం నుంచి ఉన్న మందస పాలకోవాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. తెలుగువారి వంటకాల జాబితాలోకి పాలకోవా కూడా ఒక వంటకంగా చేరింది. ఆంధ్రా వంటకాలకు ఇక్కడి కోవా పెట్టింది పేరు. అందుకే గతంలో తిరుపతిలో జరిగిన తెలుగు మహాసభల్లో తెలుగు వంటకాల ప్రదర్శనల్లో ఈ కోవా ఒక ప్రత్యేక స్థానం సంపాదించి అతిథుల నోరూరించింది.

శ్రీకాకుళం జిల్లాలో మందస మండలంలోని ఎందరికో ఉపాధినిస్తున్న పాలకోవా వ్యాపారం జాతీయస్థానంలో పేరొందింది. ఈ పాలకోవాకు 250ఏళ్ల నాటి చరిత్ర ఉంది. మందస సంస్థానాన్ని పాలించిన ఆనాటి రాజవంశీయులంతా శాఖాపూరిత పాలాధారిత భోజనప్రియులు కావడంతో పాలతో తయారు చేసిన పదార్థాలంటే మరింత ఇష్టంగా ఆరగించేవారు. రాజుల నుంచి మెప్పును పొందడం కోసం ఆనాటి వంట నిర్వాహకులు పోటీ పడి పాలతో రకరకాల వంటలు చేసేవారు. వాటిలో పాలకోవా రాజులు మనసును మరింతగా దోచింది. అప్పటినుంచి పాలకోవా తయారీ ఊపందుకుందని చెప్పవచ్చు. ఒకప్పుడు రాజులు ఆహారంగా తయారయ్యే పాలకోవా ప్రస్తుతం వ్యాపార వస్తువుగా, అతిథులకు మర్యాద చేసే వంటకంగా మారిపోయింది. నాటి నుంచి నేటివరకూ నోరూరించే రుచి, నాణ్యత పోకుండా కోవాను తయారు చేస్తున్నారు. కోవా తయారీతో వేలాది మంది ఉపాధి పొందుతున్నారు.

తయారీకి కావాల్సిన పదార్థాలు

ఐదు లీటర్ల స్వచ్ఛమైన పాలు, కిలోన్నర పంచదార, ఇనుప పాత్ర, తెడ్డు, కట్టెలు.

విదేశాలకు ఎగుమతి

మందసలో తయారయ్యే కోవా సింగపూర్, మలేసియా, అమెరికా, రష్యా వంటి విదేశాలకు ఎగుమతి అవుతుంది. విదేశాలకు వెళ్లేవారు పాలకోవాను తీసుకుని వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది.

డిమాండ్ ఎక్కువే...

ఇక్కడ తయారయ్యే కోవాకు డిమాండ్ చాలా ఎక్కువ. పండగ రోజులు, వివాహ, ఉత్సవాల సమయాల్లో, విదేశాలు, ఇతర రాష్ట్రాలకు ఎవరైనా వెళ్లినప్పుడు పది రోజులు ముందుగానే ఆర్డర్ ఇచ్చుకోవాలి. పక్క రాష్ట్రమైన ఒడిశాకు అత్యధికంగా సరఫరా అవుతుండడంతో కోవాకు కొరత ఏర్పడుతోంది. వేసవికాలంలో పాలు లభ్యత తక్కువ కావడం, శుభకార్యాలు ఎక్కువ కావడంతో గిరాకీ మరింత పెరుగుతోంది. గిరాకీ లేని రోజుల్లో సైతం ఉదయం 9గంటలకు తయారు చేసిన కోవా మధ్యాహ్నం 12 గంటలకు అమ్ముడైపోతోంది. దీన్నిబట్టి మందస కోవాకు ఎంతటి డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అరసవల్లి సూర్యనారాయణస్వామి, అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానంలోని స్వామి వారికి గతంలో పాలకోవాను దివ్య ప్రసాదంగా తయారు చేసి ఉంచేవారు. మందస పాలకోవాలో ఉండే నాణ్యత, తియ్యదనం కనిపించకపోవడంతో కోవాకు బదులుగా లడ్డూని ప్రసాదంగా ఉంచుతున్నారు. ప్రస్తుతం మందసలో క్రీం కోవా కిలో రూ.200 ధర పలుకుతుండగా, బిల్ల కోవా కిలో రూ.220లకు అమ్ముడవుతోంది.

రెండు దశల కరోనా కారణా ప్రభావం కోవాపై చూపింది. నెలలు కొద్ది దుకాణాలు మూసి వేయడంతో తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం వ్యాపారం మరల కొంచెం కొంచెం పుంజుకుంటోందని నిర్వహకులు చెప్తున్నారు. ప్రతి రోజూ సుమారుగా 100 నుంచి 150 వరకు కోవా(అర కేజీ) డబ్బాలు అమ్ముడుపోతుంటాయి. కోవా బిళ్లలు, కోవా స్వీట్లు ఒక వైపు తయారు చేస్తుండగానే మరోవైపు అమ్ముడైపోతున్నాయని చెబుతున్నారు.

ప్రజలతో ప్రజాశక్తి

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేశాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్... ఇలా ఎన్నో హామీలు ఇచ్చినా అవి నీటి మీద రాతలుగా మారాయి. ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర పాలకులను దోషులుగా నిలపడంలోనూ రాష్ట్రంలోని పాలక, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టే విషయంలో ప్రజాశక్తి ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది 1999లో గానీ 2022లో గానీ పాలకుల విధానాలను, సంస్కరణల పేరిట సాగుతున్న దోపిడీని ప్రజలకు వివరించింది. ఇటీవల చెత్త పన్ను, ఆస్తి పన్ను పేరిట వేస్తున్న భారాలను ప్రతిఘటించడానికి జనానికి సమాచారాన్ని ఇవ్వడంలో ముందుంది. తరగతుల విలీనం పేరిట విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వాటి పర్యవసానాలను ప్రజల ముందుంచింది. ఈ భారత స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మహనీయుల త్యాగాలతో, ప్రజల పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యానికి కార్పొరేట్, మతతత్వ శక్తుల మూలంగా ముప్పు ఏర్పడింది. మహత్తర స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రజాశక్తి పాలుపంచుకుంది. 1942లోనే పత్రిక ప్రారంభమైనా పాలకులు నిషేధం విధించడంతో నిలిచిపోయింది. తిరిగి 1968లో వారపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటో తేదీ నుంచి దినపత్రికగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం ఎనిమిది కేంద్రాల నుంచి వెలువడుతోంది.

భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో పత్రిక స్థాపన, వ్యవస్థాపక సంపాదకునిగా మోటూరు హనుమంతరావు వేసిన పునాది, పత్రికను విస్తరింపజేయడంలో ఎనలేని కృషి సల్పిన కొరటాల సత్యనారాయణ వంటి మహామహులు, వారి సహచరులు చూపిన మహత్తర మార్గంలోనే ప్రజాశక్తి నడుస్తోంది. పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషుల విశేష ఆదరణ వల్లనే కోవిడ్ విపత్తుతో సహా అనేక ఒడుదుడుకులను అధిగమిస్తూ ఈ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. మున్ముందు ఇంతకన్నా మిన్నగా ఆదరించి, ఆశీర్వదించాలని మనవి చేస్తున్నాం.

కిడ్నీ ఆస్పత్రి సరే... పరిశోధన ఎక్కడ?

- పేరుకే 200 పడకలు... నిర్వహణ మాత్రం వందే
- మౌలిక సదుపాయాలు నిల్
- నిధుల కేటాయింపు శూన్యం
- వేధిస్తున్న వైద్యులు, సిబ్బంది కొరత

ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు. పండుటాకుల నుంచి యువకుల వరకు పిట్టల్లా రాలిపోతున్నారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో కిడ్నీ వ్యాధితో ఎక్కువ మంది బాధపడుతూ డయాలసిస్ చేయించు కుంటున్నారు. దీనిని ప్రభుత్వం గుర్తించి ఇక్కడితో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు పలాసలో కిడ్నీ ఆస్పత్రి, పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఆస్పత్రిలో రోగులకు సేవలు అందుతున్నాయే తప్ప పరిశోధన చేపట్టడం లేదు. రూ.కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్లు, సిబ్బంది కొరత వేధిస్తుంది. మౌలిక సదుపాయాలు లేక ఆస్పత్రి సిబ్బంది, రోగులు అవస్థలు పడుతున్నారు. రికార్డులో 200 పడకల ఆస్పత్రిని అని చెబుతున్నా కేవలం వంద పడకలే. పలాసలో కిడ్నీ ఆస్పత్రి ఉన్న పేరు పెద్ద ఊరు దిబ్బ చందంగా తయారైంది.

ప్రజాశక్తి- పలాస

పలాసలోని కిడ్నీ ఆస్పత్రి

పలాస-ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో కిడ్నీ వ్యాధితో వయసుతో సంబంధం లేకుండా మృత్యువాత పడున్నారు. డయాలసిస్ చేసుకునేందుకు రోగులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అప్పటి టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇచ్ఛాపురం, కవిటి ప్రాంతాల్లో పర్యటించారు. కిడ్నీ సమస్యను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సోంపేట, పలాస, హరిపురం ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడితో ఆగకుండా పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజీ స్థల సేకరణ చేశారు. అనంతరం ఎన్నికలు రావడంతో అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రూ.50 కోట్ల వ్యయంతో 200 పడకల ఆస్పత్రి, కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని నిర్మాణానికి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు శంకుస్థాపన చేశారు. ఏళ్లు గడిచినా పూర్తి చేయక పోవడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కార్యదర్శి అజశర్మ తన బృందంతో పలుమార్లు కిడ్నీ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి లేఖలు రాయడంతో వైసిపి ప్రభుత్వం చివరిలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రారంభం చేశారు. అప్పటికే ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో పరికరాలు లేవు. డాక్టర్లు, సిబ్బంది కొరత అప్పటకే కొనసాగుతోంది. అప్పటి, ఇప్పటి పాలకులు కిడ్నీ ఆస్పత్రికి తాము కృషి చేశామంటే... తాము కృషి చేశామని గొప్పలు చెప్పడమే తప్ప ఆస్పత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, వనరులు, ఆస్పత్రి అభివృద్ధికి నిధులు తెప్పించడంలో విఫలమయ్యారని చెప్పక తప్పదు.

కేటాయించని నిధులు

ఆస్పత్రికి కేటాయించాల్సిన నిధులు కూడా కేటాయించకపోవడంతో నిర్వహణ సైతం కష్టతరంగా మారింది. నెఫ్రో ప్లస్ ప్రైవేటు సంస్థతో పాటు స్వచ్ఛంద సంస్థలు సొంత నిధులతో కొనుగోలు చేసిన 10 డయాలసిస్ యూనిట్లు ఆస్పత్రి అందజేయడంతో డయాలసిస్ చేసుకొనేందుకు రోగులకు ఊరటా లభించింది.

పరిశోధనలు లేవు

కిడ్నీ వ్యాధి లక్షణాలు, వ్యాధి ఏలా సోకుతుంది పరిశోధన చేయాల్సి ఉండగా ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టడం లేదు. ప్రస్తుతం ల్యాబ్ మాత్రమే ఉంది. ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ అల్లు పద్మజ తన వంతుగా ప్రయత్నంతో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగుల వివరాలు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఏయే గ్రామాల్లో ఇటు వంటి సమస్య ఉంది తదితర అంశాలను పొందు పరిచారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యాన ఇటీవల విశాఖపట్నం నుంచి రవిరాజు, అమెరికా నుంచి జార్జ్ ప్రైవేటు సంస్థలు ఆస్పత్రిని సందర్శిం చారు. గ్రామాల్లో కూడా పర్యటిం చారు. త్వరలోనే పరిశోధన ప్రారంభిస్తామని చెప్పారు. ఆ పరిశోధన కూడా ఆదిలోనే హంస పాదులా మారింది. పరిశోధన చేసి కిడ్నీ వ్యాధి మూలాలను కనుగొనడమే ప్రభుత్వ లక్ష్యం కాగా ఆ లక్ష్యం నీరుగారిపోయింది.

మౌలిక సదుపాయాలు నిల్

'మేలి పండు చూడు మేలిమై ఉండు పొట్ట విప్పి చూడు పులుగులుండు' అనే చందంగా పలాస కిడ్నీ ఆస్పత్రి పరిస్థితి. రూ.కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టారే తప్ప మౌలిక సదుపాయాలు కల్పనలో విఫలం చెందారు. ఆస్పత్రి చుట్టూ రక్షణ గోడ నిర్మాణం చేపట్టలేదు. దీంతో ప్రైవేటు వ్యక్తులు ఆస్పత్రి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కొంత మంది ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో దేవుని విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించగా సిబ్బంది అడ్డుకున్నారు. రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆస్పత్రి అధికారులు చెబుతున్నారు. ఆస్పత్రి నిర్మించి రెండేళ్లు కావస్తున్నా రక్షణ గోడ నిర్మాణం చేపట్టకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులు సిబ్బంది రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే గౌతు శిరీష ఉద్దానం తాగునీటిని మున్సిపాలిటీకు సరఫరా చేస్తున్న తరుణంలో ఆస్పత్రికు కొంత శాతం నీటిని సరఫరా చేస్తున్నారు. ఆస్పత్రిలో ఎక్కువగా ల్యాబ్, రక్త నమూనాలు సేకరించడం, డయాలసిస్ యూనిట్లకు ఎక్కువ శాతంలో నీరు అవసరం కాగా, ఆ స్థాయిలో నీరు అందుబాటులో లేకపోవడంతో రోగులు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో తాగునీటి సమస్య వేధిస్తోంది. తాగునీటి సమస్య పరిష్కారించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేకపోయింది. అంతేకాకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెబుతున్న ఎవరు పట్టించు కోవడం లేదు. ఆస్పత్రిలో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నుంచి ఆ శాఖ అధికారులు వరకు చెబుతున్నా... ఆ దిశగా క్షేత్రస్థాయిలో అమలకు నోచు కోవడం లేదు. అధికారులే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నా ఫలితం శూన్యం. ఇలా ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

నిధులు శూన్యం

ఆస్పత్రి నిర్వహణకు కొంత మేర నిధులు అవసరం ఉంటుంది. చిన్న చిన్న అవసరాలకు డబ్బులు కావాల్సి ఉంటుంది. కానీ ఆస్పత్రి ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు ప్రభుత్వం మంజూరు చేయలేదు. ఆస్పత్రిలో ఏమైనా కొనుగోలు చేయాలన్నా, ఇతర అవసరాలకు ఖర్చు చేయాలన్న సొంత డబ్బులను పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి. అధిక మొత్తంలో డబ్బులు అవసరమైతే ఇతర ప్రభుత్వాస్పత్రుల నుంచి డబ్బులను అప్పుగా తెచ్చుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు. అంతే కాకుండా ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఇప్పటి వరకు 900 కేసులు చేయగా, వాటి నుంచి ఆస్పత్రికి సుమారు రూ.1.20 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం ఆస్పత్రికి నిధులు మంజూరు చేయకపోతే ఎలా పనులు చేస్తామని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రికి నిధులు మంజూరు చేయకపోవడంతో నిర్వహణ కష్టమవుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆస్పత్రికి కేటాయించిన నిధులతోపాటు ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్టుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తక్షణమే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వైద్య అధికారులు కోరుతున్నారు.

ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా 900 కేసులు చేసినా... రావాల్సిన రూ.కోటి నిధులు మంజూరు చేయలేదు. ప్రస్తుతం వద పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మిగిలిన పడకలు ఎందుకు వినియోగంలోకి తీసుకు రావడం లేదని వామపక్షాలు, ప్రజా సంఘాలు, రోగులు ప్రశ్నిస్తున్నారు. ఆ దిశగా వైద్య ఉన్నతాధికారులు ఎందుకు చొరవ చూపడం లేదని రోగులు వాపోతున్నారు. కాగితాల్లో జిఒలు జారీ చేసి శేప్పటికైనా ప్రభుత్వ అధికారులు పాలకులు దృష్టి సారించి మరో వంద పడకలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రోగులు కోరుతున్నారు.

పరికరాలు తుస్

పలాస కిడ్నీ ఆస్పత్రిలో రోగులకు అద్భుతంగా సేవలు అందుతున్నాయి. ఆస్పత్రిలోని అరకొరగా పరికరాలతో రోగులకు సేవలు అందిస్తున్నారు. 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు 18,039 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. గత ఆరు నెలలు సమయంలో 13,050 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారుల లెక్కలు చెబుతున్నాయి. 2024లో 437 శాస్త్ర చికిత్సలు చేయగా, ఇటీవల ఆరు నెలల కాలంలో 344 శాస్త్ర చికిత్సలు నిర్వహించారు. అలాగే గతంలో ఇతర రోగులు 946 మంది రాగా, ఆరు నెలల సమయంలో 1027 మంది వచ్చారని వైద్యాధికారులు చెబుతున్నారు. ఇలా చూస్తే రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్న ఆ స్థాయిలో పరికరాలు సరఫరా చేయడం లేదనే వాదన వినిపిస్తోంది. పరికరాలు పూర్తి స్థాయిలో లేకపోవడంతో రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించలేక పోతున్నామని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరికరాలు అంతంతమాత్రమే ఉన్నా... రోగులకు తమ వంతుగా వైద్య సేవలు అందించడంలో వైద్యులు సఫలం అవుతున్నారు.

వేధిస్తున్న వైద్యులు, సిబ్బంది కొరత

కిడ్నీ ఆస్పత్రికి 87 జిఒ ప్రకారం 41 మంది రెగ్యులర్ బేసిక్ పోస్టులను నియమించాల్సి ఉండగా, 21 మంది మాత్రమే ఉండగా 102 జిఒ ప్రకారం కాంట్రాక్టు బేసిక్‌లో 153 పోస్టులను నియమించాల్సి ఉండగా, 111 మంది ఉన్నారు. నెఫ్రాలజీ ప్రొఫెసర్, నెఫ్రాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డెంటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్, యూరాలజీ ప్రొఫెసర్, యూరాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, బయో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్, మైక్రో బయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, పతాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి, క్యాజువాలిటీ మెడికల్ అధికారులు ఇలా 62 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆస్పత్రి ప్రారంభం చేసి సుమారు ఏడాదిన్నర కావస్తున్నా పూర్తి స్థాయిలో నియమించడంలో ప్రభుత్వం విఫలమైంది. పూర్తి స్థాయిలో డాక్టర్లు సిబ్బంది లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. పోస్టు భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసి అలా వదిలేయడం వల్లే ఇటువంటి పరిస్థితి నెలకొంది.

పది డయాలసిస్ యూనిట్లు వితరణ

కిడ్నీ ఆస్పత్రికి డయాలసిస్ యూనిట్లు ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో కిడ్నీ రోగులకు డయాలసిస్ చేసుకొనేందుకు అవకాశం లేకుండా పోయింది. కొంత మందికి మాత్రమే డయాలసిస్ చేసుకొనేందుకు అవకాశం ఉండడంతో మిగిలిన వారు శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రైవేటు, ప్రభుత్వాస్పత్రుల్లో డయాలసిస్ చేసుకుంటున్నారు. ఈ విషయం గమనించిన ఎమ్మెల్యే గౌతు శిరీష, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త, గౌతు శిరీష భర్త, గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల సంస్థ (గ్లో) కార్యదర్శి యార్లగడ్డ వెంకన్న చౌదరి తన సొంత నిధులతో డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. అనుకున్న మరుక్షణమే రెండు యూనిట్లు వితరణగా ఇచ్చారు. అంతేకాకుండా వెంకన్న చౌదరి ఆయిల్ కంపెనీలతో మాట్లాడి ఒప్పించి ఇండియన్ ఆయిల్ కంపెనీలు సౌజన్యంతో మూడు డయాలసిస్ యూనిట్లు ఉచితంగా అందజేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండరీకర్ మరో ఐదు యూనిట్లు ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. వీటి ద్వారా అత్యవసర పరిస్థితిలో కిడ్నీ రోగిలకు, అదనంగా వస్తున్న రోగులకు డయాలసిస్ చేస్తున్నామని కిడ్నీ ఆస్పత్రి వైద్యులు చెబుతున్నారు. ఆస్పత్రిలోని 20 డయాలసిస్ యూనిట్లు ఉన్నప్పటికీ నెఫ్రో ప్లస్ సంస్థ ఆధ్వర్యాన పేర్లు ఉన్నవారికే మాత్రమే డయాలసిస్ చేయడం జరుగుతుంది. 2023 నవంబరు నుంచి జూలై 2025 వరకు 25,828 మందికి డయాలసిస్ సేవలు అందించారు. ఆస్పత్రి నిర్వాహకులు 2024 మే నుంచి 2025 ఫిబ్రవరి వరకు 758 మందికి అద్దెకు తీసుకుని డయాలసిస్ చేయగా, కిడ్నీ ఆస్పత్రికి వితరణ ఇచ్చిన పది డయాలసిస్ యూనిట్లు ద్వారా మార్చి నుంచి జూలై వరకు అతి తక్కువ సమయంలో ఉచితంగా 664 మందికి డయాలసిస్ చేసినట్లు వైద్యులు చెబుతున్నారు. ఎమ్మెల్యే శిరీష, భర్త వెంకన్న చౌదరి చొరవతో కిడ్నీ రోగులకు అధికంగా సేవలు అందుతున్నాయి. అంతేకాకుండా వెంకన్న చౌదరి పుట్టిన రోజు సందర్భంగా ఆస్పత్రికి ఉచితంగా అంబులెన్స్ వితరణగా ఇచ్చారు.

కార్పొరేట్‌కు ధీటుగా...

కిడ్నీ ఆస్పత్రిని కార్పొరేట్ ధీటుగా అభివృద్ధి చేస్తున్నామని కిడ్నీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ తెలిపారు. ఆస్పత్రి ప్రారంభం నుంచి ఇప్పటి వరకు అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఆస్పత్రిలో ఇప్పటి వరకు ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా 900 కేసులు చేశామన్నారు. ఆస్పత్రి ప్రారంభం నుంచి 437 శాస్త్ర చికిత్సలు చేయగా, కేవలం ఆరు నెలలో 344 శాస్త్ర చికిత్సలు చేశాం. ఆరు నెలలో రోగుల సంఖ్య బాగా పెరిగిందన్నారు. ఆస్పత్రిలోని డాక్టర్లు, సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఆస్పత్రిలోమ మౌలిక సదుపాయాలు, డాక్టర్లు, సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్నవారితో మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా వారం రోజుల క్రితం రూ. 2 కోట్లు విలువ చేసే పరికరాలు ప్రారంభించామన్నారు. ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బంది కలిపి 62 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వాటిని భర్తీ చేసేందుకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ వేస్తున్నామని అన్నారు.

టిడిపి అభివృద్ధికి కృషి

నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌతు శివాజీలకు ఎంతో రుణపడి ఉంటాను. మండలంలో టిడిపి అభివృద్ధికి శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తా. కార్యకర్తలను అందర్నీ కలుపుకుంటూ, అందరి సూచనలు పాటిస్తూ ముందుకు సాగుతా.

- చిత్రాడ శేఖర్, టిడిపి సోంపేట మండల అధ్యక్షులు

ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తా

తాను చేసిన సేవలను గుర్తించి టిడిపి అప్పగించిన బాధ్యతను శత శాతం నిజాయితీతో నెరవేరుస్తా. ఆలయాల అభివృద్ధితోపాటు టిడిపి అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా.

**- బీన ఆనందరావు,
కోదండరామస్వామి ఆలయం
బోర్డు సభ్యులు, సోంపేట**

కష్టపడే వారికి గుర్తింపు

టిడిపి కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుంది అనడానికి, నాకు ఈ పదవి వరించడమే నిదర్శనం. కింది స్థాయిలో సైతం పనిచేసిన వారికి పార్టీలో ఆదరణ, గుర్తింపు తప్పక లభిస్తాయి. టిడిపి అభివృద్ధికి కృషి చేస్తా.

**- దున్న సోమశేఖరం,
టిడిపి బిసి సెల్ అధ్యక్షులు, సోంపేట**

45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

జి. రామారావు
వార్డెన్,
కంచిలి ప్రభుత్వ బాలురు వసతి గృహం
కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా

45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ.. ప్రతి అక్షరం - ప్రజల పక్షం నినాదంతో ముందుకు వెళ్తున్న ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్వరాజ్య లక్ష్మి భారత్ గ్యాస్
Gramin Vitrak Meliaputti
Bharatgas COOK FOOD. SERVE LOVE.
టెక్కలి రోడ్, మెళియాపుట్టి, శ్రీకాకుళం జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ.. ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ముందుకు వెళ్తున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నీలాపు ఉపేంద్ర
వార్డెన్, రాజపురం,
కవిటి మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం...
ప్రతి పదం - ప్రజా హితం...
ప్రతి నిత్యం - ప్రజా సంక్షేమం కోసం...
అక్షర సమరం సాగిస్తున్న "ప్రజాశక్తి"కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

లయన్ డా॥ తెప్పల కృష్ణమూర్తి, PMJF
లయన్స్ జిల్లా చైర్మన్ 316-ఎ,
విశ్రాంత సహాయ వె.బ.త సంక్షేమాధికారి,
వ్యవస్థాపక అధ్యక్షులు జనజాగృతి,
రచయిత, టి.వి, స్టేజ్, సినీ నటులు, పలు సాహితీ, సాంస్కృతిక సంస్థల సభ్యులు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా డాన్స్ అకాడమీ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థ. కూచిపూడి, భరతనాట్యం, జానపద గీతాలు ఒరియా, సంబల్పూరి నృత్యాలు నేర్పించబడును. కూచిపూడి సర్టిఫికెట్ కోర్స్, డిప్లమో కోర్సులో పరీక్ష రాయించబడును.
చిన్న గురుస్వామి, డ్యాన్స్ అకాడమి చైర్మన్.
శ్రీ వెంకటేశ్వర మ్యూజిక్ & డ్యాన్స్ అకాడమీ
కరణం వీధి, ఇచ్చాపురం, శ్రీకాకుళం జిల్లా

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

శంకర దాస్
ఉద్యానవన శాఖ అధికారి,
పలాస, మెళియాపుట్టి, మందస, వజ్రపుకొత్తూరు, నందిగాం, సంతబొమ్మాళి, టెక్కలి.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

రవ్వల దుర్యోధనరావు
కాంట్రాక్టర్, జలక లింగుపురం గ్రామం,
మెళియాపుట్టి మండలం.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ.. ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ముందుకు వెళ్తున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

యల్. వి. చలం
UTF జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్,
జిల్లా కన్జూమర్ క్లబ్ మాస్టర్ ట్రైనర్,
స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్
ZPH స్కూల్ కరజాడ, మెళియాపుట్టి మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అంటూ ప్రజల సమస్యలను పత్రికా ముఖంగా తెలియజేస్తూ... నేడు 45వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు...

డా॥ కుమార్ నాయిక్, MA., MA
వైస్ ప్రెసిడెంట్ ఎ.పి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పలాస యూనిట్,

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం...
ప్రతి పదం ప్రజా హితం...
ప్రతి నిత్యం ప్రజా సంక్షేమం కోసం...
అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ కె. మౌనిక
మెడికల్ ఆఫీసర్.
డా॥ కె. సంతోషిణి
మెడికల్ ఆఫీసర్.
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం - మందస

అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ.. ప్రతి అక్షరం - ప్రజల పక్షం నినాదంతో ముందుకు వెళ్తున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ టి. దుర్గా ప్రసాద్
హోమియో వైద్య నిపుణులు,
మంగళ వీధి, సోంపేట, ఫోన్: 9440168430


ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో
సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ..
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో
ముందుకు వెళ్తున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డాక్టర్ కె. సాయి
మెడికల్ ఆఫీసర్,
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
సిరిపురం, మందస మండలం.


ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో
సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ..
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో
ముందుకు వెళ్తున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మీ..
శ్రేయోభిలాషి
కాశీబుగ్గ

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో..
అభ్యుదయ భావాలతో
సామాజిక
చైతన్యాన్ని రగిలిస్తూ..
ప్రతి అక్షరం
ప్రజల పక్షం నినాదంతో
ముందుకు వెళ్తున్న
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కర్రి గోపయ్య
వైస్. ఎం.పి.పి
కవిటి మండలం

45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పేద, బడుగు, బలహీన వర్గాల
అభ్యున్నతికి పాటుపడుతున్న
ప్రజాశక్తి దినపత్రిక
45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ...
45th Years Anniversary Celebrating
గొడబ ప్రసాదరావు, ఎ.పి.ఎం
సెర్ప్ డి.ఆర్.డి.ఎ
వజ్రపుకొత్తూరు మండలం.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
ప్రజాశక్తి
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు,
బలహీన వర్గాల అభ్యున్నతికి
పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం
నినాదంతో 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
యలమంచి. నీలయ్య
ఎ.ఎం.సి మాజీ వైస్ చైర్మన్,
బైరిపురం, కవిటి మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 45
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం...
ప్రతి పదం ప్రజా హితం...
ప్రతి నిత్యం
ప్రజా సంక్షేమం కోసం...
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డా॥ మద్దెల సంపత్‌రావు
మెడికల్ ఆఫీసర్
డా॥ పి. దేవి
మెడికల్ ఆఫీసర్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెంకటాపురం, వజ్రపుకొత్తూరు మండలం.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో..
అభ్యుదయ భావాలతో
సామాజిక
చైతన్యాన్ని రగిలిస్తూ..
ప్రతి అక్షరం
ప్రజల పక్షం నినాదంతో
ముందుకు వెళ్తున్న
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
జె. ధర్మారావు
M.Sc (Botany), M.A (Politics),
M.A (English) M.A., M.Ed
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
ఆంగ్ల పాఠశాల సహాయకులు,
ZPH స్కూల్ , నడసంద్ర, మెళియాపుట్టి మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం
చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
PRAJASAKTI 45
ప్రజాశక్తి
బి. పాపారావు
తహశీల్దార్
కె. రాము
డిప్యూటీ తహశీల్దార్
వి.ఆర్.ఓ, సర్వేయర్‌లు మరియు సిబ్బంది
మెళియాపుట్టి మండలం

45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం"
అనే నినాదంతో ప్రజల పక్షాన నిలిచి
ప్రజా సమస్యలపై నిరంతరం
పోరాడుతున్న 'ప్రజాశక్తి'కు,
సిబ్బందికి, విలేకర్లకు
శుభాకాంక్షలు
PRAJASAKTI 45
ప్రజాశక్తి
పిట్టా మామయ్య
సర్పంచ్ ప్రతినిధి, మండపల్లి
గ్రామ పంచాయితీ, ఇచ్ఛాపురం మండలం.
పిట్టా శశిరేఖ
సర్పంచ్ మండపల్లి గ్రామ పంచాయితీ,
ఇచ్ఛాపురం మండలం.

అక్షర సత్యాలతో..
అభ్యుదయ భావాలతో
సామాజిక చైతన్యాన్ని
రగిలిస్తూ.. ప్రతి అక్షరం - ప్రజల
పక్షం నినాదంతో
ముందుకు వెళ్తున్న
ప్రజాశక్తి 45వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45th ANNIVERSARY
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
కె. వసంతకుమార్
ఎం.పి.డి.ఒ, పలాస మండలం
ఎం. వైకుంఠరావు
డిప్యూటీ ఎం.పి.డి.ఒ
ఎ. అనురాధ
ఎ.ఓ
కె. మన్మధరావు
సీనియర్ అసిస్టెంట్
ఎస్. ఉమ
జూనియర్ అసిస్టెంట్
ఎస్. ప్రసన్న
కంప్యూటర్ ఆపరేటర్
మండల ప్రజా పరిషత్ కార్యాలయం - పలాస

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 45
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం...
ప్రతి పదం ప్రజా హితం...
ప్రతి నిత్యం ప్రజా సంక్షేమం కోసం...
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డా॥ బి. సూర్య
సివిల్ అసిస్టెంట్ సర్జన్
మెడికల్ ఆఫీసర్.
డా॥ ఎం. పూర్ణ రవి చంద్ర
సివిల్ అసిస్టెంట్ సర్జన్
మెడికల్ ఆఫీసర్.
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం - బుడుంబో కాలనీ, మందస మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పదునైన పదాలతో నిరంతరం
ప్రజల పక్షాన వార్తలు రాస్తూ...
అంచెలంచెలుగా ఎదుగుతూ...
45వ సంవత్సరంలోకి
అడుగు పెడుతున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు
శుభాకాంక్షలు
బి. శేఖర్‌రావు
ఇ.ఇ.,
వంశధార ప్రాజెక్ట్
ప్రధాన కాలువ విభాగం,
టెక్కలి.
వి. సుధాకరరావు
డి.ఇ.ఇ.,
వంశధార ప్రాజెక్ట్
పలాస.
జెన్న మీనాక్షి
ఎ.ఇ.ఇ.,
వంశధార ప్రాజెక్ట్
కాశీబుగ్గ.
టి. రాజశేఖర్
ఎ.ఇ.ఇ.,
వంశధార ప్రాజెక్ట్
పలాస.

కొబ్బరి పరిశ్రమ వెలవెల

కొబ్బరి పుల్లలు సేకరిస్తున్న కూలీలు

- సంక్షోభంలో పుల్లల వ్యాపారం
- కంచిలిలో కనుమరుగవుతున్న బడ్డీలు
- 'ఉపాధి' పనులు కల్పించాలని వినతి

కంచిలి మండల కేంద్రంగా ఒకప్పుడు కళకళలాడిన కొబ్బరి పుల్లల పరిశ్రమ ఇప్పుడు వెలవెలబోతుంది. ఒకవైపు ఆధునికీకరణ, మరోవైపు ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతున్న కొబ్బరి అనుబంధ పరిశ్రమల వస్తువుల ప్రభావంతో కంచిలిలో కొబ్బరి పుల్లల వ్యాపారం పూర్తిగా దెబ్బతింది. దీంతో కొబ్బరి పుల్లల బడ్డీలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఆధారపడిన కార్మికులు రోడ్డున పడ్డారు. ప్రభుత్వం ఇటువంటి పనులకు ఉపాధి హామీ చట్టాన్ని అను సంధానం చేస్తే తమకు ఎంతో మేలు కలుగుతుందని కొబ్బరి కార్మికులు అంటున్నారు.

ప్రజాశక్తి- కంచిలి

కొబ్బరి పరిశ్రమకు ఉద్దానం పెట్టింది పేరు. ముఖ్యంగా కంచిలి కొబ్బరి మార్కెట్ నుంచి ఇతర రాష్ట్రాలు, ఇతర జిల్లాలకు కొబ్బరి కాయలను ఎగుమతి చేసేవారు. దీనికి అనుబంధంగా కొబ్బరి పీచు, పుల్లల వ్యాపారాన్ని నిర్వహించేవారు. దీంతో వందలాది బడ్డీలు రాత్రింబవళ్లు కార్మికులతో కళకళలాడేవి. సుమారు ఐదు దశాబ్దాల కిందట బయట రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాపార కుటుంబాలు ఇక్కడ స్థిర నివాసాలను ఏర్పాటు చేసుకుని కొబ్బరి మార్కెట్ నిర్వహించేవారు. వీరి ఆధీనంలోనే ఉద్దానం కొబ్బరి వ్యాపారమంతా జరుగుతుండేవి. కొబ్బరి కాయల విక్రయాలే కాకుండా కొబ్బరి అనుబంధ వస్తువుల ఎగుమతులను ప్రారంభించడంతో కార్మికులకు అదనపు ఉపాధి అవకాశాలు పెరిగాయి. ముఖ్యంగా యంత్రాలు అవసరం లేని, కొబ్బరి పుల్లల వ్యాపారం స్థానికంగా ఉన్న మహిళలు, వృద్ధులకు అదనపు ఆదాయాన్ని సమకూర్చింది. దీంతో వందలాది కుటుంబాలకు మేలు జరగడమే కాకుండా కొబ్బరి పుల్లల వ్యాపారం చేసే బడ్డీలు అధికమయ్యాయి. ఉద్దానంలో లభించే కొబ్బరి పుల్లలను 95 శాతం వరకు ఇళ్లల్లో శుభ్రపరిచే చీపుర్లగా ఉపయోగిస్తుంటారు. కొన్నిచోట్ల అంతిమ సంస్కారాలు నిర్వహించే సమయంలో పుష్పాలంకరణల్లో వినియోగిస్తుంటారు. దీంతో నిత్యం పదుల సంఖ్యలో లారీలతో కొబ్బరి పుల్లలను కంచిలి మార్కెట్ నుంచి ఇతర ప్రాంతాలకు పంపించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నెలకి ఒకటి, రెండు లారీల సరుకు పంపించడమే కష్టంగా మారిందని వ్యాపారులు చెబుతున్నారు.

ఇండోనేషియా దిగుమతుల ప్రభావం

హుదూద్, తిత్లీ తుపాన్ల తరువాత ఉద్దానం కొబ్బరి పంట తీరని నష్టాలకు గురైంది. తెగుళ్లు, చీడపీడల కారణంగా కొబ్బరి కాయల పరిమాణం తగ్గింది. కొబ్బరి చెట్ల కొమ్మలు పచ్చదనాన్ని కోల్పోయి, పుల్లల్లో సైతం నాణ్యత లోపించింది. ఈ ప్రభావం కొబ్బరి పుల్లల వ్యాపారంపై తీవ్రంగా పడింది. గోరుచుట్టుపై రోకలి పోటు చందంగా ఇండోనేషియా నుంచి దిగుమతి అవుతున్న కొబ్బరి కాయలు, పుల్లల కారణంగా ఇక్కడి మార్కెట్ నాశనమైంది. ఇండోనేషియా కొబ్బరి పుల్లలు నాణ్యతతో పాటు ధర తక్కువగా ఉండడంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు అటువైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో కంచిలి మార్కెట్ పూర్తిగా మసకబారింది.

అమ్మకానికి సిద్ధంగా ఉంచిన కొబ్బరి పుల్లలు

ధర ఉన్నా.. నాణ్యత లేమి

ఉద్దానం కొబ్బరి పుల్లలకు బహిరంగ మార్కెట్‌లో మంచి ధర ఉన్నప్పటికీ నాణ్యత లోపించడంతో వాటికి తగిన ఆదరణ లభించడం లేదు. గతంలో నాణ్యమైన పచ్చి కొబ్బరి పుల్లలను కిలో రూ.10 నుంచి రూ.15కు కొనుగోలు చేయగా, ప్రస్తుతం రూ.52 నుంచి రూ.55కు రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఎండిన కొబ్బరి పుల్లలైతే కిలో రూ.33 నుంచి రూ.35కు కొనుగోలు చేస్తున్నారు. అయితే, ప్రస్తుతం ధర ఉన్నా నాణ్యత లేకపోవడంతో పుల్లలు కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపడం లేదు. దీంతో కొబ్బరి పుల్లల బడ్డీలు మూతపడుతున్నాయి. గతంలో కంచిలి మండల కేంద్రంలోనే సుమారుగా 30 నుంచి 40 బడ్డీలు ఉండేవి. ప్రస్తుతం నాలుగైదు మాత్రమే ఉన్నాయి. కేవలం పుల్లల బడ్డీలు మూతపడటమే కాకుండా ఇళ్ల వద్ద కొబ్బరి పుల్లలు సేకరించే మహిళలు, వృద్ధులు సైతం అమ్మకాలు సాగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మధ్య, చిన్న కుటుంబాలు జీవనోపాధి కోసం బయట ప్రాంతాలకు వలస పోతున్నాయనీ పలువురు అభిప్రాయపడుతున్నారు.

అందని చేయూత

ఉద్దానంలో నాశనమైన కొబ్బరి పంట అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందిస్తున్నా అది ఇంకా పూర్తిస్థాయిలో అందడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం కొబ్బరి తోటల్లో కందకాల తవ్వకాలకు సంబంధించిన పనులను ప్రభుత్వం ఉపాధి హామీ అనుసంధానం చేయడంతో పెద్ద రైతులు మాత్రమే ప్రయోజనం పొందుతున్నారు. తోటల్లో కొబ్బరి కొమ్మలు కోయడం, కొమ్మల నుంచి పుల్లలు సేకరించడం, వాటిని ఎగుమతులకు సిద్ధం చేయడం వంటి పనులు చాలా కష్టంతో కూడుకున్నవి. రోజంతా పని చేసే కూలీలకు వేతనం సరిపగా లేకపోవడంతో ఈ పనులకు కూలీలు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ఇటువంటి పనులకు సైతం ఉపాధి హామీ అనుసం ధానం చేస్తే రైతులకు ఎంతో మేలు జరగడమే కాకుండా కొబ్బరి కార్మికులకు ఆదాయం పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అభివృద్ధికి నోచుకోని బారువ రైల్వేస్టేషన్

- రైళ్ల నిలుపుదలకు పోరాటాలు
- అభివృద్ధి చేస్తే 70 గ్రామాల ప్రజలకు ప్రయోజనం

అధ్వానంగా ఉన్న రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం

రాళ్లు తేలిన ప్లాట్‌ఫారం

ప్రజాశక్తి- సోంపేట

దశాబ్దాల చరిత్ర ఉన్న బారువ రైల్వేస్టేషన్ అభివృద్ధికి నోచుకోవడం లేదు. బ్రిటిష్ కాలంలోనే బారువ వాడరేవుకి వచ్చిపోయే వారితో ఎంతో రద్దీగా ఉండేది. పేరుకి ప్రాచీనమైన రైల్వేస్టేషన్ అయినా ఇక్కడ పాసెంజర్ రైలు సైతం పూర్తిస్థాయిలో నిలుపుదల చేయని దుస్థితి నెలకొంది. దీంతో ఈ స్టేషన్‌పై ఆధారపడిన పరిసర ప్రాంత ప్రజలంతా సుదూరంలోని సోంపేట, పలాస రైల్వే స్టేషన్లకు వెళ్తున్నారు. బారువ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తే... ఉద్దానం ప్రాంత ప్రజానీకానికి, ఈ ప్రాంత మత్స్యకారులకు ఎంతో మేలు చేకూరుతుంది.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

బారువలో రైల్వేస్టేషన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఎలా ఉందో, దశాబ్దాలు గడిచిన నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా రైల్వేస్టేషన్ మౌలిక వసతుల కల్పన సైతం దయనీయంగా మారింది. ఒకటి రెండు రైళ్లు తప్ప పాసింజర్ రైళ్లు సైతం పూర్తిస్థాయిలో నిలుపుదల కాకపోవడంతో ఈ స్టేషన్ వైపు చూసే నాథుడే కరువయ్యాడు. అయితే బారువ రైల్వేస్టేషన్‌కు ఆనుకొని కొర్లాం, పాలవలస, బారువ, బేసిరామచంద్రపురం, లక్కవరం, పలాసపురం, సుంకిడి, మాకన్నపురం ఇలా సుమారు 17 పంచాయతీల విస్తీర్ణంలోని ప్రజలకు సంబంధం ఉంది. ఈ ప్రాంతాల నుంచి నిత్యం విద్య, వైద్య అవసరాలకు విశాఖపట్నం, శ్రీకాకుళం, హైదరాబాద్, అలాగే ఉపాధి అవసరాల కోసం అహ్మదాబాద్, గుజరాత్, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాలకు వందలాది మంది ప్రయాణాలు చేస్తుంటారు. వీరంతా స్థానిక రైల్వేస్టేషన్లలో అవకాశం లేకపోవడంతో వీరంతా సుదూరంలోని పలాస, సోంపేట వెళ్లాల్సి వస్తుంది. దీంతో వ్యయ, ప్రయాసలు పడాల్సి వస్తుందని వారంతా ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.

సాధన కమిటీ పోరాటం

బారువ రైల్వేస్టేషన్‌లో పలు పాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల చేయాలని కోరుతూ నిలుపుదల సాధన కమిటీ పేరిట కొర్లాంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన పెద్దలు, యువకులు పోరాటం చేస్తున్నారు. కొర్లాం సర్పంచ్, జాగృతి సంస్థ అధ్యక్షుడు రాంబుడ్డి గణపతి, సంస్థ ప్రధాన కార్యదర్శి రత్నాల శ్రీనివాసరావులు ఈ సమస్యపై ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సహకారంతో న్యూఢిల్లీ వెళ్లి అక్కడ కేంద్ర రైల్వేశాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే స్థానిక టిడిపి నాయకుడు మడ్డు కుమార్, జెడ్ఆర్‌సిసి సభ్యులు శ్రీనివాస్, రంగా రౌలో, కట్ట సూర్యప్రకాష్‌లు భువనేశ్వర్ వెళ్లి అక్కడ రైల్వే డివిజన్ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సైతం అందించి తమ వంతు ప్రయత్నాలు చేశారు. కాగా, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ బారువ రైల్వే అభివృద్ధికి, పలు ఎక్స్‌ప్రెస్, పాసింజర్ల రైళ్ల నిలుపుదలకు కృషి చేస్తున్నారు.

బారువ రైల్వే స్టేషన్

ప్రయత్నాలు చేస్తున్నాం

బారువ రైల్వేస్టేషన్‌లో పలు రైలు నిలుపుదల చేయాలని సాధన కమిటీ పేరుతో పోరాటం చేస్తున్నాం. స్టేషన్ పరిసరాల్లోని సుమారు 60 గ్రామాల నుంచి యువకులంతా ఈ కమిటీలు సభ్యులుగా చేరి, ప్రయత్నిస్తున్నాం. స్టేషన్‌లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి, పలు రైళ్ల నిలుపుదల చేస్తే వందలాది గ్రామాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది.

– రామ్‌బుడ్డి గణపతి, కొర్లాం సర్పంచ్

వంశ'ధార' పారేనా?

వంశధార నది

- వంశధార - బాహుదా అనుసంధానంపై ఆరాటం
- ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ చొరవ
- ఆశగా ఎదురుచూస్తున్న ఉద్దానం

ప్రజాశక్తి- కవిటి

రాష్ట్రంలో వెనుకబడిన శ్రీకాకుళం. అందులో మరింత వెనుకబడిన ప్రాంతం ఇచ్ఛాపురం నియోజకవర్గం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,19,000. జిల్లా తలసరి ఆదాయం రూ.1,75,000. ఇచ్ఛాపురం నియోజకవర్గం తలసరి ఆదాయం రూ.40,000. ఈ గణాంకాలు చాలు జిల్లా పరిస్థితి అందులోనూ ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థితిగతులను తేటతెల్లం చేయడానికి. ఇటువంటి పరిస్థితుల్లో 80 శాతం వ్యవసాయ రంగంపైనే ఆధారపడిన ఇచ్ఛాపురం నియోజకవర్గం సాగుకు నికరజలాలు లేక బోరుమంటోంది. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పేదవాడి జీవన ప్రమాణాలు పెరగాలంటే వారి ఆర్థిక పరిపుష్టిత కలగాలని అంటున్నారే తప్పించి వారికి ఆర్థిక పరిపుష్టిత కల్పించే వ్యవసాయ రంగం, దానికి మూలాధారమైన నికర జలాలపై ఇంతవరకూ ఎవరూ దృష్టి పెట్టకపోవడం శోచనీయం. ప్రస్తుతం వంశధార సాధన కమిటీ పేరుతో స్థానికంగా సాగునీటి కోసం పోరాటం కొనసాగిస్తుంటే.. వంశధార బాహుదా నదుల అనుసంధానంపై దృష్టిసారించి నియోజకవర్గానికి సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటామని కూటమి ప్రభుత్వం చెప్పడం నియోజకవర్గ రైతాంగానికి ఊరట కలిగించే అంశం. అంతేకాకుండా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ దీనిపై ప్రత్యేక దృష్టిసారించారు. ఇటీవల కాలంలో సంబంధిత అధికారులతో వరుస సమావేశాలు ఏర్పాటు చేసి ఏవిధంగా చేస్తే వంశధార బాహుదా నదుల అనుసంధానం విషయంలో ముందుకు వెళ్లగలమనే అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. తదనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా తన ఢిల్లీ పర్యటనలో కూడా వంశధార బాహుదా నదుల అనుసంధానంపై కేంద్ర మంత్రులతో చర్చించి కార్యసాధనలో నిమగ్నమై ఉన్నారు.

రూ.63 లక్షలతో..

ఇక నియోజకవర్గంలో ఇరిగేషన్ పరిస్థితి పరిశీలిస్తే పరుగెత్తి పాలు తాగడం కంటే నిలబడి నీరు తాగడమే ఉత్తమం అన్న సూక్తిలా స్థానిక ఎమ్మెల్యే అశోక్ ముందుగా మైనర్ ఇరిగేషన్ పనులపై దృష్టి సారిస్తున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. అందులో భాగంగానే 2027 నాటికి సాగునీరు సవ్యంగా సాగేలా ప్రణాళికలో సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నో దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన సాగరాలు, కాలువలు, చెరువులు, గ్రోయిన్లు పక్కాగా శుభ్రం చేస్తున్నారు. అందులో మరీ ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది కేవలం కాలువలు, బట్లలో పూడికలు తీసివేసే కార్యక్రమం చేపట్టి పూర్తిస్థాయిలో వర్షాలు కురిస్తే కాలువలు కళకళలాడేలా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తంగా నియోజకవర్గంలో రూ.63 లక్షలతో బారువ గ్రోయిన్ బాగుచేయడం, ఊర చెరువు, పద్మపురం చెరువులు మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

ఆర్థిక సమస్యల నెపంతో...

నియోజకవర్గ సాగునీటి సమస్య తీర్చేందుకు, నదీ జలాల అనుసంధానానికి సుమారు రూ.10,700 కోట్లు ఖర్చవుతుందని ఓ అంచనా. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇది పెద్ద మొత్తమనే ఈ అంశాన్ని పక్కన పెట్టినట్టు అప్పటి పెద్దల మాట. అయితే సంక్షేమ పథకాల పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెట్టడం, అనవసరమైన ప్రచారాలకు వేలకోట్లు ఖర్చు పెడుతున్నప్పుడు ఒక ప్రాంతం ప్రాంతం జీవన ప్రమాణాలు పెంచేందుకు ఓ పది వేలు కోట్లు ఖర్చు పెట్టడం పెద్ద సమస్యా అన్నది స్థానిక రైతాంగం ప్రశ్న. ఇదే జరిగి నియోజకవర్గానికి సాగునీరు అందితే కొన్ని వేల కుటుంబాలు జీవనోపాధి పొంది వలసలు నివారించడమే కాకుండా వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు కూడా అవకాశం ఉంటుంది. ఐతే ఇటీవల ఇచ్ఛాపురంలో జరిగిన అధికారుల సమీక్షలో మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అటువంటి ఆలోచనలో ఉందని వంశధార సాధన కమిటీకి తెలియజేయడం శుభపరిణామమనే చెప్పాలి.

గొలుసుకట్టుగా..

మరోవైపు సుంకిలి సాగరం - గోవిందసాగరం గొలుసుకట్టు సాగరాలు కోసం ఇప్పటికే ప్రైవేట్ ఏజెన్సీతో ఎమ్మెల్యే అశోక్ మాట్లాడారు. వీటి పరిధిలో సుమారు 4 వేలు ఆయకట్టు భూములు ఉన్నాయి. దీనికోసం డిపిఆర్ తయారు చేయడానికి రూ.10 లక్షలు మంజూరు చేసి సర్వే కూడా చేశారు. ఈ డిపిఆర్‌ను ప్రభుత్వం దృష్టిలో తీసుకెళ్లి పనులు ప్రారంభించేలా ఎమ్మెల్యే అశోక్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక గంగాసాగరం ఆయకట్టు పరిధిలో సుమారు 1500 ఎకరాలు భూమి సాగులో ఉంది. దీనికోసం మూడు షట్టర్లకు రూ.10 లక్షలు కేటాయించారు. ఇవి పూర్తయితే కంచిలి మండలం సాగు సస్యశ్యామలమే.

గతం పరిశీలిస్తే..

2017లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హిరమండలం రిజర్వాయరు నుంచి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు హైలెవెల్ కెనాల్ ప్రపోజల్ రూపొందించారు. దానికోసం టెండర్లు కూడా పూర్తి చేశారు. ఆ తర్వాత 2019లో ప్రభుత్వం మారిపోవడం కొత్త ప్రభుత్వం కొన్ని సాంకేతిక కారణాలతో దాన్ని రద్దు చేయడం నియోజకవర్గం రైతాంగానికి శాపంగా మారింది. అయితే 2024 ఎన్నికల సమయంలో నియోజకర్గానికి వచ్చిన నారా లోకేష్, ఎన్నికల అనంతరం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు స్థానిక ఎమ్మెల్యేతో పాటు వంశధార సాధన కమిటీ కలిసి నియోజకవర్గ రైతాంగ సమస్యలను, సాగునీటి ఆవశ్యకతను వివరించింది. దీనికి వారు స్పందిస్తూ నదీ జలాల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

నేరేడు సమస్య కొలిక్కి వస్తేనే..

మరోవైపు నేరేడు సమస్య ఎప్పటినుంచో వేధిస్తోంది. వాస్తవానికి నేరేడు బ్యారేజీ సామర్థ్యం 150 టిఎంసిలు. అందులో నేరేడు నుంచి గొట్టా బ్యారేజ్ తీసుకుంటున్న నీరు 20 టిఎంసిలు మాత్రమే. నేరేడు నుంచి లెఫ్ట్ కెనాల్ లక్షల 48 వేల ఎకరాలకు, రైట్ కెనాల్ 86వేల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. కానీ, నియోజక వర్గం వరకు సాగునీరు అందించేందుకు ఒడిశా ప్రభుత్వంతో చర్చలు జరపాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అక్కడ బిజెపి ప్రభుత్వమే ఉండడం, ఇక్కడ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఇరు ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగితే మరో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఒక అడుగు ముందుకు పడినట్టే.

అందరూ కలసికట్టుగా పనిచేస్తే...

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ వంశధార బాహుదా నదుల అనుసంధానంపై పూర్తిస్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతుండటం హర్షణీయం. అందులో భాగంగానే ముందుగా స్థానికంగా ఉన్న గ్రోయన్లు, చెరువులు మరమ్మతులు చేసి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుంటున్నారు. ఇక వంశధార బాహుదా నదుల అనుసంధానం జరుగుతుందా అంటే ప్రయత్నిస్తే తప్పకుండా ఏదోఒక రోజు జరుగుతుంది. ఈ బృహత్ కార్యక్రమానికి అందరి సహకారం కావాలి. దానికి ఒడిశా ప్రభుత్వం చేపట్టిన గంగాధర్ మెహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉదాహరణ. హీరాకుడ్ రిజర్వాయరు నుంచి కేవలం రూ.2 వేల కోట్లతో 3 వేల కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ ద్వారా సాగునీరు అందించే ప్రక్రియ కేవలం మూడేళ్లలో ఒడిశా ప్రభుత్వం చేసి చూపించింది. కాబట్టి రాజు తలచుకుంటే దెబ్బలకి కొదవా? అన్నట్టు మనసుండాలే కానీ మార్గాలు అనేకం.

– డాక్టర్ ప్రధాన శివాజీ, వంశధార బాహుదా సాధనా కమిటీ కన్వీనర్

తేలుకుంచిలో ఫెలికాన్ పక్షుల కిలకిలలు

విదేశీ విడిది పక్షులు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని తెలుకుంచిలో ఏటా క్రమం తప్పకుండా వస్తున్న విదేశీ విహంగులు ఈసారీ గ్రామానికి వచ్చాయి. ఫెలికాన్ పక్షుల కిలకిలలతో సందడిగా మారింది. ఈ పక్షులు రాకతో గ్రామానికి ఎంతో మేలు చేస్తాయని భావిస్తారు. దశాబ్దాలుగా ఏటా జూలై, ఆగస్టు నెలల్లో క్రమం తప్పకుండా వస్తాయి. ఈ పక్షుల రక్షణ కోసం గ్రామస్తులు ఎంతో శ్రద్ధగా భద్రత కల్పిస్తారు. వేటగాళ్ల నుంచి రక్షణ గ్రామస్తులే కల్పిస్తున్నారు. కొత్తగా వచ్చిన ఈ పక్షులు జోలికి ఎవ్వరు రాకుండా గ్రామం గట్టి కట్టుబాట్లు ఏర్పాటు చేసింది. దీంతో సమీప గ్రామస్తులు కూడా ఇక్కడ విడిది చేస్తున్న విదేశ పక్షులు జోలికి రారు. గ్రామంలోని చెట్లపై గుడులు కట్టుకొని సంతానం ఉత్పత్తి చేసుకొని డిసెంబరు నెల నాటికి తిరిగి వెళ్లిపోతాయి. చెట్లపై గుడులు ఇటీవల వీచిన పెద్దా గాలివాన్లకు కుప్పకూలి పిల్ల పక్షులు రక్షణ లేకుండాపోయింది. అటవీ శాఖ ఉన్నతాధికారులు ఏటా రావడం పక్షులతో ఫొటోస్ తీసుకోవడం గ్రామస్తులతో మాట్లాడి తిరిగి వెళ్లిపోతారు కానీ, గ్రామానికి వస్తున్న విదేశ వలస పక్షులు రక్షణకు గట్టి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది. గతంలో అప్పటి ఎమ్మెల్యే అశోక్ చొరవతో రక్షణ వలలు ఏర్పాటు చేశారు. ఆ వలలు చిన్నవి కావడంతో అనుకుంత ప్రయోజనం లేకుండాపోయింది. ప్రభుత్వ పరంగా పక్షుల రక్షణ కోసం చర్యలు తీసుకోకపోయిన గ్రామస్తులు మాత్రం ఈ పక్షులు రాకను ఎంతో మేలు చేస్తాయని భావిస్తారు. పంటలు సుభిక్షంగా పండుతుందని గట్టి నమ్మకం పెట్టుకున్నారు. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేస్తామని పాలకులు హామీలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం జరగడం లేదు. ఈ సారి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రక్షణ చర్యలు చేపట్టాలి

ఏటా క్రమం తప్పకుండా తమ గ్రామానికే వస్తుంటాయి. వీటిని చూసేందుకు పర్యటకులు వస్తుండడంతో సందడిగా ఉంటుంది. ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే సమయంలో పక్షులు నెలరాలుతున్నాయి. ఉన్నత అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలి.

- మెరుగు సూర్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు

రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన ముళ్లపొదలు

మూసుకుపోతున్న దారులు

ప్రజాశక్తి - కవిటి

జంగిల్ క్లియరెన్స్ లేకపోవడంతో మండలంలోని చాలా గ్రామాలకు వెళ్లే రహదారులు మూసుకుపోతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు, చెట్లు, తుప్పలు రోడ్లపైకి వచ్చి వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. కవిటి చింతామణి ఆలయం పక్క నుంచి మత్స్యకార గ్రామాలకు వెళ్లే రహదారికి ఇరువైపులా పొదలు పేరుకుపోయి రోడ్లు కుదించుకుపోతున్నాయి. దీంతో కొత్తపాలెం, ఇద్దివానిపాలెం, బట్టివానిపాలెం, పెద్ద కర్రివానిపాలెం, చిన్న కర్రికర్రివానిపాలెం గ్రామస్తులు నిత్యం అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా రోడ్డుపై మధ్య మధ్యలో గోతులు వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. దీంతో మత్స్యకారులు మండల కేంద్రానికి రావడానికి అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, నిత్యం కవిటిలో కార్యకలాపాలు నిర్వహించే మత్స్యకార గ్రామస్తులకు ఎదురుగా వాహనాలు వస్తున్న సమయంలో పక్కకు తప్పుకునే అవకాశం కూడా లేకుండాపోతోంది. దీంతో ఇటీవల కాలంలో పలు ప్రమాదాలు కూడా సంభవించినట్టు మత్స్యకారులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టి రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...
బిడ్డికి కాంతారావు
బి.సి హాస్టల్ వార్డెన్, ఇచ్ఛాపురం.

45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...
బృందావన్ దొళాయి
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా), శ్రీకాకుళం జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
కె. జాంబవతి, APM
సెర్ప్, DRDA, పలాస మండలం.

45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజానీకానికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శుభాకాంక్షలు
కదంబల సుజాత-పైడిరాజు
ఎం.పి.టి.సి సభ్యులు, జాడుపల్లి, మెళియాపుట్టి మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ.. ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అధ్యాపకులే పూర్తిస్థాయిలో యాజమాన్యంగా బాధ్యత వహిస్తూ.. నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ
SUNRISE Group
కళ్యాణి జూనియర్ కాలేజ్
(ఇంటర్మీడియట్ బోర్డ్ ఆంధ్రప్రదేశ్ వారిచే గుర్తింపు పొందిన సంస్థ-01319)
కవిటి కొత్తూరు మెయిన్ రోడ్, కవిటి, ఫోన్ 9849241675, 9000681665

ట్యాంకరు వద్ద నీటి కోసం మహిళల పాట్లు

'పుర'లో సమస్యల కొలువు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి చెప్పుకో దగ్గ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. కేవలం రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తప్ప మిగతా ఎక్కడి వేసిన గొంగలి అక్కడే సందడిగా ఉంది. మున్సిపాలిటీగా ఆవిర్భవించి మూడు దశాబ్దాలు పూర్తయినా ఇంకా ఒకటి, రెండు, మూడు వార్డు ప్రజలకు తాగునీరు అందడం లేదు. రెండు దఫాలు మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా పి.రాజ్యలక్ష్మి బాధ్యతలు చేపట్టి ఇప్పటి వరకు తొమ్మిదేళ్లు పూర్తవుతుంది. పుర ప్రజలు కోరిక మేరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు కూడా సాధ్యం కాలేదు. మోడల్ మార్కెట్ అన్నారు లేదు. పురుషోత్తంపురం మూడో వార్డులో ఇప్పటికీ తాగునీటి కష్టాలు కొనసాగుతున్నాయి. అసంపూర్తిగా నిర్మాణం చేసిన మున్సిపల్ కళ్యాణ మండపం గాలికి వదిలేశారు. ఎంతో సమర్ధవంతంగా పాలన సాగిస్తుందనుకున్న ఇచ్ఛాపురం వాసులకు నిరాశ కలిగించింది. మున్సిపాటిలీలో వైసిసి వార్డుల్లో కూడా చెప్పుకో దగ్గ అభివృద్ధి పనులు చేపట్టలేదని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఒక దశలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో చిన్న చిన్న పనులు చేయడానికి కాంట్రాక్టర్లు కూడా ముందుకు రాని పరిస్థితి. ఇంకా మున్సిపాలిటీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు.

అలంకారప్రాయంగా ఉన్న కళ్యాణ మండపం

PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025 ప్రజాశక్తి
ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మీ...
శ్రేయోభిలాషి
మెళియాపుట్టి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం ప్రజల పక్షం" అనే నినాదంతోప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న 'ప్రజాశక్తి'కు, సిబ్బందికి, విలేకర్లకు శుభాకాంక్షలు
డా|| కె. వాహిని ప్రియాంక, మెడికల్ ఆఫీసర్
డా|| వినయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్
ఎస్. సన్యాసిరాజు, యం.పి.హెచ్.ఈ.ఓ
బి.తేజ్యం, హెచ్.ఎస్.ఎఫ్
ఎం. సుబ్రహ్మణ్యం, ఫార్మసిస్ట్
ఎస్. కృపా, స్టాఫ్ నర్స్
ఎం. శాంత శిరీష, స్టాఫ్ నర్స్
ఎం. వెంకటేశ్వరమ్మ, ఎ.ఎన్.ఎం
సి.హెచ్ అమనమ్మ, ఎ.ఎన్.ఎం, పాతటెక్కలి
కె క్రిష్ణవేణి, ఎ.ఎన్.ఎం, కె.ఆర్. పేట
కె. హైమావతి, ఎ.ఎన్.ఎం, సైనురు.
సి.హెచ్. లక్ష్మి, ఎ.ఎన్.ఎం, అమలపాడు
టి. ఎర్రన్న, యం.పి.హెచ్.ఎ.(యం)
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం - గోవిందపురం, వజ్రపుకొత్తూరు

శ్రీ చాపర మాధవరావు ఎడ్యుకేషనల్ సొసైటీ
సాయి వినీత్ విద్యా సంస్థలు
(Recognised by Govt. of A.P).
DAY & RESIDENTIAL
పూండి, పి.యం.పురం రోడ్, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా
స్కూల్ 9294949991
జూనియర్ కాలేజ్ 929494999
డిగ్రీ కాలేజ్ 9294949995
DIET
ప్రతి అక్షరం ప్రజల పక్షం... ప్రతి పదం ప్రజా హితం... ప్రతి నిత్యం ప్రజా సంక్షేమం కోసం... అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా|| చాపర కోదండరావు
డా|| లీల
డా|| చాపర సాయి వినీత్
డా|| పూజిత దేవి
ప్రిన్సిపాల్: అన్నెపు కైలాసరావు, MS.c.,B.Ed
అడ్మిషన్లు జరుగుచున్నవి త్వరపడండి.
08945 - 247666

అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ.. ప్రతి అక్షరం - ప్రజల పక్షం నినాదంతో ముందుకు వెళ్తున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45th ANNIVERSARY
ఎం. శాంత కుమారి
గ్రేడ్ -1 ఈ.ఒ, మేజర్ పంచాయితీ, సోంపేట.
పంచాయితీ సిబ్బంది మరియు గ్రామ సచివాలయం - 1,2,3 సోంపేట

అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ.. ప్రతి అక్షరం - ప్రజల పక్షం నినాదంతో ముందుకు వెళ్తున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45th ANNIVERSARY
తమలపూడి శ్రీనివాసరెడ్డి
S.P.V గ్రూప్ చైర్మన్, కాశీబుగ్గ.
శ్రీ ప్రసన్న విఘ్నేశ్వర స్టోన్ క్రషర్ - కాశీబుగ్గ

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాల్లో రూ.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. ఈ మేరకు 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఎన్నో ఏళ్లుగా తాగునీటి సమస్య వేధిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవతో మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కరించామని తెలిపారు. రూ.80 లక్షల వ్యయంతో దత్తాత్రేయ ఆశ్రమం రోడ్డు, పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కాశీబుగ్గ చాకలి చెరువు వరకు సిసి రోడ్డు, ఆంధ్ర బ్యాంకు, ఎంపిడిఒ కార్యాలయం రోడ్లు సిసి రోడ్లను నిర్మించామన్నారు. రూ.1.45 కోట్ల వ్యయంతో పెసరపాడు, అంతరకుడ్డ గ్రామీణ ప్రాంతాలకు తారురోడ్డు వేశామన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ నుంచి పలాస ఇందిరా గాంధీ జంక్షన్ వరకు రెండువైపులా మురుగు కాలువలతో పాటు తారు రోడ్డు నిర్మించామని చెప్పారు. కెటి రోడ్డుకు ఇరువైపులా రూ.కోటితో 72 విద్యుత్ స్తంభాలు, 18 ట్రాన్స్‌ఫార్మర్లు మార్చామని అన్నారు. 27 వార్డు పరిధిలో సీతమ్మ తల్లి అమ్మ ఆలయం వరకు సిసి రోడ్డు వేశామన్నారు. భద్రమ్మ పార్కును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పురుషోత్తపురం, ఉదయపురం, సూదికొండ తదితరు ప్రాంతాల్లోని శ్మశాన వాటికలకు రూ.45 లక్షలతో రక్షణ గోడ నిర్మించామన్నారు. సూదికొండ అడవి కొత్తూరు శివాజీ నగర్ శారద నగర్ రాత్రి నగర్ అన్నపూర్ణ ఆశ్రమం, నరసపురం కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయాల్సి ఉందన్నారు. తాను నాలుగేళ్లలో మున్సిపాలిటీలో అభివద్ధి పనులు చేపట్టి కొంత మేర రూపురేఖలు మార్చడం తనకు ఎంతో ఆనందం కలిగించిందన్నారు.



ప్లాస్టిక్ తాళ్లతో ఉపాధి

- సిమెంట్ సంచుల నుంచి ప్లాస్టిక్ వస్తువుల తయారీ
- పర్యావరణానికి మేలు చేస్తున్న ఆముదాలపుట్టుగ వాసులు
- ప్రభుత్వం చేయూత అందిస్తే మరింత అభివృద్ధి

ప్రజాశక్తి- కంచిలి

కాలుష్యానికి ముఖ్య కారణంగా నిలుస్తున్న ప్లాస్టిక్ నుంచి పర్యావరణాన్ని తమ చేతల ద్వారా కాపాడడమే కాకుండా ప్లాస్టిక్ సిమెంట్ సంచులను వస్తువులుగా మలచి పునర్వినియోగం చేస్తూ ఉపాధి అవకాశాలను పెంచుకుంటున్నారు కంచిలి మండలంలోని పెద్దఆముదాలపుట్టుగ, చిన్న ఆముదాలపుట్టుగ, కొన్నాయిపుట్టుగ, కొక్కిలిపుట్టుగ, తలతంపర గ్రామస్తులు. కొబ్బరి పీచుతో తయారు చేసే వస్తువులకు ప్రత్యామ్నాయంగా సిమెంటు సంచి దారాల నుంచి వస్తువులను తయారు చేస్తూ ప్రత్యామ్నాయకుడేట పరిశ్రమను ఏర్పాటు చేసుకున్న శ్రామిక కుటుంబాలపై ప్రత్యేక కథనం...

కంచిలి మండలంలోని పెద్దఆముదాలపుట్టుగకు చెందిన భగవాన్ సాహూ, జగన్నాథ సాహు, మురళీ సాహు, గుణ సాహు కుటుంబాలకు చెందిన వారు 30 ఏళ్ల క్రితం ఈ ప్రాంతంలో సిమెంట్ సంచుల నుంచి దారాలు సేకరించారు. ఆ దారాలతో వ్యవసాయ అనుబంధ వస్తువులను తయారు చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం ఆముదాలపుట్టుగ, చిన్నఆముదాలపుట్టుగ, కొన్నాయిపుట్టుగ, కొక్కిలి పుట్టుగ, తలతంపర ఐదు గ్రామాల ప్రజలకు ఈ ప్లాస్టిక్ దారాలతో చేసిన వస్తువుల ఉపాధి మార్గంగా మారింది. సుమారు 60 నుంచి 70 కుటుంబాలు ఈ పనిని చేస్తూ ఉపాధి పొందుతున్నాయి. సోంపేట, ఇచ్ఛాపురం, పలాస వంటి పట్టణాల్లో భవన నిర్మాణాల వద్దకు వెళ్లి సిమెంటు సంచులను కొనుగోలు చేస్తుంటారు. ఒక్కో సంచికి రూ.రెండు నుంచి రూ.మూడు వరకు చెల్లిస్తారు. ఇలా తెచ్చిన సిమెంట్ సంచులను నీటిలో కడిగి వాటి నుంచి దారాలను సేకరిస్తారు. ఇలా సంచుల నుంచి దారాలు సేకరించడానికి ఒక్కో సిమెంట్ సంచికి రూపాయి ఇస్తుంటారు. ఈ గ్రామాల్లోని ఇళ్ల వద్ద ఉన్న మహిళలు, వృద్ధులు ఇలా సిమెంట్ సంచుల నుంచి దారాలు సేకరిస్తూ ఆదాయాన్ని పొందుతున్నారు. రోజుకు ఇంట్లో పనులు చేసుకుంటూ రూ.150 నుంచి రూ.200 వరకు ఆదాయం పొందుతుంటారు. ప్రభుత్వం చేయూత అందిస్తే ఈ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందడమే కాకుండా ఎన్నో కుటుంబాలకు ఉపాధి అందిస్తుందని వారు కోరుతున్నారు.

దారాల నుంచి తాళ్లను నేస్తున్న దంపతులు

చెరువులో సంచులను శుభ్రం చేస్తున్న మహిళలు

వారాంతపు సంతలో విక్రయిస్తున్న వస్తువులు

కొబ్బరి ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా

ఉద్దానం ప్రాంతం అంటే కొబ్బరి పంటతో పాటు కొబ్బరి పీచుతో తయారు చేసిన అనుబంధ వస్తువులే గుర్తుకొస్తాయి. ఇక్కడ రైతు కుటుంబాల్లో, గ్రామాల్లో ఎక్కువ మంది ఇళ్లల్లోనూ, వ్యవసాయంలో ఉపయోగించే కందాళ్లు, ఉట్టి, ఇతర వస్తువులు కొబ్బరి పీచుతోనే తయారు చేస్తుంటారు. ఇటీవల కొబ్బరి దిగుబడులు తగ్గడం, ఆ వస్తువులు అధిక ధరలకు చేరుకోవడంతో ప్రత్యామ్నాయంగా ప్లాస్టిక్ తాడులను ఉపయోగిస్తున్నారు. ఇక్కడ తయారైన ప్లాస్టిక్ తాళ్లు, ఇతర వస్తువులను ఒడిశా, అహ్మదాబాద్, కోల్‌కత్తా వంటి సుదూర ప్రాంతాలకు సైతం విక్రయిస్తున్నారు. అలాగే వారాంతపు సంతల్లోను, గ్రామాల్లోను ఈ వస్తువులకు ఎక్కువ గిరాకీ ఉంటుంది.

తమ వద్ద ఉన్న కొద్దిపాటి డబ్బులతో సిమెంట్ సంచులను కొనుగోలు చేసి వాటి నుంచి దారాలు సేకరించి కుటుంబ సభ్యులతో కలిసి తాళ్లను తయారు చేసుకుంటూ జీవనం పొందుతున్నారు. ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు అందిస్తే పెట్టుబడులు పెట్టి చిన్న యంత్రాలను కొనుగోలు చేసుకుని వాటి సాయంతో ఎక్కువ మొత్తంలో వస్తువులను తయారు చేసుకోవడమే కాకుండా తమ ఆదాయాన్ని జీవన ప్రమాణాలను పెంచుకొని అవకాశం ఉందని గ్రామాల్లోని శ్రామికులు చెబుతున్నారు. ప్రభుత్వం తమ కుటీర పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

దారాలు సేకరిస్తున్న వృద్ధురాలు

వందేళ్ల నాటి ఆదివారం సంత

- ల్యాండ్ మార్కుగా ప్రసిద్ధి
- ఉద్దానం ప్రజలకు ఎంతో ప్రత్యేకం
- సుదూర ప్రాంతాల నుంచి వర్తకుల రాక

ప్రజాశక్తి- కంచిలి

ప్రస్తుతం ఒక్క ఫోన్ కాల్ చేస్తే అవసరమైన గుండు సూది నుంచి ఇంటికి కావాల్సిన నిత్యావసరాలు, మందులు, సేవలు సైతం అందుబాటులోకి వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వారానికి ఒక రోజు నిర్వహించే సంతలు ఇంకా తమ ఉనికిని చాటు కుంటునే ఉన్నాయి. నాటి గ్రామీణ వాతావరణాన్ని నేటి తరానికి కళ్లముందుంచుతున్నాయి. అటువంటి వారాంతపు సంత కంచిలి మండలం మకరాంపురం సమీపంలోనీ జాతీయ రహదారికి ఆనుకుని ఆదివారం నిర్వహించే సంత. ఈ ఆదివారం సంతకు ఉద్దానం ప్రాంతంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. సుమారుగా వందేళ్ల చరిత్ర ఉన్న ఆదివారం సంత విశేషాలపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం.

కంచిలి మండలం మకరాంపురం సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ప్రతి ఆదివారమూ సంత నిర్వహిస్తుంటారు. సుమారుగా వందేళ్లుగా ఈ సంత ఇక్కడే కొనసాగుతుండడం విశేషం. ఉద్దానంలోని కవిటి, కంచిలి మండలాలతోపాటు పక్కనే ఉన్న సోంపేట, కంచిలి మండలానికి ఆనుకొని ఉన్న ఒడిశా రాష్ట్రంలోని గ్రామాలతో కలిపి ఇంచుమించుగా 70 గ్రామాల ప్రజలు తమకు కావాల్సిన నిత్యావసరాల కోసం ఈ సంతపై ఆధార పడుతుంటారు. శనివారం రాత్రి నుంచి సంతలో వ్యాపారాలు చేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి వర్తకులు వచ్చి దుకాణాలను ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. ఇళ్లల్లో ఉపయోగించే సాధారణ గుండుసూది నుంచి అన్ని రకాల ఆహార పదార్థాలు, అలంకరణ వస్తువులు, రైతులకు ఉపయోగపడే వ్యవసాయ సాగు వస్తువులు ఈ సంతలో లభిస్తాయి. ముఖ్యంగా ఉద్దానం ప్రాంతంలో లభించే కొబ్బరికాయలు, కొబ్బరి ఉత్పత్తులు అధిక స్థాయిలో విక్రయిస్తుంటారు. పాడి రైతులకు అవసరమైన తవుడు, కొబ్బరి పీచుతో తయారు చేసిన తాళ్లు, కన్నెలు, కందాలు ఇతర వ్యవసాయ సాగు ఉత్పత్తులు విక్రయిస్తుంటారు. రైతులు తాము పండించిన పంటలను ఈ సంతలో విక్రయించి ఇంటి నిర్వహణకు అవసరమైన నిత్యవసర సరుకులను కొనుగోలు చేస్తుంటారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది కుటుంబాలకు ఈ సంత ఆదాయాలను సమకూర్చుతోంది. రవాణా ఇతర మార్గాల ద్వారా కూడా ఎంతోమందికి ఉపాధి అందిస్తోంది. ఈ ఆదివారం సంతలో సరుకులు విక్రయించేందుకు సోంపేట, పలాస ప్రాంతాల నుంచి కాక సుదూరంలోని ఒడిశా నుంచి సైతం వ్యాపారులు ప్రతివారమూ వస్తుంటారు. గతంలో ఈ వ్యాపారులంతా ఎడ్ల బళ్లపై ముందు రోజే ఈ సంతకు సరుకులను చేరవేసేవారు. కార్యక్రమంలో రవాణా, ఆటోలు, ఇతర వాహనాల ద్వారా సరుకులను తెస్తున్నారు. తమ తాత, తండ్రుల కాలం నుంచే ఈ సంతలో సరుకులు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నామని, ఇప్పటికీ ఇక్కడ వ్యాపారాలు చేస్తున్న యువకులు చెబుతుంటారు. ప్రస్తుతం ఆన్‌లైన్ సేవల పేరిట ఇంటింటికి సరుకులు, ఇతర వస్తువులు తెచ్చే వ్యాపారం జోరుగా సాగుతుంది. కానీ, వారానికి ఒకరోజు నిర్వహించే ఆదివారం సంతలో క్రయవిక్రయాలు తగ్గడం లేదంటే ఈ సంతకు ఉండే ప్రాధాన్యత అర్థమవుతుంది.

విక్రయాల్లో ఆహార పదార్థాలదే అగ్రస్థానం

ఆదివారం సంతలో చేపట్టే అమ్మకాలు, కొనుగోళ్లలో ఆహార పదార్థాలదే అగ్రస్థానం. ముఖ్యంగా నిత్యావసరాలు కిరాణాతో పాటు ఇళ్లల్లో ఉపయోగించే గృహోపకరణలు ఎక్కువగా లభిస్తాయి. అలాగే రైతులు పండించే కూరగాయలతో పాటు చేతితో చేసే వస్తువులు దొరుకుతాయి. రైతులకు సాగులో ఉపయోగపడే వ్యవసాయ పనిముట్లు కూడా లభిస్తాయి. గతంలో సాంప్రదాయ వస్తువుల విక్రయాలకు పరిమితమైన వ్యాపారులు ప్రస్తుతం ఎలక్ట్రానిక్ గూడ్స్, బ్యాటరీ వస్తువులు సైతం సంతలో విక్రయిస్తుండడం విశేషం. ప్రసిద్ధ బ్రాండ్ కంపెనీలకు చెందిన జీన్స్ షర్ట్స్, ప్యాంట్లు ఇతర వస్తువుల సైతం సంతలో విక్రయిస్తున్నారు.

రద్దీగా మకరంపురం సంత

ల్యాండ్ మార్కుగా ప్రఖ్యాతి

గతంలో శ్రీకాకుళం వైపు నుంచి ఒడిశా వైపు వెళ్లే ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలకు ఇక్కడ ఉన్న ఆదివారం సంత ప్రసిద్ధి చెందిన ల్యాండ్ మార్క్ అయింది. ఉద్దానం వెళ్లాలంటే ఇక్కడ దిగాలని చెప్పేవారు. ఇప్పటికీ శ్రీకాకుళం జిల్లాలో, ఇతర ప్రాంతాల్లో ఆదివారం సంతకు మంచి గుర్తింపు ఉంది.

చేయూత అందిస్తే మరింత అభివృద్ధి

సుదీర్ చరిత్ర ఉన్న ఆదివారం సంత అభివృద్ధికి ప్రభుత్వం చేయుట అందిస్తే మరింత అభివృద్ధి సాధించడమే కాకుండా వందలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఎండ వర్షాలను ఉంచి రక్షణ పొందుతూ వ్యాపారం చేసుకునేందుకు వ్యాపారస్తులకు శాశ్వత దుకాణాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. షెడ్డులు నిర్మించి తోడ్పాటు అందిస్తే వ్యాపారులకే కాకుండా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని పలువురు చెబుతున్నారు. అలాగే సంతకు వచ్చే వందలాది మంది వినియోగదారులకు సామూహిక మరుగుడొడ్లు, తాగునీటి కల్పన చేయాలని పలువురు కోరుతున్నారు.

అరటి గెలల వ్యాపారానికి చిరునామా

వారానికి ఒకసారి జరిగే ఆదివారం సంతలో అన్ని రకాల ఆహార పదార్థాల వస్తువులు, ఇతర రకాల సామగ్రి లభిస్తుంది. కానీ, అరటి గెలల వ్యాపారానికి మాత్రం ప్రత్యేక కేంద్రంగా మారింది. ఈ ప్రాంతంలో లభించే కొబ్బరి ఇతర ప్రాంతాలకు ఇక్కడ నుండే ఎగుమతులు అవుతుంటాయి. అయితే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి రోజూ ఇక్కడికి అరటి గెలలు లారీల్లో వస్తుంటాయి. ఇక్కడి గిడ్డంగుల్లో నిల్వ చేసి ఆదివారం పెద్ద మొత్తంలో విక్రయాలు జరుపుతుంటారు.

కట్టిపడేసే శిల్పకళకు ప్రతిరూపం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

భారత దేశంలో ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో మెళియాపుట్టి మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఒకటి. 1840లో ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి మహారాజు వీరేంద్ర ప్రతాపరుద్రుడు తన భార్య విష్ణుప్రియ కోరిక మేరకు ఈ ఆలయాన్ని నిర్మించారు. గర్భాలయంలో కంచుతో తయారు చేయబడిన విగ్రహాలను రాధాగోవిందుడు, చెలికత్తె లలితాంబలుగా యాత్రికులు కొలుస్తారు. పర్లాకిమిడికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మహేంద్ర తనయ నది తీరాన మెళియాపుట్టిలో ఈ ఆలయ నిర్మాణాన్ని నిర్మించారు. మహారాణి తల్లిదండ్రులు పసుపు, కుంకుమలు నిమ్మిత్తం ఇచ్చిన ఆభరణాలతో పాటు అప్పట్లో రూ.లక్ష వెచ్చించి ఆమె పేరున ఈ ఆలయాన్ని నిర్మించారు. గర్భగుడిలో ప్రతిష్టించిన మూలవిరాట్ విగ్రహాలను బృందావనం నుంచి తప్పించినట్లు ప్రచారంలో ఉంది. కానీ, ఆ విగ్రహాలు ప్రస్తుతం దొంగిలించ బడ్డాయి.

ఆలయం నిర్మించారు ఇలా...

అప్పటిలో ఒడిశా బరంపురానికి చెందిన మతర అనే గ్రామంలోని శిల్పులతో సుమారు 15 ఏళ్ల పాటు ఆలయ నిర్మాణ ప్రక్రియను కొనసాగించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ ఆలయ నిర్మాణం భారతదేశంలోనే ఒక చెప్పుకోదగ్గ నిర్మించే తీరుగా వీరేంద్ర ప్రతాప రుద్రుడు నిర్మించాడని చెప్పుకోవచ్చు. ఆలయాన్ని పూర్తిగా రాతితో నిర్మించారు. తుమ్మ బంకను కలిపి ఏనుగులతో తొక్కించిన మిశ్రమం తయారు చేసి ఆ మిశ్రమాన్ని ఆలయ తయారీకి ఉపయోగించడం వల్ల మరింత శోభ సంతరించుకుంది. విశిష్ట శిల్పకళా నైపుణ్యంతో నిర్మించిన పురాతనమైన ఈ ఆలయం ప్రస్తుతం సరైన ఆదరణ లేక వెలవెలబోతోందనే చెప్పవచ్చు. అలాగే ఆలయ ద్వారంలోని తలుపులు, ఆలయానికి చుట్టుపక్కల ఉన్న భవనాలకు వేయడానికి తలుపుల కోసం మైసూరు నుంచి కర్ర చెక్కలను తెప్పించారు. వందలాది మంది విశ్వబ్రాహ్మణులు ఆరేళ్లపాటు తలుపులను తయారు చేసినట్లు తెలుస్తోంది. ఆలయ చుట్టుపక్కల ఉన్న భవనాలు శిథిలావస్థకు చేరుకుంది. పర్లాకిమిడికి చెందిన యాత్రికుడు ఇటీవల ఆలయంపైన ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి రంగవల్లికలను అద్దారు. ఏదేమైనా రంగవల్లులతో ఆలయాన్ని సింగారించటంతో మరింత శోభ సంతరించుకుందనే చెప్పాలి. అయినా చుట్టు పక్కల ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉండడంతో అభివృద్ధి చేయాల్సింది చాలా ఉందని ప్రజలు కోరుతున్నారు.

ఆలయ నిర్వహణ ఇలా..

పర్లాకిమిడి రాజవంశస్థులకు రెండో ఎస్టేట్‌గా ఉన్న మెళియాపుట్టిలో 50 గ్రామాల నుంచి వచ్చే ఫలసాయాన్ని ఆలయ సన్నిధిలోని 30 గదుల్లో నిల్వచేసి అప్పట్లో పనిచేసే 42 మంది అర్చకులు 25 మంది పనివారలకు జీతాలు చెల్లించే వారు. స్వామి వారికి నిత్య ధూప, దీప నైవేద్యాలకు సామంతులకు చెల్లింపులు ఇక్కడ నుంచే జరిపేవారు. ధాన్యపు కారాగారాలతో పాటు గోశాలలో స్వామి వారికి నిత్య పుష్పాలంకరణ నిమిత్తం సంపంగి తోట లు, జామ, మామిడి తోటలు వివిధ రకాల పళ్ల తోటలు ఏర్పాటు చేశారు. వీటితో నిత్యం అంగరంగ వైభవంగా కార్యక్రమాలు చేసేవారు. నేడు ఒక్క అర్చకుడు మాత్రమే పూజలు నిర్వహిస్తున్నారు. సొరంగ మార్గం కూడా తవ్వారు. మెళియాపుట్టి ఆలయం నుంచి పర్లాకిమిడి బృందావన్ ప్యాలెస్‌గా పిలువబడే పర్లాకిమిడి రాజుల ఉద్యానవనానికి స్వరంగ మార్గం కూడా ఉండేదని, ఇక్కడి నుంచి బంగారు నాణేలు మెళియాపుట్టిలో పండే ఫలసాయం ఇతర వస్తువులు ఆ సొరంగ మార్గం ద్వారా పర్లాకిమిడి రాజుగారి కోటకు చేరవేసినట్లుగా పలువురు చెబుతున్నారు. ఇప్పటికీ ఆ సొరంగ మార్గం ఉన్నట్లుగా చెబుతున్నారు.

వేణుగోపాలస్వామి ఆలయం

(ఇన్‌సెట్‌లో) వేణుగోపాలస్వామి విగ్రహం

ఏటా ఘనంగా డోలోత్సవాలు

స్వామివారి డోలోత్సవాలు యేటా ఘనంగా జరుపుకునేవారు. ఇందులో ముఖ్యమైనది మఫూ కార్యక్రమం డోలోత్సవాలు ప్రారంభమయ్యే ముందు రోజు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వామివారిని మెళియాపుట్టి పురవీధుల్లో ఊరేగించారు. గ్రామ శివార్లలో పెద్ద మంట వేసి పూజా కార్యక్రమాలు చేపడతారు. ఈ కార్యక్రమానికి రాజ వంశస్థులు హాజరయ్యేవారు. ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. ఏటా మార్చి నెలలో ఈ డోలోత్సవాలు చేస్తున్నారు.

ఇటీవల కొన్ని తెలుగు, ఒరియా చలన చిత్రాలను కూడా ఈ ఆలయంలో చిత్రించారు. ఇదే ఆలయం మాదిరిగా నిర్మాణం చేపట్టాలని కొంతమంది కలకత్తా నుంచి వచ్చి ఫొటోల సేకరించారు. ఏదేమైనా దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు ఆలయ అభివృద్ధికి తోడ్పడి, ఆలయం పూర్తిగా శిథిలం కాకముందే అభివృద్ధి పనులు చేయించాలని మండల వాసులు పలువురు కోరుతున్నారు.

రాజుల కాలం నాటి ‘మంజూష’

శ్రీనివాస మహారాజు కోట

● చెక్కు చెదరని ఆనవాళ్లు ● అభివృద్ధి చేస్తే పర్యాటక కేంద్రమే

ప్రజాశక్తి - మందస

నాటి కళింగసీమలోని మందస సంస్థానానికి చరిత్రలో సముచితస్థానం ఉందని గత వైభవ చిహ్నాలు చాటి చెబుతున్నాయి. ఒరియా గ్రంథాల్లో ‘మంజూష’గా పేర్కొన్న నేటి మందస ఎన్నో విశిష్టతలకు నెలవని చారిత్రక ఆధారాలు రుజువు చేస్తున్నాయి. వాసుదేవుడు కొలువున్న ఈ ప్రాంతంలో 10వ శతాబ్దం నుంచే వైష్ణవ మత ప్రచారం జరిగినట్లు తెలుస్తోంది.

మందస సంస్థానానికి తూర్పున తర్లా, పర్లాకిమిడి సంస్థానాలు, పశ్చిమాన మమేంద్రగిరులు, బుడారిసింగి సంస్థానాలుండేవి. 40కిలోమీటర్లు విస్తీర్ణమున్న ఈ సంస్థానానికి దక్షిణాభిముఖంగా సునాముది సాగునీటి ఛానళ్లు ఉన్నాయి. వీటికి ఆనుకొని మహేంద్ర తనయ నది ప్రవహిస్తోంది. పంజాబ్‌కు చెందిన వామన్‌సింగ్ అనే రాజు కళింగ రాజ్యంలో మహేంద్ర గిరిపై ఉన్న గోకర్ణేశ్వరుని పూజించేందుకు ఈ ప్రాంతానికి వచ్చారు. 1206లో వామన్‌సింగ్ మందస సంస్థానాన్ని పాలించారు. 1206 నుంచి 1930 వరకూ మంజూష సంస్థానాన్ని 48మంది సంస్థానాధీవులు పాలించి చరిత్రకెక్కారు. 1710లో దామోదర చంపత్‌దేవ్ హయాంలో ‘మంజూష’ పట్టణం రూపుదిద్దుకుంది. ఆయన నేతృత్వంలోనే మందస కోటను నిర్మించారు. 1779-1822 కాలంలో లక్ష్మణరాజ మణిరాజుదేవ మందస గోపాలసాగరం వద్ద వాసుదేవుని ఆలయాన్ని నిర్మించారు. అనంతరం 1890లో వాసుదేవ రాజమణి రాజదేవ్ 1914లో సింహాసనాన్ని అధిష్టించి మందసలో సంస్కృత పాఠశాల నెలకొల్పారు. మల్ల విద్యా విశారద బిరుదాంకితుడైన రాజదేశ్ వేటలో నేర్పరి. 1930లో ఆయన మరణానంతరం దత్తపుత్రుడు జగన్నాథ రాజమణి రాజదేవ్ జమీందారీ విధానం రద్దయ్యే వరకూ పాలన కొనసాగించారు.

చెరగని ఆనవాళ్లు

10వ శతాబ్దం నుంచి 19వ శతాబ్ధం వరకూ వైష్ణవ మత ప్రచారం చారిత్రక గ్రంథాల ద్వారా తెలుస్తోంది. మందస, కిల్లోయి, సింగుపురం, రట్టి, బుడారిసింగి ప్రాంతాల్లో వైష్ణవ మతాన్ని విస్తరింపజేసేందుకు జమీందారులు, ఆలయాలు, మఠాలు నిర్మించారు. 18, 19 శతాబ్ధాల్లో కోటలు, గుళ్ల కట్టించినప్పుడు గోపాలసాగరం, దామోదరసాగరం, సంకుజోడు, జెన్నా చెరువు వంటి పెద్ద చెరువులను తవ్వించారు. 1982 నాటికి 22 వైష్ణవ ఆలయాలకు, మఠాలకు 2,025 ఎకరాల పంట భూముల్ని దానం చేశారు. రాజులు, రాజ్యాలు అంతరించిపోయినా వాటి ఆనవాళ్లు నేటికీ మిగిలే ఉన్నాయి.

అభివృద్ధి చేస్తే పర్యాటక కేంద్రంగా..

శతాబ్ధాల కాలం నుంచి చరిత్రకు ఆనవాళ్లుగా మిగిలిన మందస రాజుల కోట, గోపాల సాగరం, రాజుగారి కోనేరు, వాసుదేవుని ఆలయం తదితర వాటిని అభివృద్ధి చేసినట్లయితే పర్యాటక కేంద్రంగా మందస పట్టణం అభివృద్ధి రూపుదిద్దుకుంటుంది. ఇటీవల కాలంలో ఆనవాళ్లలో ఒక్కటైన వాసుదేవుని ఆలయం అభివృద్ధి పనులను తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యాన చిన్నజీయర్ స్వామి చేపట్టారు. దీంతో శిథిలావస్థలోని వాసుదేవుని ఆలయానికి మరమ్మతులు చేపట్టి పూర్వ వైభవానికి తీసుకువచ్చారు. గతంలో మరుగునపడిన ఈ ఆలయాన్ని లక్షలాది మంది యాత్రికులు ఏటా సందర్శిస్తుంటారు. ఈ సందర్శన నిమిత్తం రాజుకోటను, రాజుగారి కోనేరును, గోపాలసాగరాన్ని సందర్శించి ఎంతో ముగ్ధులవుతుంటారు. వాసుదేవుని ఆలయంతోపాటు మిగిలిన చరిత్ర ఆనవాళ్ళ కూడా అభివృద్ధి చేసినట్లయితే మందస పట్టణం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడమే కాకుండా ప్రభుత్వానికి మంచి ఆదాయం సమకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రాజుకోటకు మరమ్మతులు చేపట్టాలని, కోనేరు, సాగరాన్ని అభివృద్ధి చేయాలని యాత్రికులు, స్థానికులు కోరుతున్నారు.

వర్షాకాలంలో జరభద్రం

● నాటు వైద్యంతో కాలయాపన చేయొద్దు
● పిహెచ్‌సిల్లో అందుబాటులో అన్ని రకాల మందులు

ప్రజాశక్తి– వజ్రపుకొత్తూరు

వర్షా కాలంలో పాముల బెడద చాలా ఎక్కువగా ఉంటుంది. వాతావరణం చల్లగా ఉండే సమయాల్లో తమ ఆవాసాల్లోకి నీరు చేరడంతో అవి బయటకు వచ్చి వేరే అవసాలు కోసం వెదుకుతాయి. ఆహారం కోసం పొలాల్లో, తోటల్లో, చెరువులు కాలవ గట్లపైన పాముల సంచారం ఎక్కువుగా ఉంటుంది. ప్రస్తుతం వర్షాలు కురవడం వల్ల రైతులు తమ పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో అప్రమత్తంగా లేనివారు పాముకాటుకు గురయ్యే అవకాశం ఉంది. గ్రామాల్లో పాముకాటుకు గురైన పలువురు నాటు వైద్యులను ఆశ్రయించడం ప్రాథమిక చికిత్సపై అవగాహన లేకపోవడం సకాలంలో సరైన వైద్యం అందక చాలా మంది ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. కొంతమంది సరైన సమయానికి వైద్యం అందడంతో ప్రాణాలు దక్కించుకుంటుంటున్నారు. అందుకే విషసర్పాలతో తస్మాత్ జాగ్రత్తగానే ఉండాలి. జిల్లాలో అన్ని వైద్య కేంద్రాల్లో పాము కాటుకు వ్యాక్సిన్ ఉన్నట్లు వైద్యాధికారులు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు విష సర్పాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతున్నారు. పల్లె ప్రజలు పొలాల్లో తిరుగాడుతుంటారు. పాములు పొలం గట్లు, పొదల్లో, గృహ పరిసరాలలో నివాసం ఉండడం వల్ల కాటుకు గురై అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇంటి పరిసరాల్లో అపరిశుభ్రత ఉండటంతో విషసర్పాలకు ఆవాసంగా మారే అవకాశం ఉంటుంది. కట్లపాము, నాగుపాము, తాచుపాము, సముద్ర సర్పం, రక్తపింజలి, తేళ్ల, జర్రెలు వంటివి ప్రమాదకరమైనవి. పాముకాటుకు గురైన వారు మంత్రగాళ్లను, నాటు వైద్యులను నమ్మి కాలయాపన చేయకుండా బాధితులను వెంటనే ప్రభుత్వాస్పత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందించాలి. లేనిపక్షంలో విషప్రభావంతో ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుంది. ఇటీవల పొల్లాడకు చెందిన గోనప సోమేశ్వేరరావు, ఉద్దనాం గోపినాథపురానికి చెందిన కె.సింహాద్రమ్మ, డబ్బలపాడుకు జె.మోహనరావు పాముకాటుకు గురయ్యారు. వీరికి గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సకాలంలో వైద్యం అందించడం తో ప్రాణాలతో బయట పడ్డారు. మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో పెద్ద ఆస్పత్రికి తరలించారు.

అందుబాటులో మందులు

పాము కాటు విరుగుడుకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో యాంటీవీనం వంటి మందులు అందుబాటులో ఉన్నాయి. పాము కాటుకు గురైన బాధితులను సకాలంలో ఆస్పత్రికి తీసుకురావాలి నాగుపాము కాటు వేసిన 15 నిమిషాల్లో శరీరానికి ఎక్కుతుంది, రక్తపింజర కాటు వేసిన రెండు గంటల తర్వాత విషం ఎక్కుతుంది. జెర్రిపోతు నీటి కట్టు పాములు కాటేసిన విషం ఉండదు. అయితే కాటేసిన చోటా చికిత్స చేయడానికి ఆస్పత్రికి తీసుకురావాలి. పాములు అనేక రకాలుగా ఉంటాయి. పాము కాటు వేసినప్పుడు ఆందోళనకు గురికాకుండా దగ్గరలో ఉన్న ఆస్పత్రికి ఏమీ తాగకుండా, తినకుండా తీసుకురావాలి.

- వాహిని ప్రియాంక,
వైద్యాధికారి, గోవిందపురం పిహెచ్‌సి

డివిజన్‌లో 542 'సూర్యఘర్' ఏర్పాటు

విద్యుత్ శాఖ ఇఇ యజ్ఞేశ్వరరావు

పలాస : పలాస డివిజన్ పరిధిలో 542 సూర్య ఘర్ కనెక్షన్లు ఇచ్చామని, మరో 64 వివిధ స్థాయిల్లో పనులు చేపడుతున్నామని విద్యుత్‌శాఖ ఇఇ జి.యజ్ఞేశ్వరరావు అన్నారు. 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ కిలో వాట్స్ రూ.30 వేలు, రెండు కిలో వాట్స్ రూ.60 వేలు, మూడు, అంతకు మించి కిలో వాట్స్‌కు రూ. 78 వేలు ప్రభుత్వం రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. 90 శాతం బ్యాంకులు రుణాలు కూడా మంజూరు చేస్తారన్నారు. వినియోగదారులు సూర్యఘర్ ద్వారా వచ్చిన విద్యుత్‌ను వినియోగించి మిగిలిన యూనిట్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. యూనిట్ రూ.2.09 వినియోగదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. ఒక కిలో వాట్స్‌కు వంద చదరపు అడుగులు స్థలం అవసరమని, అదీ డాబా ఇళ్ల పైన ఉండాలని అన్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





ఊరంతా సేంద్రీయ వ్యవసాయం

కూరగాయల పంటలకు నీటిని అందిస్తున్న రైతు

- కూరగాయల సాగుపై బలియాపుట్టుగ రైతుల దృష్టి
- ప్రభుత్వ తోడ్పాటు అందిస్తే మరింత అభివృద్ధి

ప్రజాశక్తి- కంచిలి

ప్రస్తుతం ధాన్యం, కూరగాయలు అన్నింటిని పండించేందుకు రసాయన ఎరువులు వినియోగిస్తున్న విషయం తెలిసిందే. ఇవి మన ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావం చూపుతాయని తెలిసినా వీటి నుంచి బయట పడలేక పోతున్నాం. దీనికి భిన్నంగా ఎటువంటి రసాయన పదార్థాలు, ఎరువులు ఉపయోగించకుండా, పూర్తిగా సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలను సాగుచేస్తూ, సమీప గ్రామాల్లో వాటిని విక్రయిస్తూ తమ జీవనం సాగిస్తున్నారు కంచిలి మండలంలోని బలియా పుట్టుగ వాసులు. ప్రజల ఆరోగ్యానికే తమ ప్రాధాన్యత అంటున్న ఈ గ్రామస్తులు పండించే పంటలకు ఉద్దానం గ్రామాలతో పాటు పక్కనే ఉన్న సోంపేట, పలాస వంటి పట్టణాల్లో కూడా మంచి డిమాండ్ ఉంటోంది. వ్యవసాయం వ్యాపారం అయిపోయి అధిక లాభాలే లక్ష్యంగా మారిన నేటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పూర్తిగా సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్న బలియాపుట్టుగ వాసులను పలువురు అభినందిస్తున్నారు.

కాయగూరలే సాగే జీవనాధారం

మండల కేంద్రం కంచిలి గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామం బలియాపుట్టుగ. ఇక్కడ సుమారు 100 వరకు కుటుంబాలున్నాయి. మొత్తం 300 మంది కిపైగా జనాభా ఉన్న ఈ గ్రామంలో ఎక్కువ మంది వ్యవసాయ పనులు చేసుకుంటూనే జీవనం సాగిస్తున్నారు.

వీరిలో చదువుకున్న యువతీ, యువకులు అధిక సంఖ్యలోనే ఉన్నారు. ఈ గ్రామంలో సామంత సామాజిక తరగతి పెద్ద సంఖ్యలో ఉండగా, కుటుంబం లోని చిన్నా, పెద్దా అందరూ కలిసి వ్యవసాయ పనులు చేస్తుంటారు. గ్రామ సమీపంలోని నేలను చదును చేసి, వాటిలో టమాటా, వంకాయలు, బెండ, బీర, దొండకాయ, ఆనప కాయ, దోసకాయ, కాకర కాయ, ముల్లంగి, క్యాబేజీ, మునగ వంటి కాయగూరలతో పాటు కందమూలం, కర్ర పెండలం, మిరపకాయలు, గోంగూర, రాగి వంటి పంటలను పండిస్తుంటారు. అలాగే బంతిపూలు, కనకాంబరాలు వంటి పూలనూ అధికంగా పండిస్తున్నారు. గ్రామంలోని ఎక్కువ కటుంబాలు కూరగాయల పంటలపైనే ఆధార పడడం గమనార్హం. గ్రామంలో ఇంటిల్లిపాదీ పంటల సాగుపై దృష్టిసారిస్తే ఇటీవల కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడంతో చాలా మంది మిలిటరీ, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నారు. ఇప్పటికీ చదువు కుంటున్న యువతీ, యువకులు సైతం వ్యవసాయ సాగులో తమ తల్లిదండ్రులకు చేదోడుగా నిలుస్తున్నారు.

సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్న బీర పంట

రసాయన ఎరువుల వాడకానికి ససేమిరా

కంచిలి, సోంపేట మండలాల్లో కాయగూరలు పేరుచెబితే బలియా పుట్టుగ గ్రామమే గుర్తుకు వస్తుంది. అంతగా ఈ గ్రామంలో పండించే కాయ గూరలకు పరిసర ప్రాంతాల్లో గుర్తింపు లభించింది. ఈ గ్రామస్తులు తాము పండించిన కూరగాయలను అటు ఆదివారం, మంగళవారం సంతలతో పాటు పరిసర గ్రామాల్లో తిరిగి విక్రయిస్తుంటారు. ముఖ్యంగా సోంపేట పట్టణానికి వేకువజామున కాయగూరలను పట్టుకుని విక్రయాలు జరుపుతుంటారు. సోంపేట కాయగూరల మార్కెట్లో బలియాపుట్టుగ గ్రామస్తులు పండించిన పంటలదే సింహభాగం. అధిక దిగుబడులు చేతికి రావడం కోసం వివిధ ప్రాంతాల్లో రైతులు రసాయన ఎరువులను ఎక్కువగా వాడుతుంటారు. దీనికి భిన్నంగా ఈ గ్రామస్తులు సేంద్రియ పద్ధతిలోనే ఇప్పటికీ సాగు చేస్తున్నారు. దీనిలో కష్టానికి తగ్గ ఫలితం రాకపోయినా రసాయనాల వైపు దృష్టి పెట్టేది లేదని తేల్చి చెబుతున్నారు. తాము పూర్వీకుల నుంచి వినియోగిస్తున్న కషాయాలు, ద్రవ జీవామృతాలు, కుళ్లిన గత్తం (పశువుల పేడ, కుళ్లిన ఆకులు ఇతర సేంద్రియ పదార్థాలు) నేటికీ వినియోగిస్తున్నారు. ప్రతిఒక్కరూ తమ పంటలకు అవసరమైన కషాయాలను తయారు చేసుకుని, వాటినే ఉపయోగిస్తుంటారు. దిగుబడులు తక్కువగా వచ్చినా, నాణ్యమైన కాయగూరలు పండిస్తున్నారు. సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేయడంలో ఊరంతా ఒకే మాటపై ఏళ్ల తరబడి నిలబడటం విశేషంగా చెప్పవచ్చు.

ప్రభుత్వ సాయం అందిస్తే మరింత అభివృద్ధి

గ్రామంలోని చదువుకున్న యువకులు సైతం కాయగూరల సాగులో తమ తల్లిదండ్రులకు సాయంగా పనులు చేస్తున్నారు. ఉదయం నుంచి కుటుంబమంతా పొలంలో కష్టపడితే తప్ప తమ జీవనం సాగడం లేదని, ప్రభుత్వం చేయూత అందిస్తే, జీవనం మెరుగుపడుతుందని వారంతా కోరుతున్నారు. గ్రామంలో ఉన్న వారంతా మధ్యతరగతి, సామాన్య తరగతికి చెందినవారే. కొద్దిమంది బోర్లు వేసుకుని, పంటలు పండిస్తుంటే, ఎక్కువ మంది గ్రామంలోని బావి నుంచి నీటిని తోడుకుని సాగు చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వ సాయం అందడం లేదని, సబ్సిడీపై బోరు, పైపులు, ఇతర సదుపాయాలను కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు. సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం, దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్థికస్తోమత లేక ఇంటి వద్దనే తమ పిల్లలు కష్టపడాల్సి వస్తోందని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శిథిల భవనాలతో భయం

- ముళ్లపొదల మధ్య నూతన భవనం
- కొద్దిపాటి నిధులు విదిల్చితే వినియోగంలోకి...

శిథిలావస్థలో ఉన్న ఎంపిడిఒ కార్యాలయం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

తహశీల్దార్, వెలుగు, మండల పరిషత్, పశువైద్యాధికారి కార్యాలయాలు ఈ పేర్లు వినేందుకు గొప్పగా ఉన్న భవనాలు మాత్రం శిథిలమైపోయాయి. రోజూ అక్కడ ఎంపిడిఒ నుంచి అటెండర్ వరకు భయంతో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. తహశీల్దార్ కార్యాలయం చుట్టూ పాముల పుట్టలు పైకి లేస్తున్నాయి. గోడలు, ప్రధాన పిల్లర్లు సైతం పెచ్చులూడిపోగా కింద పడుతున్న శ్లాబ్ శిథిలాలు భయం గొలుపుతున్నాయి. భవనాలకు వాడిన ఇనుము తుప్పు పట్టిపోగా. నాణ్యత లేని కిటికీలు, తలుపులు చెదలు పట్టి ఊడిపోయాయి. గతి లేక అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. సర్వసభ్య సమావేశం నిర్వహించే గది కూడా శిథిలావస్థకు చేరింది. మొత్తం భవనమే పనికిరాకుండా పోయింది. తహశీల్దార్, మండల పరిషత్ నిధులు ఉన్నా కనీసం రంగులు వేయని దుస్థితి ఉంది. ఎనిమిదేళ్ల కిందట నిర్మించిన వెలుగు కార్యాలయం, ఎన్ఆర్‌జిఎస్ భవనం ఫ్లోర్ టైల్స్ శిథిలం కాగా, కిటికీలు, తలుపులు చెదలు పట్టి పాడైయ్యాయి. భవనాలు శ్లాబ్, గోడలు బీటలు వారి వర్షం వస్తే చాలు కారిపోయి విధులు నిర్వహించలేని దుస్థితి ఉంది. ఎంపిడిఒ కార్యాలయంలోనైతే ఏకంగా మెట్లు ఎక్కే మార్గానికి అడ్డు గోడ కట్టి నడవకుండా మూసేశారు.

ఏడేళ్లుగా నిర్మాణంలో..

కాగా, శిథిలమైన ఎంపిడిఒ భవనానికి పక్కనే ఎనిమిదేళ్ల కిందట కొత్త భవనం నిర్మించారు. నిధులు కొరత, ఇసుక, ఇనుము, సిమెంట్ ఇతర ముడి సరుకుల ధరలు పెరగడం, అంచనా వ్యయం మారకపోవడంతో భవనం పనులు బాలారిష్టాలు దాటలేదు. 2017లో రూ.1.20 కోట్లతో పనులు ప్రారంభించగా టెండర్ లేటు కావడంతో అప్పటి టిడిపి ప్రభుత్వంలో బిల్లులు మంజూరు కాలేదు. అనంతరం వైసిపి ప్రభుత్వంలో పెండింగ్ ఉన్న రూ.43 లక్షల వరకు బిల్లుచెల్లించినా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగలేదు. దీంతో పాటు మంజూరు చేసిన పలాస, టెక్కలి, మందస, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలు సర్వాంగ సుందరంగా పూర్తయి వినియోగంలో ఉన్నాయి. ప్రస్తుతం అర్థంతరంగా ఆగిపోయిన నూతన భవనం ముళ్ల పొదల మధ్య పాడుబడిన భవనంలా దర్శనమిస్తోంది. కొద్దిపాటి నిధులు విదిల్చితే భవనం పూర్తి అయ్యేందుకు అవకాశం ఉంటుంది. కూటమి ప్రభుత్వ నేతలు దృష్టి సారించి వజ్రపుకొత్తూరు మండల పరిషత్ పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

లోపల ఉండాలంటే భయం

తహశీల్దార్ కార్యాలయం లోపలికి వెళ్లాలంటే భయం వేస్తుంది. పూర్తిగా శిథిలమైంది. ఆరలు ఉండే గదిలో తలుపులు పూర్తిగా చెదలు పటాయి. అప్పుడప్పుడూ పాములు సైతం కనిపిస్తున్నాయి. మండల పరిషత్ భవనంలో కొంత మేర మరమ్మతులు చేపట్టినా రంగులు వేయకుండా అసంపూర్తిగా వదిలేసారు. తహశీల్దార్ కార్యాలయం పాముల పుట్టల మయమైంది. వెలుగు, ఉపాధి హామీ పథకం కార్యాలయాలు వర్షం వస్తే చాలు కారిపోతాయి. అర్జీదారులు వెళ్తే కూర్చునేందుకు వీలు లేకుండా ఉంటాయి. 1997లో నిర్మించిన భవనాలు పూర్తిగా కూలదోసి కొత్తవి నిర్మించాలి.

మరమ్మతులు చేపడతాం

ఈ విషయమై ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడును వివరణ కోరగా, మండల పరిషత్‌లో నిధులు ఉన్నాయని, కొంతమేర ప్రమాదకరంగా ఉన్నా శిథిలాలకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న వాటిని మరమ్మతులు చేపట్టి రంగులు వేస్తామని అన్నారు. నిర్మాణంలో ఉన్న భవనంకు నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు

పాముల పుట్టలతో దర్శనమిస్తున్న తహశీల్దార్ కార్యాలయం

నారీశక్తి యాప్‌పై అవగాహన అవసరం

సోంపేట సిఐ మంగరాజు

ప్రజాశక్తి- సోంపేట

మంగరాజు, సిఐ

సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న వివిధ రకాల వేధింపులు, అత్యాచారాలను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతిఒక్కరూ నారీశక్తి యాప్‌పై అవగాహన కలిగి ఉండాలని సోంపేట సిఐ మంగరాజు అన్నారు. పోలీస్‌శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నారీశక్తి యాప్‌పై వివరించారు. ఎవరైనా తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, పనిచేసే చోట గానీ, చదువుకునే చోట గాని ఇతర ఎక్కడైనా భౌతికంగా, మానసికంగా వేధింపులకు పాల్పడితే వెంటనే నారీశక్తి యాప్ ఉపయోగించాలన్నారు. ద్వారా తక్షణ రక్షణ పొందవచ్చని అన్నారు. నారీశక్తిపై పోలీసులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. అలాగే మహిళలు, విద్యార్థులు సోషల్ మీడియా యాప్స్ ఉపయోగించేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ఫేస్ బుక్, ట్విట్టర్ ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని, ఫొటోలను ఇతరులకు పంపించేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వీటిని సక్రమంగా ఉపయోగించినప్పుడే సైబర్ నేరాలకు అవకాశం కలుగుతుందన్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తుందని భావించినప్పుడు వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చి రక్షణ పొందాలని సూచించారు. ఈ యాప్ వినియోగంపై గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఏదైనా అత్యవసరమైనప్పుడు ఇతర సమస్యల కింద టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని తెలిపారు.

సైబర్ నేరాలకు : 1930
బాల్యవివాహాలను అరికట్టేందుకు : 1098
అత్యవసర సమయాల్లో : 122
మహిళల రక్షణకు సహాయం కోసం : 1091, 181

విద్యార్థులను వీడని సమస్యలు

- కంచిలి కళాశాలకు సమస్యల గ్రహణం
- పట్టించుకోని పాలకులు

కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల

ప్రజాశక్తి- కంచిలి

కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు తిష్టవేశాయి. ప్రధానంగా తరగతుల నిర్వహణకు గదులు సరిపోవడం లేదు. అంతే కాకుండా ల్యాబ్ సదుపాయం లేకపోవడంతో ప్రయోగాలకు సైన్స్ విద్యార్థులు అగచాట్లకు గురవుతున్నారు. దీనికితోడు అధ్యాపకుల కొరత కూడా వేధిస్తోంది. ఇటీవల పిడుగుపాటుకు కళాశాలలోని కంప్యూటర్లు, విద్యుత్ పరికరాలు కాలిపోయాయి.

ఇదీ ప్రస్తుత పరిస్థితి

కంచిలితో పాటు మండలంలోని జలంత్రకోట, జె.మాణిక్యపురం, ముండల, ఎక్కల, అర్జునాపురం, ఘాటి, రేఖాదేవిపురం, జిల్లుండలకు చెందిన విద్యార్థులతో పాటు పక్కనే ఉన్న కవిటి మండలానికి చెందిన జమేదారు పుట్టుగ, బెలగాం, సహలాల పుట్టుగ, కొన్నాయిపుట్టుగ మెళియాపుట్టుగ, బైరాగిపుట్టుగ తదితర గ్రామాలకు చెందిన 230 మంది ఇక్కడ చదువు తున్నారు. ప్రస్తుతం 2024-25 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో 120 మంది, ద్వితీయ సంవత్సరంలో 110 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. సైన్స్ గ్రూపులో 30 మంది చదువుతుండగా ల్యాబ్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ నాలుగు గ్రూపులు, తెలుగు, ఇంగ్లీష్, ఒడియా మీడియంలో నిర్వహిస్తుండగా ఇక్కడ కేవలం ఎనిమిది గదులు మాత్రమే ఉండడంతో వసతి సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఒక గది ప్రిన్సిపాల్ రూము కం ఆఫీస్ కార్యాలయంగా వినియోగిస్తుండగా, ఇంకో గదిని సిబ్బంది, గంథాలయానికి ఉపయోగిస్తున్నారు. మిగిలిన ఆరు గదుల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో మధ్యాహ్న సమయంలో విద్యార్థులు భోజనాలు చేసేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ఎండలోనే మధ్యాహ్న భోజనాలు వండుతున్న వంట కార్మికులు

కళాశాలలో తరగతుల నిర్వహణకు పూర్తిస్థాయిలో 15 మంది అధ్యాపకులు అవసరం కాగా, కేవలం ఇద్దరు అ ధ్యాపకులు మాత్రమే రెగ్యులర్ విధులు నిర్వహిస్తున్నారు. మరో 10 మంది అధ్యాపకులు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తుండగా ఎకనామిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీ బోధిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకూ కాంట్రాక్ట్ అధ్యాపకులు, గెస్ట్ ఫ్యాకల్టీకి రెన్యువల్ ఆర్డర్స్ రాలేదు. ఈ నేపథ్యంలో కళాశాల నిర్వహణ తదితర అంశాలకు సంబంధించి బోధనేతర సిబ్బంది నలుగురు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారు. దీంతో కళాశాలలో కార్యకలాపాలు సజావుగా సాగడంలేదు. కళాశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో తరగతుల నిర్వహణకు ఇబ్బందులు కలుగుతున్నాయి. సమీపంలోని కాలనీ నుంచి జాతీయ రహదారికి వెళ్లేందుకు కళాశాల మధ్యలో నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. ద్విచక్రవాహన చోదకులు కళాశాలలో శబ్దాలు చేస్తుండడంతో పాటు పశువులు సైతం కళాశాల ప్రాంగణంలోకి వస్తుండడంతో విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు. కాగా గతంలో కళాశాలలో అదనపు తరగతి గ దుల నిర్మాణం, ప్రహరీ ఏర్పాటుపై అప్పట్లో ప్రిన్సిపాల్, సిబ్బంది ఉన్నతాధి కారులకు వినతిపత్రాలు అందించిన విషయం విధితమే. పత్రికల్లో కథనాలు రావడంతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపించారు. అయితే ఏళ్లు గడుస్తున్నా కళాశాల ప్రతిపాదనల స్థాయి దాటడంలేదు.

మత సామరస్యానికి ప్రతీక పీర్లోత్సవం

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని ఇచ్ఛాపురంలోని ఏటా హిందువులు, ముస్లిములు కలిసి జరుపుకునే పీర్లోత్సవం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. కొన్ని వందల సంవత్సరాలుగా ఈ ప్రాంతీయులు అతి వైభవంగా జరుపుకుంటున్న ఈ పీరోత్సవం దేశం గర్వించదగినది. ఇక్కడి పీర్లకొండ మీద ఉన్న మసీదు (దర్గా)లో ఏటా మార్గశిర మాసంలో వచ్చే గురువారంలో పీర్లోత్స వానికి భారీగా యాత్రికులు తరలివస్తారు. పూజలు చేయించేది ముస్లిం పెద్దలు కాగా, పూజాక్రమం పూర్తిగా హిందువుల దేవతలను కొలిచేది కావడం గమనార్హం. కొబ్బరికాయలు, అరటిపండ్లు, అటుకలతో పూజలు చేస్తారు. ఏటా కన్నుల పండుగగా జరిగే ఈ ఉత్సవం వెనుక చారిత్రాత్మక గాథ ప్రచారంలో ఉంది.

700 ఏళ్ల క్రితం షేక్ ఫలీద్ షెక్కర్ గంజ్

షేక్ ఫలీద్ షెక్కర్ గంజ్ అనే పేరు గల ముస్లిం సాధువు భారతదేశమంతటా సంచరిస్తూ ప్రశాంతంగా తపస్సు చేసుకొనే ప్రదేశానికై అన్వేషిస్తూ ఇచ్ఛాపురం చేరుకున్నారు. ఈ పీర్లకొండ ప్రాంతానికి చేరుకుని కొండపై మసీదు నిర్మించమన్నారు. ఈ బాబా అరబ్ దేశానికి చెందిన ఫరూక్ కుటుంబీకుడని తెలుసుకున్న నవాబు కొండపై మందిరం నిర్మించారు. ఓ బావిని తవ్వడంతో ముస్లిములు దానిని కిస్ట్‌గా పిలుస్తుంటారు. ఈ బాబాను షెక్కర్ గంజ్ బాబాగా యాత్రికులు కొలుస్తారు. ఇలా బాబా దైవంతో ఐక్యమయ్యే రోజు మార్గశిర గురువారమని, అందుకే ఈరోజు యాత్రికలు పూజలు జరుపుతారని ముస్లిం పెద్దలు చెబుతుంటారు. కొండ బండరాళ్ల నడుమ ఉండే బావిలో ఎప్పుడూ నీరు పుష్కలంగా ఉండడం విశేషం. ఈ పీర్లోత్సవానికి ఏటా ఇచ్ఛాపురం ప్రాంతం వారే కాకుండా ఒడిశా పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల నుంచి యాత్రికులు రావడం విశేషం.

సచివాలయంలో సిబ్బంది కొరత

నెలవంక సచివాలయం

ప్రజాశక్తి- కవిటి

ఓవైపు ప్రభుత్వం చేపడుతున్న సర్వేల మీద సర్వేలతో ఉద్యోగులు కుస్తీలు పడుతుంటే, మరోవైపు సిబ్బంది కొరతతో సచివాలయాలు వెలవెలబోతున్నాయి. దీనికి తోడు సచివాల యాలకు వస్తున్నవారితో సిబ్బంది సమన్వయం చేసుకోకపోవడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ సేవల కోసం ప్రజలు మళ్లీ మీ సేవలనే ఆశ్రయిస్తున్నారు. మండలంలోని ప్రగడ పుట్టుగకు చెందిన ఓ వ్యక్తి ఇటీవల తన కుమారుడి విద్యాభ్యాసం కోసం ఒబిసి అవసరమై కవిటి సచివాలయానికి వెళ్లాడు. అక్కడ పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్‌కు దరఖాస్తు ఇచ్చి ఒబిసి కోసం వచ్చానని చెప్పాడు. దీంతో సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ ఆపని డిజిటల్ అసిస్టెంట్లు చేయాలని, తనకు చాలా సర్వేలు, పనులు ఉన్నాయని, దరఖాస్తు చేయడం కుదరదని ఖరాఖండిగా చెప్పేశాడు. మరి తనకు ఒబిసి ఎలా వస్తుందంటే మీ సేవను సంప్రదించాలని సూచించాడు. దీంతో చేసేది లేక సదరు వ్యక్తి మీ సేవను సంప్రదించాడు. డిజిటల్ అసిస్టెంట్లు లేని

సర్వేలతో కుస్తీలు

సచివాలయాల్లో ఆదాయ, తరగతి ధ్రువీకరణ పత్రాలు కావాల్సిన వారు మీ సేవను సంప్రదించడం తప్పడం లేదు. మరోవైపు ఇటీవల అమలు చేస్తున్న పలు పథకాలు తమకు అందక ఎంతో మంది స్థానికులు సచివాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. అయితే వారికి అక్కడ సరైన ఆశ్రయం కానీ సమాధానం దొరకడం లేదని తెలుస్తోంది. ముఖ్యంగా సదరు సిబ్బంది వచ్చిన వారితో కనీసం ఒక మాట కలిపిన పరిస్థితీ లేదనేది ఎక్కువ మంది చెబుతున్న మాట. ఇది కేవలం ప్రగడపుట్టుగ, కవిటి గ్రామాలకు చెందిన వ్యక్తుల సమస్య మాత్రమే కాదు. మండలంలో చాలామంది ఎదుర్కొంటున్న సమస్య. తమ పిల్లల చదువులు, ఉద్యోగాలు, వ్యవసాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర అవసరాల కోసం సచివాల యాలకు వెళ్తున్న స్థానికులకు నిరాశ ఎదురవుతోంది. అంతేకాకుండా సచివాల యానికి వచ్చే ప్రజలతో సిబ్బంది సక్రమంగా మమేకమైన పరిస్థితి కూడా కనిపించడం లేదని తెలుస్తోంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో సచివాలయంలో సరైన సేవలు అందక ఇబ్బంది పడినట్టు స్థానిక రైతులు చెబుతున్నారు. అదే సమయంలో గతంలో పనిచేసిన సిబ్బందితో సరిపోల్చుకుంటూ నిట్టూరుస్తున్నారు. బదిలీల్లో భాగంగా కవిటి మండలానికి వచ్చిన చాలామంది పరిస్థితి ఇదే. అందులో మండల కేంద్రమైన కవిటి సచివాలయం దీనికి మినహాయింపు కాదు. దీంతో సిబ్బంది తీరుపై ఇప్పటికే స్థానికంగా అసంతృప్తి వ్యక్తం అవుతోంది. మరోవైపు మేజర్ పంచాయతీ కవిటి పంచాయతీలో ఇఒ పోస్ట్ ఖాళీగా ఉండడంతో సిబ్బంది తీరు ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా ఉంది.

సచివాలయాల్లో ఖాళీలు

మండలంలోని నెలవంక సచివాలయంలో విఆర్ఒ, సర్వేయర్ తప్పించి మిగతా ఖాళీలు భర్తీ కాలేదు. క్లస్టర్ విధానంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో సచివాలయ సేవల కోసం వస్తున్న ప్రజలకు సేవలు కొరవడుతున్నాయి. బిజి పుట్టుగ సచివాలయంది ఇదే పరిస్థితి. పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, పోస్టులు ఖాళీ ఉన్నాయి. డిప్యుటేషన్‌పై వెల్ఫేర్ అసిస్టెంట్ పని చేస్తున్నారు. హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రీకాకుళం నుంచి రోజూ వచ్చి వెళ్తున్నారు. దీంతో సహజంగానే ప్రజలకు ఇబ్బంది తప్పడం లేదు. ఇదే పరిస్థితితో చాలా సచివా లయాల్లో కొనసాగుతున్నాయి.

కొరవడుతున్న సమయపాలన

మరోవైపు అధికారుల పర్యవేక్షణ లేకపోవ డంతో సిబ్బందిలో సమయపాలన కొరవడు తోంది ముఖ్యంగా ఏ సమయానికి వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో కూడా తెలియడం లేదని స్థానికులు అంటున్నారు. గత నెల పింఛన్ల పంపిణీలోనే ఈ విషయం తేటతెలమైంది.

మండలంలో..

సచివాలయ వ్యవస్థకు గుండెకాయ లాంటి డిజిటల్ అసిస్టెంట్లు 8, వెల్ఫేర్ అసిస్టెంట్లు 6 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు ఎఎన్ఎం, మహిళా పోలీస్, వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే సమయంలో అదే సమయంలో మెజారిటీ సచివాలయాలు ఇన్‌ఛార్జీ పంచాయతీ కార్యదర్శుల పాలనలో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మేజర్ పంచాయతీ కవిటిలో ఇఒ పోస్టు ఖాళీగా ఉండడంతో అదీ అదనపు బాధ్యతలతో నెట్టుకొస్తున్నారు. దీంతో ప్రజా సేవలకు గండిపడుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది పనితీరుపై దృష్టి సారించాలని, ముఖ్యంగా సచివాల యానికి వచ్చే ప్రజలతో సామరస్యంగా మెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రూ.520 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి- పలాస

ప్రతి చేనుకూ నీరు ప్రతి చేతికి పని కల్పించమే లక్ష్యంగా పని చేస్తున్నాని, నియోజకవర్గంలో రూ.520 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. ఈ మేరకు 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం, రైల్వే వంతెన పూర్తి, ఇలా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందని, ఆ దిశగా పరిపాలన సాగిస్తున్నానని అన్నారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే నియోజకవర్గ రైతాంగానికి వంశధార నీటిని చిట్ట చివరి పొలాల వరకూ అందించామని చెప్పారు. మన పలాస మన బాధ్యత అనే కార్యక్రమం రూపకల్పన చేశామన్నారు. సామాజిక బాధ్యతగా కూటమి కుటుంబ సభ్యుల శ్రమదానంతో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామ రహదారులకీ ఇరువైపులా దాదాపు 370 కిలోమీటర్ల మేర జంగిల్ క్లియరెన్స్ చేపట్టామన్నారు. ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రికారు స్థాయిలో 738 యూనిట్ల రక్త సేకరణ చేపట్టి బ్లడ్ బ్యాంకు అందజేశామని తెలిపారు. కిడీ ఆస్పత్రిలో గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల సంస్థ గ్లో, ఎన్ఆర్ఐ దాతల సహాయంతో 5, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ద్వారా 5 డయాలసిస్ యూనిట్లు వితరణగా ఇచ్చామన్నారు. కిడ్నీ ఆస్పత్రికి డయాలసిస్ చేసుకొనేందుకు వచ్చిన రోగులకు గ్లో సంస్థ ద్వారా ఉచితంగా అంబులెన్స్ వితరణగా ఇచ్చామని చెప్పారు. గ్లో సంస్థ సౌజన్యంతో ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీకాకుళం కిమ్స్ ఆధ్వర్యాన మెగా వైద్య శిబిరం నిర్వహించామన్నారు. గ్లో సంస్థ సౌజన్యంతో మండలంలోని బొడ్డపాడులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీ నిర్వహించామని చెప్పారు. రామకృష్ణాపురం వద్ద 65 ఎకరాల్లో మధ్య, చిన్నతరహా పరిశ్రమల స్థాపించేందుకు ఇండస్ట్రియల్ పార్క్ మంజూరు చేశామన్నారు. మెండు రిజర్వు ఫారెస్టు వద్ద జాతీయ రహదారి పక్కన పెద్దలు, పిల్లలు సేదదీరడానికి నగర వనాలు కార్యక్రమలో భాగంగా పార్కును అభివృద్ధి చేస్తున్నామన్నారు. పురుషోత్తపురం వద్ద పదెకరాల్లో కేంద్రీయ విద్యాలయం, మందస మండలం రాధాకృష్ణాపురం వద్ద 30 ఎకరాల్లో జీడి పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని కేటాహించామని చెప్పారు. కాశీబుగ్గ రైల్వే వంతెనను వచ్చే మార్చి నాటికి పూర్తి చేసి పట్టణ ప్రజలకు అంకితం చేస్తామన్నారు. కాశీబుగ్గ తాళభద్ర రైల్వే వంతెన నిర్మాణానికి రూ.45 కోట్లు నిధులు మంజూరు చేయించామని తెలిపారు.

వజ్రపుకొత్తూరు మండలం పూండిగోవిందపురం, పలాస మండలం బ్రాహ్మణతర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్ఒ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. మందస మండలం భేతాలపురానికి కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ద్వారా సోలార్ లైట్లు, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో రూ.కోటి వ్యయంతో సిసి రోడ్లు కాలువలు నిర్మాణం చేపట్టామన్నారు. మందస మండలం కుంటికోట స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు, మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించడానికి 500 మంది బిసి మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ కుట్టు మిషన్లు అందజేశామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా బీచ్ టూరిజమ్, టెంపుల్ టూరిజం ప్రాజెక్టులు మంజూరు చేసేందుకు సంబంధిత మంత్రి, మేనేజింగ్ డైరెక్టర్‌తో చర్చించామన్నారు. పలాస మండలం రేగులపాడు వద్ద నిర్మిస్తున్న ఆఫ్‌షోర్ రిజర్వాయరుకు ఏడాదిన్నరలో రూ.120 కోట్లు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గంలో రూ.90 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు.

ఎమ్మెల్యే గౌతు శిరీష